29-4Pg1exHMNWJQE.qxd:29-4Pg1exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-4-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 88 పేజీలు: 16 వెల: 6.50

బెంగాల్‌లో నేడు మలి విడత పోలింగ్ 2లో

3 షరతులు అంగీకరిస్తేనే యుద్ధ విరమణ: ఇరాన్ 5లో



మంగళవారం గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు

# విశాఖ ఇక ఎఐ పట్నం

## ఇక అన్ని దారులు ఉత్తరాంధ్ర వైపే

### గూగుల్ క్లౌడ్ ఎఐ హబ్‌గా విశాఖ, ప్రాజెక్టుల ఏర్పాటులో ఏపి నం-1

కొత్త టెక్ శకానికి శ్రీకారం, ఎఐ హబ్‌కు శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ద్వారా దేశానికే గ్రోత్ ఇంజిన్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ రంగంలో ఏపీలో కొత్త శకానికి శ్రీకారం చుడుతున్న ఏప్రిల్ 28వ తేదీ గుర్తుండిపోతుందని చెప్పారు. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏర్పాటుకు మంగళవారం విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రా, క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీశాఖ మంత్రి >>2

### త్వరలో అమరావతి-హైదరాబాద్ బుల్లెట్ రైలు

### 70 నిమిషాల్లోనే అమరావతి-విశాఖ ప్రయాణం

### ఎపిని కనెక్ట్ చేస్తూ 1.06లక్షల కోట్ల రైల్వే ప్రాజెక్టులు

### డేటా సెంటర్ ప్రారంభానికి రానున్న ప్రధాని: కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్




మంగళవారం విశాఖలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఎఐ హబ్ శంకుస్థాపనలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నిర్మించిన సైబర్ టవర్ ఓ ఐటీ ఐకానిక్ గా మారింది అని చెప్పారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్ తో విశాఖపట్నం ఇక ఏఐ పట్నంగా మారుతుంది అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ విజన్ లకు సెల్యూట్ చేస్తున్నాను అని విద్య, వైద్యం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో ఏఐ విప్లవం వస్తోంది తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ ద్వారా విశేషమైన సేవలు అందుతాయి అని ఎంఓయూ చేసుకున్న అతి తక్కువ సమయంలో గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన జరుగుతోంది అని తెలిపారు. త్వరలోనే ఈ ఏఐ డేటా సెంటర్‌ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించుకునే రోజు దగ్గర్లోనే ఉందని ఐటీ సేవల రంగంలో భారత్ లీడర్ గా ఎదిగింది. మన దేశంలోని నాయకత్వం కీలకంగా వ్యవహరించింది అని తెలిపారు. ఆ సమయంలో ఉత్పత్తి రంగంపై భారత్ ముందుకు వెళ్లలేకపోయింది అని సెమీ కండక్టర్లు, చిప్ లు, ల్యాప్ టాప్, మొబైల్ ఉత్పత్తుల లాంటి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ చొరవతో మొబైల్ మాన్యు ఫాక్చరింగ్ లో ఇప్పుడు ముందడుగు వేశాం అన్నారు. భారత్ నుంచి ఇప్పుడు అత్యధికంగా ఎగుమతి అవుతున్న ఉత్పత్తిగా ఇప్పుడు మొబైల్ ఫోన్ మారింది అని చెప్పారు. దేశీయంగా అవసరమైన 50 శాతం ఎలక్ట్రానిక్ పరికరాలను భారత్ లోనే ఉత్పత్తి చేసుకుంటున్నాం అనేది గర్వకారణం అన్నారు. మేజర్ ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్, డిజైన్ చేసే దేశంగా భారత్ ను గుర్తించాలి సెమీ కండక్టర్ మిషన్‌లో భాగంగా ఇప్పటికే వాణిజ్య పరమైన ఉత్పత్తిని కూడా భారత్‌లో ప్రారంభించాం అన్నారు. సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తిలో విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ మారిందని డేటా సెంటర్లకు అవసరమైన సర్వర్లను కూడా దేశంలోనే ఉత్పత్తి చేసుకోవాలని టెక్ కంపెనీలకు పిలుపునిచ్చారు. గూగుల్ కూడా తమ సర్వర్లను, జీపీయూ, చిప్ లను ఇక్కడే ఉత్పత్తి చేసుకునేలా చూడాలని కోరారు. భారత్ ఇస్తున్న ఈ ఆహ్వానాన్ని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కు కూడా తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు. తక్కువ వ్యయంతోనే నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేందుకు వీలుందన్నారు. విశాఖ నుంచి 3 సబ్ సీ కేబుల్స్ ను వేస్తున్నందుకు గూగుల్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్ మీదుగా యూరోప్ కు, ఆఫ్రికా మీదుగా అమెరికాకు వెళ్లేలా ఈ సముద్ర గర్భ కేబుల్స్ వేస్తున్నారు అని తెలిపారు. డబుల్ ఇంజన్ బులెట్ >>2



## 44° దాటిన ఒంటిమిట్ట, కంభం

### 16 జిల్లాల్లో సగటున 42° ఉష్ణోగ్రత

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విభిన్న వాతావరణం నెలకొని ఉంది. ఎండలు మండుతుంటే, మరో పక్క బంగాళా ద్రోణి ప్రభావంతో పలుజిల్లాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడుతున్నాయి, మంగళవారం >>2



## నాకిష్టం..ఫుట్‌బాలాట!

### గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి సరదాగా ప్రధాని ఆటలు

### ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యమే తమ ఆశయమని వెల్లడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటనలో మంగళవారం గ్యాంగ్‌టక్‌లో యువ క్రీడాకారులతో సరదాగా ఫుట్‌బాల్ ఆడాడు. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. మువ్వన్నెల జెండాతో అలంకరించిన నీలిరంగు స్పోర్ట్స్ జాకెట్ ధరించిన మోడీ, ఒకే రంగు దుస్తులు ధరించి, ఒక్కొక్కరు ఒక ఫుట్‌బాల్ >>2

### గుడి నిర్మాణం వివాదం

## అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజుకు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆకివీడు సమీపంలో రామాలయం పునర్ నిర్మాణం విషయంలో ఆయన ప్రదర్శిస్తున్న పట్టుదలకు చెక్ పెట్టింది. రామాలయం పునర్ నిర్మాణం కోసం గొంతెనమ్మ గుడిని అర్ధరాత్రి కూల్చేసిన వ్యవహారంలో స్థానికులు దాఖలు చేసిన పిటిషన్ పై అత్యవసర విచారణకు హైకోర్టు అంగీకరించింది. ప్రభుత్వస్థలాలలో ఎటువంటి మతపరమైన నిర్మాణాలు చేపట్టకూడదు అని సుప్రీంకోర్టు నిబంధనలు ఉన్న అనధికారికంగా రాజకీయ ప్రయోజనాలతో నూతనంగా గుడి నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారన్న ఆకివీడు పెద్దపేటకు చెందిన జయంతి ఉన్నమట్ట దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. ఆకివీడు పెద్దపేట >>2



## లారీని ఢీకొన్న కారు నలుగురు మృతి

### పూసపాటిరేగ వద్ద దుర్ఘటన

**విజయనగరం/పూసపాటిరేగ. ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా పూసపాటిరేగ డెంకాడ మండలం వద్ద జాతీయ రహదారి 16 సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందగా ఒకరు తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నంకి వెళ్తున్న గుత్తేదారు మిత్ర బృందం ప్రయాణిస్తున్న కారు ఏపీ 39ఎంయు 3322 మితిమీరిన వేగం వల్లే ఈ ఘోర ప్రమాదం సంభవించిందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి 12 గంటల సమీపంలో అతివేగంగా వచ్చిన కారు ప్యారాపురం వద్ద టీదుకాణంలో టీ తాగి >>2

## సరికొత్త చరిత్రకు గూగుల్ పునాది

### ఎపి భవిష్యత్తుకు ఇది శుభారంభం

### గూగుల్ కోసం భూములిచ్చిన రైతులందరికి కృతజ్ఞతలు: మంత్రి లోకేష్




**విశాఖపట్నం ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** విశాఖ అంటే మనకి స్టీల్ ప్లాంట్ గుర్తొస్తుంది, బీచ్ గుర్తొస్తుంది, కానీ ఇక నుండి విశాఖపట్నం అంటే ఏఐ డేటా హబ్, గ్లోబల్ ఐటీ హబ్ గా పిలవబడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ సమీపాన తర్లువాడ వద్ద ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గూగుల్ ఏఐ హబ్ తో విశాఖ ముఖచిత్రం మారబోతుందన్నారు. ఇది ఒక భూమిపూజ కాదని భవిష్యత్తుకి పునాది అని చెప్పారు. ఇది ప్రాజెక్ట్ కాదు ఒక జనరేషన్‌ని మార్చే మూవ్‌మెంట్. ఆంధ్రప్రదేశ్ రైజింగ్ ఇండియా లీడింగ్ అంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ భారతదేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విప్లవాన్ని అసాధారణ వేగం, స్పష్టతతో నడిపిన డైనమిక్ లీడర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పట్టాలెక్కించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గూగుల్, అదానీ గ్రూప్, భారతి ఎయిర్‌టెల్ సంస్థ లీడర్లు, భారత ప్రభుత్వ అధికారులు, ప్రతిష్ఠాత్మక ఇండస్ట్రీ పార్టనర్లు, విశాఖ యువత, ఉత్తరాంధ్ర ప్రజలకు, గూగుల్ కోసం భూములు ఇచ్చిన రైతులకు మంత్రి అభినందనలు తెలిపారు. సరికొత్త చరిత్రకు పునాదిసరికొత్త చరిత్రకు పునాది అని ఇప్పటి వరకు ఒక లెక్క... ఇక నుండి ఒక లెక్క అని చమత్కరించారు. ఇప్పటి వరకు విశాఖ స్టీల్ సిటీ ఇక నుండి విశాఖ ఏఐ డేటా హబ్ అని అన్నారు. ఇప్పటి వరకు గూగుల్‌లో విశాఖపట్నం గురించి సెర్చ్ చేసేవారిని ఇక నుండి గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉంటుంది అని తెలిపారు. వైజాగ్ లో ఖిజిఖి అంటే గూగుల్ అని గట్టిగా చెప్పాలి, వైజాగ్‌లో సౌండ్ చేస్తే దేశం మొత్తం వినిపించాలి అన్నారు. గూగుల్ రాకుండా అడ్డుకోవడానికి కేసులు వేసిన బ్యాచ్ తెలుసుకోవాలన్నారు. ఐదేళ్లపాటు రాష్ట్రంలో విధ్వంస పాలరాష్ట్రంలో 5ఏళ్లపాటు విధ్వంస పాలన జరిగింది అని. >>2

# డీజిల్ కొరతపై నిఘా



### నిరంతరం పర్యవేక్షిస్తున్నా..

### ఇంధన కొరతపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** డిజిల్ కొరత సాధారణ స్థితికి చేరేంత వరకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు లేకుండా చూడాలన్న ఆయన, అవసరమైతే టోకెన్, స్లాట్ సిస్టంలను అవలంభించాలని సూచిం చారు. పెట్రోల్, డీజిల్ కొరతపై సీఎం చంద్రబాబు వరుస టెలికాన్ఫరెన్స్‌లో భాగంగా మంగళవారం సమీక్ష నిర్వహించారు. టెలికాన్ఫరెన్సులో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. పెట్రోలియం కంపెనీల నుంచి బంకులకు లోడ్ డిస్పాచెస్ ఎలా జరుగుతున్నాయని ఆరాతీశారు. రాత్రంతా లోడ్ డిస్పాచెస్ జరిగాయని నిరంతరం బంకులకు పెట్రోల్, డీజిల్ సరఫరా జరిగేలా చూస్తున్నామని అధికారులు వివరించారు.ఇవాళ ఉదయం ఆరు గంటల సమయానికి 1402 లోడ్లు డిస్పాచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. గత అర్ధరాత్రి నుంచి ఇవాళ ఉదయం ఆరు గంటల వరకు 2173 కిలో లీటర్ల పెట్రోల్, 2846 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు జరిగాయన్నారు. తెలిపిన అధికారులు స్టాక్ లేని బంకుల సంఖ్య ఎంత మేర ఉందని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, నిన్నటితో పోల్చుకుంటే గణనీయంగా తగ్గాయని అధికారులు చెప్పారు. ప్రస్తుతం జిల్లాల నుంచి వస్తోన్న సమాచారం మేరకు ఉదయం 6 గంటల నాటికి 432 బంకులు మినహా అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ లభ్యత ఉందనిఅధికారులు వివరించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సమస్య సాధారణ స్థితికి చేరుకునేంత వరకు ఎవ్వరూ విశ్రమించవద్దని... ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఆయిల్ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతూ... క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు. నిన్న 2679 లోడ్లను రాష్ట్రంలోని వివిధ పెట్రోల్ బంకులకు పంపాలని ప్రణాళికలు సిద్ధం చేస్తే... వాటిల్లో 2079లోడ్లు ఇప్పటికే బయలుదేరాయి. వీటిల్లో కొన్ని గమ్యస్థానాల కు చేరుకున్నట్టు అధికారులు వివరించారు. ఇక మిగిలిన మరో 600 లోడ్లను డిస్పాచ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ 2079 లోడ్లల్లో 11909 కిలో లీటర్ల పెట్రోల్, 19707 కిలో లీటర్ల డీజిల్ వివిధ బంకులకు వెళ్లాయి. రాష్ట్రంలోని మూడు ఆయిల్ సరఫరా కంపెనీలైన ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్పీసీఎల్ సంస్థల ద్వారా ఈ మొత్తం లోడ్ డిస్పాచ్ అయింది. ప్రతి లోడ్ కు రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని అటాచ్ చేసి పంపుతున్నట్టు అధికారులు తెలిపారు. డిస్పాచ్ అయ్యే ప్రాంతం నుంచి దూరంగా ఉండే ప్రాంతాలకు లోడ్లు చేరడం కొంచెం ఆలస్యమవుతోందని అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ లోడ్ డిస్పాచ్ రాత్రి పూట కూడా జరపాలని సీఎం ఆదేశించారు. ఆదివారం నాటితో పోల్చుకుంటే నిన్న ఆయిల్ సరఫరా మెరుగైంది. ఇక సోమవారం ఉదయంతో పోల్చుకుంటే మంగళవారం అనకాపల్లి, తూర్పు గోదావరి,గుంటూరు, కృష్ణా, బాపట్ల, పల్నాడు, నంద్యాల, అనంతపురం, మార్కాపురంవంటి జిల్లాల్లో బంకుల్లో పెట్రోల్, డీజిల్ లభ్యత మెరుగైంది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం రాత్రి ఏడు గంటల సమయానికి 6511 కిలో లీటర్ల పెట్రోల్, 9046 కిలో లీటర్ల మేర అమ్మకాలు జరిగాయి.

# సైబర్ గాబరా



### ఉమ్మడి కర్నూలులో వందల ఖాతాలు సీజ్

### ప్రత్యక్ష, సబ్ ట్రాన్స్‌ఫర్ల ఖాతాలు కూడా నిలిపివేత

### తీవ్ర ఇబ్బందుల్లో ఖాతాదారులు

### ఆన్‌లైన్ బెట్టింగ్, మట్కా ఖాతాలపై ప్రత్యేక అనుమానాలు

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో బ్యాంకు ఖాతాలు సీజ్ చేస్తున్నారు. ఒకటో రెండోకాదు వందలు, వేల సంఖ్యలో ఇప్పటికి అకౌంట్లో సీజ్ అయ్యాయి. అందుకు కారణం సైబర్ నేరాల ప్రకంపనలే ఎక్కడో సైబర్ నేరాలు చేసిన నేరగాళ్ల ఆ మొత్తాన్ని ఇక్కడి అకౌంట్లకు బదిలీ చేశారు ఆ మేరకు ఉత్తరాది పోలీసులు ఇచ్చిన నోటీసుల మేరకు అకౌంట్లను స్తంభింప చేశారు. అదే క్రమంలో సబ్ ట్రాన్స్ఫర్లు జరిగిన అకౌంట్లు సీజ్ చేయబడ్డాయి. వాటితో పాటు ఆన్‌లైన్ జూదం ఆడే వారి అకౌంట్లు కూడా సీజయ్యాయి. అంతేగాక వారి అకౌంటు నుంచి స్థానికంగా ట్రాన్సాక్షన్ జరిపిన ఇతరుల అకౌంట్లు కూడా సీజ్ అవుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సైబర్ నేరాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు కలకలం రేపుతున్నాయి. మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న సైబర్ నేరగాళ్ల నుంచి వివిధ బ్యాంకు ఖాతాలకు చిన్నచిన్న మొత్తాల్లో నగదు బదిలీ అయిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. అనుమానాస్పద లావాదేవీల నేపథ్యంలో గడచిన ఆరు నెలల కాలంలో వందల సంఖ్యలో ఖాతాలను బ్యాంకులు సీజ్ చేసినట్లు సమాచారం. గత ఏడాది అక్టోబర్‌లో ఆళ్లగడ్డ పట్టణంలోని ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు ఖాతాకు మహారాష్ట్ర నుంచి నగదు బదిలీ అయిన ఘటన కీలకంగా మారింది. ఆ లావాదేవీలపై మహారాష్ట్రలోని సహార్ పోలీస్ స్టేషన్ నుంచి సంబంధిత బ్యాంకుకు అధికారిక నోటీసులు అందినట్లు తెలిసింది. ఆ మేరకు బ్యాంకు అధికారులు సంబంధిత ఖాతాను తక్షణమే సీజ్ చేశారు. అయితే అప్పటికే ఆ ఖాతానుంచి ఇతర ఖాతాలకు పలు లావాదేవీలు జరిగిన కారణంగా,వాటిని కూడా అనుమానాస్పదంగా గుర్తించి సీజ్ చేసినట్లు >>2

## మార్కాపురంలో వర్ష బీభత్సం

## బోడపాడులో ముగ్గురు బలి

### పిడుగుపాటుకు ఒకరు, పందిరి కూలి మరొకరు మృతి

### వడగళ్లు, గాలివానతో చెట్లు నేలకొరిగి విద్యుత్‌కు అంతరాయం



**మార్కాపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మార్కాపురం ప్రాంతంలో కురిసిన అకాల వర్షం విషాదాన్ని మిగిల్చింది. బోడపాడు గ్రామంలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం అందింది.పిడుగుపాటుకు ఒక మహిళ మృతి చెందగా, గాలివాన తీవ్రతతో పందిరి కూలిపోవడంతో మరో మహిళ అక్కడికక్కడే ప్రాణాలు విడిచినట్టు గ్రామస్తులు తెలిపారు.తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించిన ఈ వర్షం, అనూహ్యంగా ప్రమాదాలకు దారితీసింది. సాయంత్రం ఒక్కసారిగా మేఘాలు కమ్ముకుని గాలివానతో కూడిన వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన పడటం గమనార్హం.వడగళ్ల ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక గాలివాన ప్రభావంతో బోడపాడు సహా పరిసర గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి. రోడ్లపై కొమ్మలు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల >>2



బెంగాల్‌లో బుధవారంనాటి పోలింగ్ కోసం సామాగ్రితో వెళుతున్న సిబ్బంది

# బెంగాల్‌లో మలివిడత నేడే

## 7జిల్లాల్లో 142 నియోజకవర్గాల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు

**కోల్‌కతా, ఏప్రిల్ 28:** పశ్చిమబెంగాల్‌లో రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఏడు జిల్లాల్లో 142 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఓటింగ్ జరుగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు అన్నీ పూర్తి చేసినట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన పోలింగ్ జరిగేలా భారత ఎన్నికల సంఘం అన్ని చర్యలు తీసుకుంది. ముఖ్యంగా రాజకీయ పోటీ తీవ్రంగా ఉన్న కీలక నియోజకవర్గాలలో అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఓటర్లు పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో రెండవ దశ పోలింగ్ ఉదయం 7:00 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6:00 గంటల వరకు కొనసాగుతుంది. సాయంత్రం 6:00 గంటల సమయానికి క్యూలో ఉన్న ఓటర్లనుకూడా ఓటు వేయడానికి అనుమతిస్తారని అధికారులు స్పష్టంచేశారు. ఓట్ల లెక్కింపు మే4న జరగనుంది. మొత్తం 294 నియోజకవర్గాల ఫలితాలను అదే రోజున ప్రకటిస్తారు. ఈ ఫలితాలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గణనీయమైన రాజకీయ పరిణామాలను కలిగి ఉంటాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో తదుపరి ప్రభుత్వాన్ని నిర్ణయించేది ఈ ఫలితాలే కాబట్టి, అందరి దృష్టి వాటిపైనే ఉంటుంది.

# ఇక అన్ని దారులు ఉత్తరాంధ్ర వైపే

>> నారా లోకేష్, హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్, భారతీ ఎంటర్ ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ చైర్ పర్సన్ జీత్ అదానీ, గూగుల్ ఇండియా ప్రతినిధి ప్రీతి లోబానా పాల్గొన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ ట్రా భాగస్వామ్యంతో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో క్లౌడ్ డేటా సెంటర్ ను గూగుల్ ఏర్పాటు చేస్తుందని. 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 601 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు గూగుల్ ఎక్స్ పీరియెన్స్ జోన్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ"ఏపీ చరిత్రలో కొత్త టెక్ శకానికి శ్రీకారం చుడుతున్న రోజు అన్నారు. గూగుల్ రాక విశాఖకే కాదు ఏపికి ఓ గేమ్ చేంజర్ గా మారిందని. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత చరిత్రలో 2026 ఏప్రిల్ 28వ తేదీ శాశ్వతంగా నిలిచిపోతుంది అని చెప్పారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో టెక్నాలజీ రంగంలో ఏపీ తలెత్తుకుని నిలబడుతుందని. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దేశానికి ఏఐ డేటా గేట్ వేగా ఏపీ నిలుస్తుంది అన్నారు. సెర్చ్ ఇంజన్‌గా మొదలైన గూగుల్ సంస్థ... భారత్ గ్రోత్ ఇంజన్‌గా మారుతుంది. ప్రతీ ఒక్కరూ గూగుల్‌లో సెర్చ్ చేస్తే గూగుల్ ఏపీని సెలెక్ట్ చేసుకుంది"అని ముఖ్యమంత్రి చెప్పారు.సీఎంఓ సెక్రటరీగా గూగుల్ ఏఐ అసిస్టెంట్ఏపీ ప్రభుత్వం అందిస్తున్న స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్‌కు గూగుల్ ఏఐ డేటా సెంటర్ నుంచి కూడా సహకారం తీసుకుంటున్నామన్నారు. సీఎంఓలోని నలుగురు కార్యదర్శులతో పాటు తనకు కొత్తగా ఏఐ అసిస్టెంట్ కూడా సుపరిపాలన అందించేందుకు సహకారం అందిస్తుందన్నారు. గూగుల్ రావటంతో విశాఖలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఉత్తరాంధ్ర అంటే గతంలో వలసలు, వెనకబాటుతనం, నిరుద్యోగం కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారిందన్నారు.విశాఖ ఇకపై టాలెంట్‌కు డెస్టినీగా నిలవన ఉందన్నారు. విశాఖకు గూగుల్ సెంటరును తీసుకురావడంలో లోకేష్ చొరవను ప్రశంసిస్తు. లోకేష్ తొలిసారి గూగుల్ సెంటర్ సందర్శించినప్పుడు విశాఖకు గూగుల్ వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. కానీ ఆ తర్వాత అది సహకారం అయిందన్నారు. గూగుల్ సంస్థ ఇండియాలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని భావించినప్పుడు ప్రధానిని కలిశారు. రాష్ట్రానికి గూగుల్ పెట్టుబడులు పెట్టేందుకు సహకరించాలని కోరితే . గూగుల్ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే... పూర్తిగా సహకరిస్తామని ప్రధాని మోదీ చెప్పినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మక అదానీ గ్రూప్, ఎయిర్ టెల్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి సహకారం. 2028 సెప్టెంబరు నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ఈ ప్రాంతానికి నీటి సమస్య లేదు. 60 రోజుల్లోనే గోదావరి నీరు విశాఖకు తీసుకువస్తాం."అని సీఎం భరోసా ఇచ్చారు.విశాఖకు మరిన్ని హంగులు..:ఇప్పుడు విశాఖ గ్లోబల్ సిటీ. గ్లోబల్ సిటీగా మారిన విశాఖకు మరిన్ని హంగులు రాబోతున్నాయి అని. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పినట్టు ఆయన తెలిపారు. విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని జూన్ 1వ తేదీ నుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తున్నందుకు రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈస్ట్ వెస్ట్ కారిడార్ ను కలపటం ద్వారా ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ పరంగా కూడా అభివృద్ధి చేయవచ్చు. జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభింప చేస్తాం అని తెలిపారు. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నుంచి కూడా తొలి షిప్ మెంట్ ఎగుమతి అవుతుందన్నారు. . రెన్యూ పవర్ ద్వారా ఇంగాట్ సోలార్ వేఫర్స్ ఉత్పత్తి కూడా మొదలవుతుందని. అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా తయారై అభివృద్ధికి కేంద్రం అవుతుంది అని తెలిపారు. ఇక బులెట్ ట్రైన్ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. వచ్చే నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టులు సాకారమయ్యేలా చూడాలని కోరుతున్నాను. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చేయన్నారు. ఒప్పందాలకు, పెట్టుబడులకే కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగ్ లో కూడా ఏపీ నెంబర్ 1గా ఉంది. పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, గుమ్మిడి సంధ్యారాణి, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సరికొత్త చరిత్రకు గూగుల్ పునాది

>> ఒక్క కంపెనీ రాలేదు. ఉన్న కంపెనీలను తరిమేశారు అని . ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి పెరిగిన కంపెనీలు కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని దుయ్యబట్టారు. 2024లో ఒక ప్రభంజనం వచ్చింది వచ్చిందన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర... స్టేట్ మొత్తం క్లీన్ స్వీప్. 94!! స్ట్రైక్ రేట్‌తో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ప్రమాణ స్వీకారం చేసిన మొదటిరోజు నుండే పెట్టుబడుల కోసం పరిగెత్తాం. అన్ని దేశాలు తిరిగి ఆంధ్రప్రదేశ్‌ని ప్రమోట్ చేశాం అని తెలిపారు. సీబీఎన్ బ్రాండ్ తోనే ఇన్వెస్టర్ల రాఅప్పుడు ఇన్వెస్టర్లు అడిగిన మాట మేము ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు రావాలి అని. ఆంధ్రప్రదేశ్‌కి ఉన్న మూడు యూనిక్ పాయింట్ల గురించి వాళ్లకు చెప్పాను. మొదటిది బ్రాండ్ సీబీఎన్. ప్రపంచంలో ఏ కంపెనీ వద్దకు వెళ్లినా మన బ్రాండ్ సీబీఎన్ పేరు చెప్పగానే డోర్స్ ఓపెన్ అవుతాయి. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఆ బుల్లెట్ ట్రైన్ పేరు నమో. అంటే నాయుడు మోడీ. అందుకే మనకి గూగుల్ వచ్చింది. దేశానికి 100 రూపాయల పెట్టుబడి వస్తే ఒక్క ఏపీకి 25 రూపాయల పెట్టుబడి వచ్చింది. గూగుల్ స్టోరీ సెప్టెంబర్ 2024లో ప్రారంభమై. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే గూగుల్ ప్రతినిధులతో ఇదే విశాఖపట్నంలో మొదటి సమావేశం జరిగిందని. ఆరోజు జరిగిన మీటింగ్ ఫలితం ఈ రోజు ఒక డేటా సిటీ. ఆ రోజు వాళ్లు ఒక క్లియర్ విజన్‌తో వచ్చారు. మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. ఆరోజు వాళ్లు అడిగిన మూడు అంశాలను మనం ఒక మిషన్ మోడ్‌లో తీసుకున్నాం. 13 నెలలు పరుగులు పెట్టాం. వాట్సాప్ గ్రూప్ పెట్టుకొని ప్రతి రోజు వెంబడించామన్నారు. సీఎం నేరుగా పర్యవేక్షి ంచారువిశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సహకరించారు. ముఖ్యమంత్రి నేరుగా మానిటర్ చేశారు. పాలసీలో మార్పులు కావాలంటే కేంద్రాన్ని ఒప్పించి చేయించారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇందుకు సహకరించారు.13 నెలల కష్టం తరువాత అక్టోబర్ 2025న ఢిల్లీలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాం. సీఎం 12నెలల టార్గెట్ ఇస్తే 13నెలల్లో పూర్తి చేశాం. ఆయనను సంతృప్తి పరచాలంటే మేము ఇంకా స్పీడ్ పెంచాలి. ఆయన 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. మేము అయన వెనుక పరిగెత్తడానికి ప్రయత్నిస్తున్నాం అని తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్ కాదు... ఏఐ మెగా హబ్‌విశాఖలో గూగుల్ 1.35 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతుంది. గూగుల్ ఏర్పాటు చేసేది కేవలం డేటా సెంటర్ కాదు, ఇది ఏఐ మెగా హబ్. 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతున్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఈ డేటా సెంటర్ రాబోతుంది. 2028కి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ కంపెనీ నిర్మాణంలో ఉన్నప్పుడే 25 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు.

# నాకిష్టం..ఫుట్‌బాలాట!

>> పట్టుకున్న యువకుల బృందంతో కలిసి మైదానంలోకి నడుస్తూ కనిపించారు. ఈ సంభాషణ ఉల్లాసకరమైన ఉదయపు వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ, ప్రశాంతంగా కనిపించింది. "గ్యాంగ్‌టక్‌లో ఈ అందమైన ఉదయం నా యువ మిత్రులతో సిక్కింలో ఫుట్‌బాల్ ఆడటం కంటే గొప్పది ఏదీ లేదు!" అని ఆయన ఫుట్‌బాల్ ఆడిన విషయానికి సంబంధించిన చిత్రాలను పోస్ట్ చేస్తూ ఎక్స్‌లో రాసుకొచ్చారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ. మరో పోస్ట్‌లో "ఈ యువకులతో ఇది స్పష్టంగా ఒక ఉత్సాహభరితమైన ఫుట్‌బాల్ సెషన్!" అని ప్రధాని పేర్కొన్నారు. ఆయన, "గ్యాంగ్‌టక్‌లో ఒక ఫుట్‌బాల్ ఉదయం! మేము నేర్చుకున్నాం, ఆడాం, సంబరాలు చేసుకున్నాం, అన్నింటికంటే ముఖ్యంగా ఆటను ఆస్వాదించాం..." అనే క్యాప్షన్‌తో ఒక వీడియోను కూడా పంచుకున్నారు. ఆ క్లిప్‌లో, పిల్లలు బంతిని ప్రధాని మోదీకి పాస్ చేస్తుండగా, ఆయన గోల్‌పోస్ట్ దగ్గర నిలబడి ఉన్నారు. ఆయన షాట్ కొట్టి, గోల్ చేసి, పిల్లలతో హైఫైవ్‌లు ఇస్తూ ఆ క్షణాన్ని సంబరంగా జరుపుకుంటారు. వీడియో, ఆయన యువ క్రీడాకారులతో మాట్లాడుతూ, ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలన్న భారతదేశ ఆశయం గురించి, ప్రపంచ వేదికపై పోటీపడగల అథ్లెట్లను తయారు చేయాల్సిన అవసరం గురించి మాట్లాడారు. ఆయన వారి కోసం జెర్సీలు, ఫుట్‌బాల్‌లపై సంతకాలు కూడా చేశారు. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు వేడుకలకు హాజరయ్యేందుకు ప్రధాని మోడీ ఒక రోజు ముందుగానే గ్యాంగ్‌టక్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయన పద్మ పురస్కార గ్రహీతలను, వివిధ రంగాలలో చేసిన సేవలకు గుర్తింపు పొందిన వ్యక్తులను కూడా కలిశారు.

# 44⁰ దాటిన ఒంటిమిట్ట, కంభం

>> మార్కాపురం జిల్లా కంభం, వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో 44.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మొత్తం 28 జిల్లాలకు గాను 16 జిల్లాల పరిధిలోని 140 మండలాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండి 41 డిగ్రీలకు పైగా నమోదైనట్లు వెల్లడించారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 44.1 డిగ్రీలు ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 43.8 డిగ్రీలు , చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 43.6 ది, పల్నాడు జిల్లా గురజాలలో 43.2 ది, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 42.8 డిగ్రీలు అనంతపురం(జి) రాయదుర్గంలో 42..4 ది, కాకినాడ జిల్లా కరపలో 42.3 ది, కర్నూలు జిల్లా నగరడోనలో 42.2 ది, అన్నమయ్య జిల్లా గాలివీడు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.1 చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు. ఇకబుధవారం అధిక ఉష్ణోగ్రతలతో పాటు విజయనగరం, పార్వతీపురమన్యం జిల్లాల్లోని 21 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 7 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు.మరోవైపు రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమొరిన్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో బుధవారం మన్యం, అల్లూరి, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా .పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు. కురిసే అవకాశం ఉందన్నారు. ఆకస్మికంగా ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. రేపు తీవ్రవడగాల్పులు వీచే మండలాలు.విజయనగరం జిల్లా బాడంగి, బొబ్బిలి, మెరకముడిదాం, రామభద్రాపురం, సంతకవిటి, తెర్లాం, వంగర ,పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాచిపెంట, పాలకొండ, పార్వతీపురం, సాలూరు, సీతంపేట, సీతానగరం, వీరఘట్టం మండలాల్లో తీవ్రవడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని వెల్లడించారు.



# విశాఖలో డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయండి

## డెల్టా ప్రెసిడెంట్ బెంజిమన్ లిన్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రెసిడెంట్ బెంజిమన్ లిన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇన్నోవేషన్, ఆర్!!డీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫెసిలిటీ "స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్" సాఫ్ట్‌వేర్, డేటా సెంటర్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్‌లు, ఎనర్జీ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌పై ఫోకస్ చేస్తుంది. రాష్ట్రంలో డేటా సెంటర్ ఆపరేటర్ల ర్యాపిడ్ ఇన్‌ఫ్లక్స్‌కు అవసరమైన థర్మల్!!పవర్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరఫరా చేయడానికి, ఏపీలో డెడికేటెడ్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ స్థాపించండి. బ్యాటరీ ర్యాక్స్, పవర్ కండిషనింగ్ సిస్టమ్స్ (శిదిళీ), ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ (నిలీళీ)ను కవర్ చేసే ఫుల్లీ ఇంటిగ్రేటెడ్, ఇన్‌హౌస్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (తీనిళీళీ) మాన్యుఫాక్చరింగ్, అసెంబ్లీ ఫెసిలిటీ సెటప్ యూనిట్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. డెల్టా ఎలక్ట్రానిక్స్!!థర్మల్ సంస్థ.. మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్. వారు ప్రధానంగా నాలుగు వ్యాపార విభాగాల్లో ఆపరేట్ చేస్తారు. పవర్ ఎలక్ట్రానిక్స్, మొబిలిటీ,ఆటోమేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. వారికి ప్రపంచవ్యాప్తంగా 51 ఫ్యాక్టరీలు, 73 ళి!!దీ సెంటర్లు, 157 సేల్స్ ఆఫీసులు ఉన్నాయి. ఏప్రిల్ 2026 నాటికి వారి మార్కెట్ క్యాపిటల్ !!166.97 బిలియన్ గా ఉంది. డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జూన్ 20, 2008న బెంగళూరులో స్థాపించబడింది. డెల్టా ఎలక్ట్రానిక్స్‌కు రుద్రపూర్ (ఉత్తరాఖండ్), గుర్గావ్ (హర్యాన)మరియు కృష్ణగిరి (తమిళనాడు)లో మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీలు ఉన్నాయి, గుర్గావ్, బెంగళూరులో సెంటర్లు ఉన్నాయి. డెల్టా ఎలక్ట్రానిక్స్ సెప్టెంబర్ 2027 నాటికి భారతదేశంలో !!500 మిలియన్ పెట్టుబడులు పెట్టాలని చేయాలని ప్లాన్ చేస్తోంది, మాన్యుఫాక్చరింగ్ విస్తరణ, సప్లయర్ ఎకోసిస్టమ్, హౌసింగ్, సస్టైనబిలిటీ ఇనిషియేటివ్‌లపై ప్రధానంగా దృష్టి సారిస్తోంది.

# విశాఖ ఇక ఎఐ పట్నం

>> ట్రైన్ సర్కార్ ద్వారా రూ. 10,134 కోట్ల రైల్వే బడ్జెట్ ను కేవలం ఏపీకి మాత్రమే కేటాయించాం అని చెప్పారు. గతంలో ఉమ్మడి ఏపీకి కేవలం రూ. 886 కోట్లు మాత్రమే బడ్జెట్ ఉండేది అని ప్రస్తుతం రూ.1.06 లక్షల కోట్ల రైల్వే ప్రాజెక్టులు ఏపీని కనెక్ట్ చేస్తూ నిర్మాణంలో ఉన్నాయి అని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి నవ నిర్మాణ్ ప్రాజెక్టు ద్వారా ఏపీలో 74 స్టేషన్ల ను ఆధునికరించామని 832 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మాణం తో పాటు 1039 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ నిర్మాణం జరుగుతోంది అని తెలిపారు. 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేసుకున్న రాష్ట్రం ఏపీ.16 వందే భారత్ సర్వీసులు ఏపీలో నడుస్తున్నాయి అని22 అమృత్ భారత్ సర్వీసులు కూడా ఏపీ నుంచి నడుస్తున్నాయి రైళ్ల డిజైన్, ఉత్పత్తిలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం అని తెలియజేశారు. ఏపీలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ లాంటి కీలకమైన విభజన హామీని కేంద్రం నెరవేర్చిందన్నారు. 2026 జూన్ 1 తేదీన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను అధికారికంగా నోటిఫై చేయబోతున్నాం అని తెలిపారు. అమరావతి నుంచి హైదరాబాద్ కు బులెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారం కాబోతోంది అని తెలియజేశారు. 70నిముషాల్లో అమరావతి నుంచి హైదరాబాద్‌కు చేరుకునేలా ఈ ప్రాజెక్టు వస్తుందన్నారు. 112నిముషాల్లో అమరావతి నుంచి చెన్నైకు చేరుకునేలా బులెట్ ట్రైన్ నిర్మాణం చేస్తున్నామని అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ దక్షి ణాది రాష్ట్రాలకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు మాత్రం ప్రతీ అంశాన్నీ రాజకీయం చేస్తున్నాయని కోల్‌కతా నుంచి చెన్నై వరకూ ఉన్న తూర్పు కోస్తా రైల్వే డబుల్ లైన్లను ఫోర్ లైన్లు గా మారుస్తాం అని కంటైనర్, ఫ్రైట్ ట్రైన్లతో పాటు 500 రైళ్లతో ఈ ప్రాంతాన్ని అనుసంధానిస్తాం చేస్తున్నామని చెప్పారు.

## రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ఎన్‌హెచ్‌ఆర్సీలో కేసు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరతపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్సీ) లో కేసు నమోదు అయింది.రాష్ట్రంలో పెట్రోల్ సంక్షోభం తీవ్రంగా ఉంది.రాష్ట్రవ్యాప్తంగా వందలాది పెట్రోల్ బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. పలు నగరాల్లో ప్రజలు క్యూలో నిరీక్షించాల్సి వస్తోంది. రాష్ట్రంలో సగటున రోజుకు 6,330 కిలోలీటర్ల పెట్రోల్, 9,048 కిలోలీటర్ల డీజిల్ విక్రయమోతోంది. ఒక్కసారిగా కొనుగోళ్లు పెరగడంతో పరిస్థితి తలకిందులైంది. పలు నగరాల్లో ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి ఉంటున్నారు.పలు బంకుల్లో కొన్ని గంటల్లోనే పెట్రోల్, డీజిల్ ఖాళీ అయ్యాయి. ఈ అంశం జాతీయ మానవ హక్కుల కమిషన్ కు సైతం చేరింది. కేంద్ర పెట్రోలియం శాఖ, సుప్రీంకోర్టు లీగల్ సెల్, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేసేంత వరకూ వెళ్లిందీ పరిస్థితి. తమిళనాడు తెలుగు యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్‌హెచ్‌ఆర్సీ ఈ కేసును నమోదు చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెట్టడం వల్ల అంబులెన్స్‌లకు కూడా డీజిల్ దొరకని పరిస్థితి నెలకొనడాన్ని ఇందులో ప్రస్తావించారు.

# మార్కాపురంలో వర్ష బీభత్సం

>> హోర్డింగ్స్, షెడ్లు కూలిపోయాయి.విద్యుత్ తీగలు తెగిపడటంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈ అకాల వర్షం ఒకవైపు చల్లదనాన్ని ఇచ్చినా, మరోవైపు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించింది.అధికార యంత్రాంగం అప్రమత్తమై నష్టాల అంచనాకు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ప్రజలు వర్షాకాలంలో మెరుపులు, పిడుగుల సమయంలో బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.



మంగళవారం శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

# తిరుమలేశుని దర్శించిన ఉపరాష్ట్రపతి

## ఆనంద నిలయంలో మొక్కులు సమర్పించిన రాధాకృష్ణన్

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశప్రజలకు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ తెలిపారు. ఉదయంవేళ దేవదేవుడి దర్శనంతో మనసు ఆనందంగా ఉందన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న ఉపరాష్ట్రపతికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,అర్చకులు ఇస్తికఫాల్‌తో మహద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆలయం లోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.స్వామివారి చిత్రపటం బహుకరించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి,టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ,టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, జిల్లాకలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఉన్నారు. అంతకుముందు ఆలయంలోపల వరుసగా వకుళామాత, విమాన వేంకటేశ్వర స్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు.

**బేడీ ఆంజనేయ దర్శనం:** మంగళవారం ఉదయం ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామిని కూడా దర్శించుకున్నారు. అక్కడ అఖిలాండం వద్ద స్వయంగా కర్పూరం వెలిగించి కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్, టిటిడి బోర్డు సభ్యులు రామమూర్తి, భాను ప్రకాష్ రెడ్డి, జంగా కృష్ణమూర్తి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయన తిరుచానూరుకు వెళ్ళి పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సైబర్ గాబరా

>> సమాచారం. ఈ ప్రక్రియలో ప్రత్యక్షంగా సైబర్ నేరగాళ్ల నుంచి నగదు అందుకున్న ఖాతాలే కాకుండా, మధ్యవర్తి ఖాతాల ద్వారా సబ్ ట్రాన్స్‌ఫర్‌ల రూపంలో డబ్బు చేరిన ఖాతాలు కూడా నిర్బంధానికి గురవుతున్నాయి. దీంతో అసలు నేరస్తులతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా, లింక్ టు లింక్ ఆధారంగా అనేక ఖాతాలు విచారణ పరిధిలోకి వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో చిన్న మొత్తాలుగా నగదు జమ కావడం, ఆ తర్వాత వివిధ ఖాతాలకు విభజించబడటం వంటి నమూనాలు బ్యాంకింగ్ వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నాయి. ముఖ్యంగా డియాక్టివ్ లేదా తక్కువ వినియోగంలో ఉన్న ఖాతాలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు వినియోగించి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఆన్‌లైన్ బెట్టింగ్, పేకాట, మట్కా, ఇతర డిజిటల్ జూద కార్యకలాపాల్లో పాల్గొనే వారి ఖాతాలపైకూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అలాంటి ఖాతాలకు ఆన్లైన్ నిర్వాహకులు జమ చేసే మొత్తం కూడా సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చే అవకాశాలు లేకపోలేదు. అలాంటి ఖాతాల్లోకి చేరిన కొంతనగదు సైబర్ నేరాలకు సంబంధించినదై ఉండవచ్చనే కోణంలో పరిశీలన సాగుతోంది. అంతేగాక ఆఅకౌంట్లో నుంచి స్థానికంగా జరిగిన ఇతర ట్రాన్సాక్షన్ల కు సంబంధించిన ఖాతాలనుకూడా బ్యాంకర్లు సీజ్ చేశారు. అయితే సమస్య ఇక్కడితో ఆగడంలేదు. ఎలాంటి అక్రమాలకు సంబంధంలేని సాధారణ ఖాతాదారుల ఖాతాలుకూడా పరోక్ష లావాదేవీల కారణంగా సీజ్ అవుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకఖాతా నుంచి మరొక ఖాతాకు, అక్కడినుంచి ఇంకొక ఖాతాకు డబ్బు బదిలీ అవుతూ చివరకు అమాయకుల ఖాతాల్లోకి చేరితే, వారూవిచారణలో ఇరుక్కొనే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో తమకు సంబంధంలేని వ్యవహారాల్లోనూ సాధారణ ప్రజలు బ్యాంకింగ్ పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అంశాలపై బ్యాంకు అధికారులు అధికారికంగా స్పందించేందుకు పెద్దగా ముందుకు రాకపోయి నా,ఖాతాదారులు అనుమానాస్పద నగదు బదిలీల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. తెలియని వ్యక్తుల నుంచి వచ్చేడబ్బు,అకస్మాత్తుగా జమయ్యే చిన్న మొత్తాలు, ఆన్‌లైన్ లావాదేవీలలో అప్రమత్తత లేకపోవడం భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# హైకోర్టులో చుక్కెదురు

>> లోని గొంతెనమ్మగుడి, రచ్చబండ కూల్చివేతపై హైకోర్టులో అత్యవసర విచారణకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసాగిల్, జయసూర్యలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది.ఈ వ్యవహారంపై దీనిపై పూర్తిస్థాయి విచారణ జరపాలంటూ అత్యవసరంగా ప్రధాన న్యాయమూర్తి ముందు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ అభ్యర్థించారు. గొంతెనమ్మ గుడి కట్టడాన్ని కూల్చి దాని స్థానంలో మరొక గుడినిర్మాణం చేయాలని చూస్తున్నారని పిటిషనర్ హైకోర్టు దృష్టికి తెచ్చారు. సుప్రీంకోర్టు నిబంధనలను అనుసరించి ప్రభుత్వ స్థలాలలో మతపరమైన నిర్మాణాలు చేయకూడదన్న ఉత్తర్వులను ఉదహరించారు. రాజకీయ ప్రయోజనాలతో రాత్రికి రాత్రే గొంతెనమ్మ గుడి మరియు రచ్చబండ కోసం కేటాయించబడిన ప్రదేశాన్ని కూడా కూల్చివేశారని ఆరోపించారు.

# నలుగురు మృతి

>> రోడ్డుపై ఉన్న ఇద్దరిని ఢీకొట్టిండి అనంతరం వాహనాన్ని అదుపు చేయలేక సమీపంలో ఆగిఉన్న లారీ వైపు కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఒకరు పాదచారులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్‌తో పాటు తీవ్రంగా గాయపడిన మరొకరిని విజయనగరం మహారాజా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మార్గమధ్యంలో మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన జోగింపేటకి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో విశాఖకు చెందిన ఇరిగేషన్ కాంట్రాక్టు శ్రీనివాస్ మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారిలో అమరావతికి చెందిన ఓ న్యాయమూర్తి బంధువులు ఉన్నారని తెలిసింది. ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన తోపాటు సీఐ రామకృష్ణ ఎస్సై దుర్గాప్రసాద్ కలిసి బాధితులకి సహాయ చర్యలు చేపట్టారు.

## వారం - వర్జ్యం

29-04-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, భరణి కార్తె
త్రయోదశి రా.7.54
హస్త రా.12.18
వర్జ్యం : ఉ.7.37-ఉ.9.19
దు. ఉ.11.39-మ.12.30
శుభసమయం:ఉ.9.30-10.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:**బోధనా రంగంలోని వారికి కొత్త అవకాశాలు కలిసివస్తాయి. ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. వస్త్రలాభం.

**వృషభం:** కుటుంబసభ్యులతో విభేదాలు తొలిగి సఖ్యత ఏర్పడుతుంది. పురోగతి బాగుంటుంది. వాహన సౌఖ్యం కలదు.

**మిథునం:**కోర్టువ్యవహారాలు కొంతమేర అనుకూల మవుతాయి. అనుకోని అవకాశాలు కలిసివస్తాయి. ధనలాభం.

**కర్కాటకం :**అనేక సందర్భాలలో మీ అంచనాలు తారుమారైనా దైవానుగ్రహం రక్షిస్తుంది. ఉద్యోగస్థులకు స్థానచలనం.

**సింహం:**విజయం సాధించే అవకాశం ఉన్నప్పటికీ వివాదాలకు దూరంగా ఉండటమే మంచిది.బంధువుల కలయిక.

**కన్య :**ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురవడం మానసిక ప్రశాంతతకు భంగంకలిగిస్తుంది.

**తుల :**అవసరాలకు ఏదోవిధంగా డబ్బు అందుతుంది. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృశ్చికం:** కుటుంబ వివాదాలు పరిష్కారమై ఊపిరి పీల్చుకుంటారు. ఎదుటి వారి విషయంలో జోక్యం చేసుకోవద్దు.

**ధనుస్సు:** మధ్యవర్తి పరిష్కారాలు కలిసిరావు. పూర్వపు మిత్రులనుండి ఆసక్తికరమైన విషయాలను గ్రహిస్తారు.

**మకరం:** దీర్ఘకాలిక కోర్టు సంబంధమైన వ్యవహారాలు కీలకదశకు చేరుకుంటాయి. సోదరుల కలయిక. శుభవార్తలు అందుకుంటారు.

**కుంభం:** ఎంతటి కార్యాన్నైనా పూర్తి చేయాలనే ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగుతారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం :** మీ ప్రయత్నాలలకు మిత్రు సహకరిస్తారు. ఆర్థికలావాదేవీలు లాభిస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### రిటైల్ బంకుల నుంచి

# బల్క్‌గా వద్దు

### కంపెనీల నుంచే డీజిల్ కొనుగోలు చేసుకోండి

### అమరావతి నిర్మాణ పనులకు రాష్ట్రం విజ్ఞప్తిని తిరస్కరించిన కేంద్రం

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నెలకున్న ఇందన కొరత, రాజధాని అమరావతి నిర్మాణ పనులకు డీజిల్ కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై కేంద్రం స్పందించింది. రిటైల్ ఔట్‌లెట్ల నుంచి బల్క్‌గా సరఫరా చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది. నేరుగా ఆయిల్ కంపెనీల నుంచే కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. రిటైల్ బంకుల ద్వారా డీజిల్ సరఫరాకు అవకాశం లేదని తెలిపింది.. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం జారీచేసి ఉత్తర్వులను ఉపసంహారించుకోవాలని స్పష్టం చేసింది. రాజధాని పనుల కోసం కూటమి ప్రభుత్వం డీజిల్ కోరడంతో మోడీ సర్కారు ఈ మేరకు స్పందించింది. నాలుగు రోజుల కిందట ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీచేసిన ఏపీ ప్రభుత్వం.. రాజధాని అమరావతి నిర్మాణ పనుల కోసం బల్క్‌గా డీజిల్‌ను రిటైల్ బంకుల నుంచి సరఫరా చేయాలని సూచించింది. మొత్తం 2,75,66,000 లీటర్ల డీజిల్‌ను సరఫరా చేయాలని కోరింది. అయితే, ఈ ఆదేశాలను కేంద్రం తప్పుబట్టింది. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. బంకుల వద్ద నోస్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల కోసం బల్క్‌గా డీజిల్ కోరుతూ ఏపీ ప్రభుత్వం లేఖ రాసిం ది. ఈ క్రమంలో స్పందించిన కేంద్రరిటైల్ ఔట్‌లెట్ల నుంచి బల్క్‌గా సరఫరా చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది.

## ఇంధన కొరతపై చంద్రబాబు కళ్లు తెరవాలి

### పిసిసి చీఫ్ షర్మిల ధ్వజం

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తీవ్ర ఇందన సంక్షోభం ఏర్పడిందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రూ.500 డీజిల్ కోసం ఓ ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావిస్తూ, ఇది రైతులను రక్షించే ప్రభుత్వమా లేక భక్షించే ప్రభుత్వమా అని ఘాటుగా ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ఆక్వా రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, ఇది వారి పాలిట శాపంగా పరిణమించిందని ఆమె విమర్శించారు. ఈ మేరకు ఆమె ఓ రైతు ఆక్రోశిస్తున్న ఓ వీడియో విడుదల చేశారు. కూటమి పాపం.. ఆక్వా రైతన్న పాలిట శాపం. రాష్ట్రంలో ఇందన సంక్షోభం రొయ్య రైతులకు అంతులేని కష్టం. కంటికి రెప్పలా చూసుకొనే రొయ్య పిల్లలను బ్రతికించేందుకు ఓ పెట్రోల్ బంకు దగ్గర రైతన్న పడిన ఆవేదన వర్ణనాతీతం. రూ. 500 డీజిల్ కోసం ఆ రైతు రోదించిన తీరు చూసి కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలి.

'అన్నా నాకు ఫ్యాన్ సీట్లు (ఏరేటర్) తిరగాలన్నా .. అప్పుచేసి రొయ్య పిల్ల వేశాను.. ఫ్యాన్ సీట్లు తిరగకపోతే నా రొయ్య పిల్ల చచ్చిపోద్ది అన్న' అంటూ రైతన్న ఆవేదన వింటుంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా? ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఏపీలోనే ఎందుకొచ్చింది ? ఇదేనా రాష్ట్ర ప్రజలపై కేంద్రానికున్న చిత్తశుద్ధి? ఇందుకేనా పడి పడి మోదీజీకి మద్దతు ఇచ్చేది? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

రాష్ట్రంపై బీజేపీకి పట్టింపు లేదనడానికి ఇందన సంక్షోభం ఒక నిదర్శనమని, వదంతులు నమ్మొద్దని చెప్పే బదులు... ఇప్పటికైనా కళ్లు తెరవండి చంద్రబాబు గారు.. అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## జగన్ సీపీఆర్‌వో ముందస్తు బెయిల్‌కు సుప్రీం నిరాకరణ

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటోల మార్ఫింగ్ కేసులో మాజీ సీఎం జగన్ సీపీఆర్‌వోగా పని చేసిన పూడి శ్రీహరికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు, మధ్యంతర ఉపశమనం కలిగించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ కేసులో పూడి శ్రీహరిని రిమాండ్‌కు అప్పగించాలంటూ గతంలో పోలీసులు కుప్పం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. దీంతో పోలీసులు హైకోర్టును ఆశ్రయించగా.. కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ.. విచారణకు సహకరించాలని పూడి శ్రీహరిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది.

## వి.కోటలో ఘోర అగ్నిప్రమాదం

**వి.కోట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా వి.కోట పట్టణ సమీపంలో ఉన్న పత్రపల్లి వద్ద ఓ వ్యాపారికి చెందిన ప్లాస్టిక్ వస్తువుల గోడౌన్ అగ్నిప్రమాదంలో దగ్ధమైంది.

ప్లాస్టిక్ పరికరాలు కాలి బూడిద కాగా రెండు కోట్ల మేర నష్టం కలిగి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. పత్రపల్లి సమీపంలో ఉన్న గోడౌన్‌లో ఒక్కసారిగా దట్టమైన పొగలు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న గోడౌన్ యజమాని అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. కుప్పం ఫైర్ బృందం మంటలు ఆర్పేందుకు తీవ్రంగా యత్నించారు.

### ట్యాంకర్ వచ్చీ రాగానే

# నో స్టాక్ బోర్డు!



- బ్యాంకు యాజమాన్యాలు సిండికేట్‌గా మారుతున్నాయ్
- బైక్‌లకు రూ.100, ఆటోలకు రూ.500 రేషన్
- పెట్రోల్, డీజిల్ కొరతపై ప్రజాసంఘాల ఆగ్రహం
- ఉరి తాళ్లతో వినూత్న నిరసన

**తిరుపతి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లావ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరతను తక్షణమే నివారించాలని, అక్రమ నిల్వలున్న పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతి అంబేద్కర్ విగ్రహం దగ్గర వినూత్నంగా ఆటోకు తాళ్లు కట్టుకొని లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎస్. జయచంద్ర, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రమణ్యం మాట్లాడుతూ కంపెనీలు ఒక్కో బంకుకు రోజుకు 20 వేల లీటర్ల డీజిల్‌ను మాత్రమే సరఫరా చేస్తుండగా గంటల్లోనే ఖాళీ అయిపోతోందన్నారు.

**వ్యవసాయ పనులపై తీవ్ర ప్రభావం**

తిరుపతి జిల్లాల్లో వారం రోజులుగా డీజిల్ తగినంత దొరకడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కీలక సమయంలో ట్రాక్టర్లు,



తిరుపతిలో వినూత్నంగా నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

వరి కోత యంత్రాలకు డీజిల్ లభించక వ్యవసాయ పనులపై తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. మరోవైపు రొయ్యలు, చేపల పెంపకం రైతులు కూడా డీజిల్ కోసం బారులు తీరుతున్నారు. ఈ క్రమంలో నగరలోని పలు బంకుల యాజమాన్యాలు సిండికేట్‌గా మారిపోయారని సిఐటియు నేతలు ఆరోపిస్తున్నారు. పెట్రోల్ ట్యాంక్ వచ్చీ రాగానే స్టాక్ అయిపోయిందంటూ బోర్డులు పెట్టేస్తున్నారని, లీటర్ పెట్రోల్ 110 ఉండగా దానిపై అదనంగా 50 నుంచి వంద రూపాయలు పెంచి బ్లాక్‌లో విక్రయిస్తు న్నారన్నారు..పెద్ద వాహనాలకు వెయ్యిరూపాయలు, ఆటోలకు 500 రూపాయలకు మించి డీజిల్ నింపడం లేదని, పెట్రోల్ అయితే ఒక్క బైక్‌కి వందరూపాయలుకి పడుతున్నారన్నారు.. దీనివల్ల ప్రజలకు వినియోగదారులకు తీవ్రమైన కష్టం ఏర్పడిందన్నారు. తక్షణమే పెట్రోల్ డీజిల్ కొరతను నివారించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పరుశురాం, యుగంధర్ జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి వాసు, నాయకులు రాము, ప్రసాద్, బాదుల్లా, కేశవులు, ప్రైవేట్ బస్సు యూనియన్ కార్యదర్శి శేషయ్య, వరద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీకి మరో 1,450 ఎలక్ట్రిక్ బస్సులు

### లీజు పద్ధతిలో పీపీపీ విధానం ద్వారా కొనుగోలు

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీఎస్ఆర్టీసీ విద్యుత్తు బస్సుల వినియోగాన్ని పెంచాలని భావిస్తోంది. ఇందులో భాగంగా మరో 1,450 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుస్థిర ఎలక్ట్రిక్ వాహన విధానం (4.0)లో భాగంగా ప్రస్తుతం ఆర్టీసీలోని 8,375 డీజిల్ బస్సుల స్థానంలో 2031 నాటికి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పీఎం ఈ బస్‌సేవ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రానికి 1,050 బస్సులను కేటాయించింది. ఈ కేటాయింపులో 11 నగరాల కోసం 750 బస్సులు, తిరుమల ఘాట్ మార్గంలో నడపడానికి ఉద్దేశించిన 300 బస్సులు ఉన్నాయి. వీటి కోసం కేంద్ర ప్రభుత్వమే స్వయంగా టెండర్లను ఆహ్వానించి రాష్ట్రంలో వాటిని సరఫరా చేసే బాధ్యతను పినాకిల్ ఇండియా లిమిటెడ్‌కు అప్పగించింది.

ఇప్పుడు కొత్తగా కొనుగోలు చేసేందుకు ప్రతిపాదించిన 1,450 బస్సుల కోసం టెండర్లను ఆహ్వానించే బాధ్యతను ఏపీఎస్ఆర్టీసీ స్వయంగా చేపడుతోంది. ఈ బస్సులను తొలి విడతగా లీజు పద్ధతిలో పీపీపీ విధానం ద్వారా కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 1,050 బస్సులు 8 అడుగుల ప్రామాణిక వెడల్పును కలిగి ఉండటం వల్ల వాటిలో సీట్ల సామర్థం తక్కువగా ఉంది. అయితే ఆర్టీసీ ఇప్పుడు 8.5 అడుగుల వెడల్పు కలిగిన బస్సులను కొనాలని భావిస్తోంది.



**500 సీఎన్‌జీ బస్సులు**

స్త్రీ శక్తి పథకం కారణంగా బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరగటం, కాలం చెల్లిన వాహనాల స్థానంలో కొత్తవాటిని ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడటంతో 15 ఏళ్ల సేవా కాలాన్ని పూర్తి చేసుకున్న బస్సుల స్థానంలో వెంటనే 500 కొత్త సీఎన్‌జీ బస్సులను కొనుగోలు చేయడానికి సంస్థ సిద్ధమైంది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటికే 6 లక్షల నుంచి 7 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించిన 500 డీజిల్ బస్సులకు రెట్రోఫిట్టింగ్ (ఆధునికీకరణ) చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆ బస్సుల్లో సీఎన్‌జీ కిట్‌లను అమర్చనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా, భాగ్యనగర్ గ్యాస్, మేఘా, గోదావరి గ్యాస్, థింక్ గ్యాస్, హెచ్‌పీసీఎల్, ఐటీసీ వంటి వివిధ సంస్థలు ప్రస్తుతం వేర్వేరు జిల్లాల్లో సీఎన్‌జీని సరఫరా చేస్తున్నాయి. ప్రతి జిల్లాలో అవసరమైన సంఖ్యలో ఉన్న బస్సులకు సీఎన్‌జీని సరఫరా చేసే సామర్థం ఆయా సంస్థలకు ఉందో లేదో అధికారులు ప్రస్తుతం అంచనా వేస్తున్నారు.

# అమరావతి కార్మికులకు కనీస వసతులేవి?

### ఏడీసీ ఛైర్మన్ లక్ష్మీపార్థసారథి ఆగ్రహం

### మెరుగైన భోజన సదుపాయాలు కల్పించాలని ఆదేశం

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** పొరుగు రాష్ట్రాల నుంచి అమరావతి నిర్మాణ పనులు చేయడానికి వస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఇక్కడ భోజనం, వసతి కల్పనలో గుత్తేదారు సంస్థలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్‌పర్సన్ డి.లక్ష్మీపార్థసారథి ఆదేశించారు. లేబర్ క్యాంపులలో సెంట్రల్ కిచెన్ సదుపాయాలను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. లింగాయపాలెంలోని ఎన్‌సీసీ లేబర్ క్యాంపు, తుళ్లూరులోని ఆర్వీఆర్ లేబర్ క్యాంపు, ఎన్13 రోడ్డుకు సమీపంలోని మెగా లేబర్ క్యాంపు, అనంతవరంలోని ఎన్16 రోడ్డుకు సమీపంలోని బీఎస్ఆర్, బీఎస్‌పీఎల్ లేబర్ క్యాంపులలో భోజనం, వసతి సదుపాయాలతో పాటుగా శానిటేషన్, మరుగుదొడ్ల కల్పన, తాగునీరు మరియు వాడకం నీటి సదుపాయాలను అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ4 రోడ్డుకు సమీపంలో ఉన్న మెగా లేబర్ క్యాంపులో కనీస వసతులు లేకపోవటం పట్ల అక్కడి ప్రాజెక్టు మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ వెంటనే విద్యుత్తు, తాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం భోజన సమయంలో బీఎస్ఆర్ సెంట్రల్ కిచెన్‌ను పరిశీలించారు.

ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి వంటల మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, చిన్న పిల్లలకు కల్పిస్తున్న ఇతర వసతులపైనా ఆరా తీశారు. అదేవిధంగా రాత్రిళ్ల నిర్మాణ ప్రదేశాలో పనిచేస్తూ పగలు లేబర్ క్యాంపులలో నిద్రించే లారీ, జేసీబీ, క్రేన్ డ్రైవర్లకు మంచాలు, ఫ్యాన్ వంటి సదుపాయాలపై నేరుగా సదరు కార్మికులను అడిగి తెలుసుకున్నారు. వలస కార్మికులకు వసతుల కల్పనలో గుత్తేదారు సంస్థలు లోటు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా కార్మికులకు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే ఏడీసీ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని వారికి చెప్పారు. ఈ పర్యటనలో ఏడీసీ ఛీఫ్ ఇంజినీర్లు బి.నరసింహామూర్తి, సీహెచ్ ధనుంజయ, ఎస్ఈ కె.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## పాస్టర్ కుల ధ్రువపత్రాలన్నీ రద్దు చేయండి - హైకోర్టు

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** మతం మారితే ఎస్సీ హోదా పోతుంది పాస్టర్ కుల ధ్రువపత్రాన్ని రద్దు చేయండంటూ హైకోర్టు ఆదేశించింది. పాస్టర్ చింతాడ ఆనంద్ మోసపూరితంగా పొందిన ఎస్సీ సర్టిఫికేట్‌ను రద్దు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితుడు అక్కల రామిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై ఏపీ హైకోర్టు స్పందించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, బాపట్ల జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, పిట్లలవానిపాలెం తహశీల్దార్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను జూన్ 18కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఇటీవల ఈమేరకు ఉత్తర్వులు ఇచ్చారు.క్రైస్తవ మతంలోకి మారిన పాస్టర్ చింతాడ ఆనంద్ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల రామిరెడ్డి, మరికొందరిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయగా చందోలు పోలీసులు 2021లో కేసు నమోదు చేశారు. తమ స్థలాన్ని ఆక్రమించి అందులో చర్చి నిర్మించిన నేపథ్యంలో ప్రశ్నించినందుకు వైఎస్సార్సీపీ నేతల ప్రోద్బలంతో పాస్టర్ ఆనంద్ తనతోపాటు తన కుటుంబ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తప్పుడు కేసు పెట్టారని ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రామిరెడ్డి తదితరులు 2022లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సీ హోదా కోల్పోతారని, పాస్టర్ ఆనంద్ ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని తీర్పు ఇచ్చింది. పాస్టర్ ఫిర్యాదుతో పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేస్తూ 2025 ఏప్రిల్ 30న తీర్పు ఇచ్చింది.

## ప్రైవేట్ కాలేజీ లే అవుట్‌లో ప్రభుత్వ నిధులతో రహదారా?

### -వైసిపి హయాంలో అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

### - సీఐడీ విచారణకు ఆదేశం

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** కడప జిల్లా ప్రొద్దుటూరులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ ప్రైవేట్ కాలేజీ కోసం.. లే అవుట్‌లో ప్రభుత్వ నిధులతో రహదారి వేశారు. దీనిపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ.. సీఐడీ విచారణకు హైకోర్టు ఆదేశించింది. ఈ అంశంపై కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పైవిధంగా స్పందించింది. తమ అనుమతి లేకుండా రహదారి వేశారంటూ లే అవుట్‌లోని పలువురు భూ యజమానులు హైకోర్టును గతంలో ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపి నివేదిక అందించాలంటూ జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. దుర్వినియోగమైందని కోర్టు స్పష్టం చేసింది. దీనికి ఆ సమయంలో ఉన్న అధికారులు, కౌన్సిల్ ఛైర్మన్‌తో పాటు సభ్యులు కారణమయ్యారని స్పష్టం చేసింది. రహదారి వేసే సమయంలో ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. కానీ ప్రైవేట్ భూముల్లో భూ సేకరణ చేయకుండానే ఈ రోడ్డు వేశారంటూ కోర్టుకు జిల్లా కలెక్టర్ నివేదిక అందజేశారు. రోడ్డు నిర్మాణం వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం కావడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సీఐడీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది.

# ఇంధనం పక్కదోవ పట్టించే వారిపై కఠినంగా వ్యవహరించండి

### మంత్రి నాదెండ్ల మనోహార్ ఆదేశం

**సచివాలయం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** బల్క్‌పద్ధతిలో డీజిల్, పెట్రోల్‌ను పక్కదోవ పట్టించే అవుట్ లెట్లపై కఠిన చర్యలు తీసుకోవ డానికి వెనకాడవద్దు అని అధికారులను రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహార్ ఆదేశించారు. ముఖ్యంగా పెట్రోల్ బంకుల్లో ఇందన నిల్వలు ఉన్నా సరే లేవని వాహన దారులకు చెబుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో ఇంధన పరిస్థితిపై ఆయన మంగళవారం ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహార్ మాట్లాడుతూ వినియోగదారుల సేవా కేంద్రం టోల్‌ఫ్రీ నెంబర్ 1967కు వస్తున్న ఫిర్యాదుల్లో అధికభాగం పెట్రోల్ బంకులు కావాలని ఇంధనం ఇవ్వడం లేదని వస్తున్నాయి. దీనిపై ఆయా జిల్లాల వారీగా రిపోర్టులను పరిశీలించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో పెట్రోల్ బంకులు మూసివేతలు క్రమంగా తగ్గుతున్నాయి. అయిల్ కంపెనీల నుండి డిస్పాచ్‌లు చాలా వేగంగా జరుగుతున్నాయి. వస్తున్న లోడ్లు వాహనదారులకు పూర్తిస్థాయిలో అందేలా చొరవ తీసుకోవాలి. అవుట్‌లెట్లు ఈ సమయంలో ఇంధనాన్ని పక్కదోవ పట్టించాలని చూస్తే మాత్రం ఉపేక్షించవద్దు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు లేకుండా చూడండి. అక్వా రైతులు కీలకసమయంలో ఉన్నారు. వారికి ఎట్టిపరిస్థితుల్లో ఇంధన కొరత రానివ్వద్దు. రబీ పంట కోతలకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన విధంగా వారికి ఆయిల్ అందేలా చూడాలి. దీనికి వ్యవసాయ శాఖాధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని బాధ్యత తీసుకోండి అని ఆదేశించారు.

**--రేషన్ విధానంలో సత్ఫలితాలు**

కీలకమైన సమయంలో పెట్రోల్ బంకుల్లో రేషన్ పద్ధతిని ప్రవేశపెట్టడం మంచి ఫలితాలను ఇచ్చింది. ప్రజలు కూడా దీనికి తగిన విధంగా స్పందించారు. వారి నుండి కూడా రేషన్ పద్ధతి మీద మంచి స్పందన రావడం శుభ సూచకం. ఇదే విధానాన్ని పరిస్థితి అదుపులోనికి వచ్చే వరకు కొనసాగించాలి. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఉన్నతాధికారులు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చూసుకోండని సూచించారు.

# తిరుమల సమాచారం

### కల్తీనెయ్యి కేసులో అసలు సూత్రధారుల

## గుట్టు రట్టుకు రంగం సిద్ధం

♦ఛార్జిషీట్‌లపై విచారించనున్న హైకోర్టు ♦తొలివిడతలో 14మందికి నోటీసులు



**తిరుమల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను ఆలోచన చేసే దిశగా మారిన తిరుమల లడ్డూలకు రసాయనాలు కల్తీచేసిన నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో తాజాగా న్యాయస్థానం ఛార్జిషీట్లపై విచారణకు సిద్ధమైంది. ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు, ఏకసభ్యకమిటీ ఇచ్చిన నివేదికలతో అసలు పెద్దల దోషుల్ని పట్టుకోవడానికి చర్యలు తీసుకునే దిశగా కార్యాచరణ కదులుతోంది. ఇందులో భాగంగా నెల్లూరు ఏసిబి కోర్టులో దాఖలైన రెండు ఛార్జిషీట్లను న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. మొత్తం 36మందిని దోషులుగా గుర్తిస్తూ సిట్ నివేదికలను కోర్టుకు సమర్పించింది. ఇందులో టిటిడి అధికారులు, మార్కెటింగ్ విభాగం, మూడుసంస్థలు డైరీ యజామాన్యం, సిబ్బంది పేర్లు ఉన్నాయి. ప్రైవేట్ డైరీలు ఈ కల్తీలో కీలకంగా భాగస్వామ్యమవడం విశేషం. తొలివిడతగా 14మందిని విచారణకు హాజరుకావాలని న్యాయస్థానం నోటీసులిచ్చేదిశగా సిద్ధమైందని తెలుస్తోంది. ఇదే జరిగితే విచారణలో వాదప్రతివాదనలు విన్న తరువాత అసలు దోషులను వెలుగులోకి తెచ్చే అవకాశం ఉందనేది టిటిడిలో హాట్‌టాపిక్‌గా మారింది. కల్తీనెయ్యి బాగోతంలో సుమారు 237కోట్ల రూపాయలు వరకు అవినీతి జరిగిందనేది సిట్ నివేదిక. ఛార్జిషీట్‌ల ఆధారంగా న్యాయస్థానం ఏం తేల్చనుందనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. ఈ కల్తీనెయ్యి బాగోతంలో ఇప్పటికే సమగ్రంగా విచారణ చేపట్టిన సిబిఐ సిట్ సేకరించిన రెండొందల పేజీల నివేదికలను కోర్టు పరిశీలించనుంది. 2019-24 మధ్యకాలంలో టిటిడికి నెయ్యి సరఫరాకు సంబంధించిన రికార్డులు, కీలక దస్త్రాలు, టిటిడి కొనుగోళ్ళు, టెండర్లు తదితర అంశాల నివేదికలో పొందుపరిచింది. నెయ్యి సరఫరాకు సంబంధించి అమలైన టిటిడి టెండర్ విధానం, నిబంధనలు ఉల్లంఘన, తదుపరి అప్పటి బోర్డుకు అనుకూలంగా మార్చుకుని నెయ్యి సరషరా చేయించుకోవడం వంటివాటిపై ఇప్పుడు కోర్టులో వాదనలు మొదలుకానున్నాయి.. కల్తీలో అసలు సూత్రదారులు ఎవరనేది కనిపెట్టి వివరాలు బయటకు రావచ్చనేది గుప్పుమంటోంది.

## రేపు నృసింహా జయంతికి ఏర్పాట్లు

**తిరుమల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో ఈనెల 30న నృసింహా జయంతి, తరిగొండ వెంగమాంబ జయంతిని వైభవంగా నిర్వహించనున్నారు. నృసింహా జయంతి ప్రతి ఏటా వైశాఖ మాసం స్వాతి నక్షత్రంలో ఉత్సవం చేపడతారు. యోగ నరసింహస్వామి మూలమూర్తికి ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం చేస్తారు. శ్రీవారి ఆలయ మొదటి ప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యం వైపున ఉన్న మండపంలో పడమరగా శ్రీ యోగ నరసింహ స్వామివారి ఉప ఆలయం ఉంది. యోగముద్రలో ఉన్న ఈ విగ్రహాన్ని శాస్త్ర ప్రకారం రూపొందించారు. స్వామివారికి నాలుగు చేతులుంటాయి. పైభాగంలో ఉన్న చేతులలో శంఖుచక్రాలు కనిపిస్తాయి. కింది రెండు చేతులు ధ్యాననిష్టను సూచిస్తాయి.



**వెంగమాంబ బృందావనంలో..**

ఈ సందర్భంగా తిరుమలలోని వెంగమాంబ బృందావనంలో పుష్పాంజలి సమర్పిస్తారు. ఆ రోజు సాయంత్రం 5.30 గంటలకు ఉభయనాంచారులతో కూడి మలయప్పస్వామి నారాయణగిరి ఉద్యానవనంలోని పద్మావతి పరిణయ మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ వెంగమాంబ జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రముఖ సంగీత విద్వాంసులు తరిగొండ వెంగమాంబ సంకీర్తనల గోష్ఠిగానం నిర్వహిస్తారు. నారాయణగిరి ఉద్యానవనాల్లో వెంగమాంబ జయంతి అనంతరం ఉభయనాంచారులతో కలిసి మలయప్పస్వామి రిగి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకుంటారు.



తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్‌లో భక్తులతో మాట్లాడుతున్న ఇఒ రవిచంద్ర

## అన్నప్రసాదాల నాణ్యతపై ఇఒ ఆరా

**తిరుమల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తరహాలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదాలను మంగళవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. తోళ్లప్ప గార్డెన్‌లో శ్రీ వేంకటేశ్వర నిత్య అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలిస్తూ భక్తులతో నేరుగా మాట్లాడారు. నాణ్యత, సమయపాలన, సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, తాగునీరు, రాత్రి వరకు వితరణ సమయాలపై అధికారులనుండి వివరాలు సేకరించారు. అనంతరం అన్నప్రసాద భవనంలోని స్టోర్‌రూమ్, కోల్డ్ స్టోరేజ్, వంటగది, పరిశుభ్రతను పరిశీలించి కూరగాయలు, ఆకుకూరల నిల్వలపై సమీక్షి ంచారు. ఉపయోగంలో లేని ఫర్నిచర్, పనికిరాని యంత్రాలు, ఇనుము వ్యర్థాలను త్వరితగతిన తరలించాలని నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సిబ్బందికి జీతభత్యాలు సకాలంలో అందుతున్నాయా, ఎలాంటి కోతలు ఉన్నాయా అనే అంశాలపై ఇఒ రవిచంద్ర విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్‌ఒ కే.వి. మురళీకృష్ణ, అన్నప్రసాద కేంద్రం అధికారి విజయభాస్కర్ , సూపరింటెండెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఆశీసులు అందిస్తున్న అర్చకులు

## పద్మావతి అమ్మవారి సేవలో ఉప రాష్ట్రపతి

**తిరుపతి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ మంగళవారం మధ్యాహ్నం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు అర్చకులు ఇస్తికాపాల్ స్వాగతం పలికారు. ఆయన ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్ రెడ్డి, జెఇఒ వి వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,,ఆలయ డిప్యూటీ ఇఒహరీంద్రనాథ్ ఉన్నారు.

## పెరిగిన ఇంధన ధరలతో విమానాలను నడపడం కష్టం

**విజయవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** పెరిగిన ఇంధన ధరలతో ఫ్లైట్స్ నడపడం కష్టంగా మారిందంటూ విమానయాన సంస్థలు ప్రభుత్వానికి మూకుమ్మడిగా మొర పెట్టుకున్నాయి. ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా పూర్తిగా మూసివేయడం తప్ప మరో మార్గం లేదని పేర్కొన్నాయి. ఈ మేరకు ఎయిరిండియా, ఇండిగో, స్పైస్‌జెట్ సంస్థలతో ఏర్పాటైన ది ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్స్ (ఎఫ్ఐఏ) పౌర విమానయాన శాఖ కార్యదర్శికి మంగళవారం లేఖ రాసింది. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఉపశమన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ కోరింది. విమానాల నిర్వహణలో 40 శాతం వాటా ఇంధనానిదే కావడం, ఇటీవల ఏటీఎఫ్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో విమాన సంస్థలు ఈ లేఖ రాశాయి. జెట్ ఫ్యూయల్ ధరలు ఆకాశాన్ని తాకిన నేపథ్యంలో దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపడం కష్టమవుతోందని ఎఫ్ఐఏ తన లేఖలో పేర్కొంది. ఇప్పటికే విమాన సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని గుర్తు చేసింది. ఈ సమయంలో ప్రభుత్వ మద్దతు అందకపోతే విమాన సేవల మూసివేత శరణ్యమని పేర్కొంది. ప్రభుత్వ మద్దతులో భాగంగా ఏటీఎఫ్ ధరలను స్థిరీకరించాలని విమాన సంస్థలు కోరుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగినప్పుడు, విమాన ఇంధనం ధరలు విపరీతంగా పెరిగిపోకుండా చూడటానికి గతంలో మాదిరి క్రాక్ బ్యాండ్‌ను ఏర్పాటు చేయాలని విమానయాన సంస్థలు కోరుతున్నాయి.

29-4pg4.qxd:29-4pg4.qxd 1/1/02 7:24 AM Page 1



వార్త

ఇంద్రియ పరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగతెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.

న- రమణ మహర్షి

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

మానవ జాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమే కానీ త్రికరణశుద్ధి లేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలు దేశంలో ఎన్నో కోట్ల కుటుంబాలను ఛిద్రం చేస్తున్నాయి. ఎంతో మంది మంచానికి పరిమితమై కృంగికృశించిపోతున్నారు. లక్షల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియంది కాదు. చట్టాలుచేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం లేదు. మరో కోణంలో ఆలోచిస్తే ప్రోత్సహిస్తున్నారని కూడా చెప్పొచ్చు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. కానీ అందరిని ఎళ్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసినవారు, వేధించిన వారు గతంలో ఎందరో చక్రవర్తులు, రాజులు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ప్రజా అవసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని వారి ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులు ఎందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తం అవుతున్నది. మద్యం సరే సారాను నిషేధించారు. ఏమాత్రం అమలువుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గుడంబా, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ అక్రమ సారా ధాటిని తట్టుకోలేక నిరోధించలేక ఏకంగా చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో కానీ, మద్యనిషేధం అమలు కాని దేశంలోని అనేక రాష్ట్రాల్లో అమ్ముడవుతున్న మద్యంలో అధిక శాతం ఈ చీప్ లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి లక్షలాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డుప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వేలాది మంది పట్టుబడుతున్నారు. జరిమానా చెల్లించి తిరిగి అదే పంథాలో వాహనాలు నడుపుతున్నారు. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడినవారిలో అధిక శాతం మద్యంమత్తులో ఉన్నవారేననేది పోలీసు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఒకనాడు వందల కోట్లలో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్ల రూపాయలకు చేరుకున్నది. యేడాది యేడాదికి పెంచుకుంటూనే పోతున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇలా మద్యాన్ని పాలకులే ఆదాయం కోసం పెంచిపోషిస్తుంటే ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. కానీ అవేమీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు, ఒకటేమిటి రకరకాల వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నిటి కంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింపచేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. పొగతాగేవారే కాదు, వారు తాగి వదిలిన పొగను పీల్చే చుట్టుపక్కల ఉన్నవారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నూటముప్ఫైకోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారనే అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగతాగడం ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో నాలుగు వేల ఎనిమిదివందలకుపైగా విషవాయువులు ఉన్నాయని అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. పొగాను నిషేధించేందుకు గత రెండు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధించి ఉత్తర్వులను కూడా జారీ చేశారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. ఆ చట్టంలో కూడాఎన్నో లొసుగులు ఉన్నాయి. మరొకపక్క ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్నమాట కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిపుత్రులకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. పొగాకును నిషేధిస్తే ఆ సాగుపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న వందలాది కుటుంబాలు లక్షలాది మందికూలీలుబజారున పడతారు. జీవనోపాధి కోల్పోతారు. యేటా దాదాపు నలభై వేలకోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. ఈ కుటుంబాలను వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఆ బాధ్యతను పాలకులు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. అందుకే అది ఆచరణకు నోచుకోలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ ఆచరణ సాధ్యం కానీ, అమలు చేయలేని చట్టాలు చేస్తే పాలకులు నవ్వులపాలు అవుతారు.

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమే కాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.



వి. జాన్సన్

## ప్రజావాక్కు

### పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రస్తుత కాలంలో పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతోంది. అడవులు తగ్గిపోవడం, చెట్ల నరికివేత కారణంగా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది. దీని వల్ల వర్షపాతం అస్థిరంగామారుతోంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటిని కాపాడటం కూడా ప్రతి పౌరుడి బాధ్యత. చిన్నస్థాయిలో అయినా మనం చేసే ప్రయత్నం భవిష్యత్తులో పెద్ద మార్పుకు దారి తీస్తుంది. మన చుట్టూ పచ్చదనం పెంచడం ద్వారా మనమే కాకుండా రాబోయే తరాలుపెరుగుతున్న కాలుష్యం నుంచి బయట పడతారు. వారికి ఆరోగ్యకరమైన, సురక్షి తమైన వాతా వరణాన్ని అందించగలుగుతాం.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఉద్యోగుల కష్టాలు తీర్చండి

ఒక పే కమిషన్ నియమించడానికి 10ఏళ్ళు. చాలా ఓర్పుగా వేచి ఉన్న సార్ ఉద్యోగుల జీవితాల వెలుగులు కోసం ఆశించిన సంవత్సరం వచ్చినా మళ్ళీ దాని మార్పులు చేర్పులు అర్హతలు అదాయాలు ఖర్చులు అంటూ ఇంకో రమారమి రెండు సంవత్సరాలు కాలం గడిపేసి ఇలోగా ప్రభత్వాలు మారయో కమిషన్‌కు మళ్ళీ కాలయాపన.. ఇది పరిస్థితిఉద్యోగుల కష్టాలు. అదే ఎమ్ఎల్ఏల, ఎమ్పీల జీతాల పెంపు క్షణాలలో జరిగిపోతాయి. రోజులతో కూడా పనిలేదు. వడ్డించేవాడు మనవాడైతే.. సామెత. ఉద్యోగుల జీతాలకు ఎలక్షన్స్ పెట్టేయండి సరిపోతుంది. నిరాశకు మాత్రం రెడీగా ఉంటే మంచిదేమో. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగుల కష్టాలు పెరుగుతూనే ఉన్నాయి. పెండింగ్‌లోనే ఉంటున్నాయి.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### నీ జీవితం నీదే

నేటి కాలంలో ఎవరి జీవితం వారిదే....నీకు నువ్వే జీవితం పట్ల పోరాడాలి, భరించాలి, సాధించాలి. విపత్కర పరిస్థితుల్లో అండగా ఉండాల్సిన అన్నదమ్ములు, తోటి బంధువులు ఆమడ దూరంలో వెళ్తున్నారు. దగ్గరికి వెళ్తే మనకు ఏమైనా డబ్బులు అవుతాయేమో అనే సందిగ్ధంలో ఉన్న సమాజం. కాబట్టి మనకు మనమే ధైర్యంగా ఉండి జీవితాన్ని ముందుకు సాగేలా మలచుకోవాలి.

### సత్వర చర్యలు అవసరం

ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వం విస్తృత పరిచే బృహత్కార్యాల్లో నూతన భవనాలకోసం భూమి సరిపడా లేనప్పుడు వ్యక్తుల నుండి కొన్ని, నియమాలు, షరతుల ప్రకారం భూమిని కొనుగోలు చేస్తారు. ఆవిధంగా ప్రభుత్వానికి తదుపరి పరిపాలన వేగంగా జరిగేందుకు ఆస్కారం, అవకాశం ఒక శుభ సూచకం. ఏపిలో పారిశ్రామిక సెజ్‌ల నిర్మాణానికి మొదటిసారి భూసేకరణ జరిగిన కొన్ని గ్రామాల వ్యక్తులు 20 ఏళ్లకు పైబడి ఏర్పడిన కాలుష్యంకారణంగా వందలు మరణించారు. పర్యావరణ సమతుల్యం ఒక పెద్ద సమస్య కావున నూతన వాతావరణ ప్రభావాన్ని నివారణ చర్యల ద్వారా సాధ్యమైన స్థాయిలో తగ్గించే అవకాశం ఉంది. అప్పుడు గ్రామ ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సంప్రదించి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవడం అవసరం.

- బొల్లోజు మేఘానాదం, విశాఖపట్నం

### ప్లస్ టు అవసరం

ఈ మధ్య తెలంగాణ రాష్ట్ర నూతన విద్య విధానంలో ప్లస్ టు ఇంటర్మీడియట్ తప్పకుండా ఉండాలి. గురుకుల జూని యర్ లెక్చరర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. గురుకుల లెక్చరర్‌లకు కుడా గెజిటెడ్ హోదా తప్పకుండా కలిపించాలి. గురుకుల జూనియర్ కళాశాలలో సామాజిక శాస్త్రాలు అయినా ఆర్ట్స్ గ్రూపులు, ఎకనామిక్స్, సివిక్స్, హిస్టరీ, కామర్స్ సబ్జెక్టులు వచ్చే విద్య సంవత్సరం 2026-2027 జూన్ నెల నుండి ప్రారంభం చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### క్రీడా వేదికను ఏర్పాటు చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలఅభివృద్ధికి చేపడుతున్న సమగ్ర చర్యలు రాష్ట్రయువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. గ్రామస్థాయి నుంచే క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యం తో 90కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయించింది. ఈనిధులతో మైదానాలు, వ్యాయామశాలలు అంతర్గత క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపట్టడమే కాకుండా, ఇప్పటికే ఉన్న వసతులను ఆధునికీకరిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక సమగ్ర క్రీడా వేదిక ఉండాలనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా సామగ్రి అందజేత, శిక్షణా కార్యక్రమాల ద్వారా దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో వ్యాయామాన్ని తప్పనిసరి చేస్తూ శారీరక దృఢత్వంపై ప్రత్యేక దృష్టి సారించారు.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# మెరుగైన ప్రణాళికలకు జనగణనే ఆధారం

**సమాజంలోని ప్రతివర్గం ఈప్రక్రియలో భాగస్వాములై, సరైన సమా చారాన్ని అందించినప్పుడే దేశాభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరుతాయి. వనరుల కేటాయింపులో హేతుబద్ధత రావాలన్నా, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో మెరుగైన ప్రణాళికలు రూపొందించాలన్నా ఈ గణాంకాలే ప్రాణాధారం. 2027 జనగణన కేవలం సంఖ్యల గణనకాదు, అది భారతదేశ భవిష్యత్ ప్రగతికి వేస్తున్న ఒక శాస్త్రీయ పునాది. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, ఈ డిజిటల్ యజ్ఞంలో పాలుపంచుకోవడం ద్వారా దేశా భివృద్ధికి తోడ్పడాలి. అప్పుడే మనం కలలు గనే 'వికసిత్ భారత్' సాకారం అవుతుంది.**

రామ కిష్టయ్య సంగన భట్ల

భారతదేశ పరిపాలనా ముఖచిత్రంలో జనగణన అనేది కేవలం అంకెల సమాహారం కాదు, అది ఒక దేశపు గతాన్ని విశ్లేషిస్తూ, వర్తమానాన్ని అంచనా వేస్తూ, భవిష్యత్తును నిర్మించే అత్యంత శక్తిమంతమైన శాస్త్రీయఆయుధం. ఒక దేశ ఆర్థిక పురోగతికి, సామాజిక న్యాయానికి, వనరుల సమతుల్య పంపిణీకి పునాదిగా నిలిచే ఈ ప్రక్రియ, మారుతున్న కాలంతో పాటు సాంకేతిక పరిమళాన్ని అద్దుకుంటూ సరికొత్త రూపును సంతరించుకుంటోంది. 1872లో ప్రయోగాత్మక పునాదులతో మొదలై, 1881 నుండి నేటి వరకు అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ వస్తున్న ఈ దశాబ్దాల సంప్రదాయం, కోవిడ్19 మహమ్మారి సృష్టించిన అనూహ్యవిరామం తర్వాత 2027లో సరికొత్త డిజిటల్ అధ్యాయాన్ని ప్రారంభించబోతోంది. ఈ నేపథ్యంలో, 2027జనగణన అనేది భారత ప్రజాస్వామ్యవ్యవస్థలో ఒక విప్లవాత్మక మలుపుగా, దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలవనుంది. భారతదేశంలో జనగణన చరిత్రను అవలోకనం చేస్తే, బ్రిటీష్ పాలనా కాలంలో లార్డ్ మేయో హయాంలో 1872లో తొలి ప్రయత్నం జరగ్గా, డబ్ల్యూ.డబ్ల్యూ. హంటర్ నేతృత్వంలో 1881లో మొదటి సమగ్ర గణన నిర్వహించబడింది. నాటి నుండి నేటి వరకు యుద్ధాలు, కరవులు సంభవించినా ఆగని ఈ ప్రక్రియ, 2021లో మాత్రం కరోనా సెకండ్ వేవ్ తీవ్రత కారణంగా వాయిదా పడక తప్పలేదు. దాదాపు 150ఏళ్ల చరిత్రలో ఇలాంటి విరామం రావడం ఇదే తొలిసారి. అయితే, ఈ ఆలస్యం దేశ ప్రణాళికా రచనపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికీ 2011 గణాంకాలపైనే ఆధారపడి సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఈ సుమారు 15 ఏళ్ల అంతరంలో దేశ జనాభా నిర్మాణం, పట్టణీకరణ వేగం, అక్షరాస్యత నమూనాలు సమూలంగా మారిపోయాయి. అందువల్ల, 2027లో జరగబోయే గణన ఆ పాత వివరాలకు, నేటి వాస్తవాలకు మధ్య ఉన్న భారీ అంతరాన్ని పూరించే వారధిగా మారుతుంది. ఈసారి జరగనున్న గణనలో అత్యంత వినూత్నమైన, ప్రతిష్ఠాత్మకమైన అంశం స్వీయ గణన డిజిటల్ ఇండియా సఫలీకృతమవుతున్న తరుణంలో, పౌరులు తమ వివరాలను తామే నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం ఒక గొప్ప ప్రజాస్వామ్య సంస్కరణ. గతంలో ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించేవారు. దీనివల్ల భాషా సమస్యలు, సమాచార సేకరణలో పొరపాట్లు, సమయభావంవంటి ఇబ్బందులు ఉండేవి. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విప్లవం పుణ్యమా అని, ప్రభుత్వం కేటాయించిన పోర్టల్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల విద్య, వృత్తి, ఆదాయం, నివాస స్థితిగతులను పారదర్శకంగా నమోదు చేయవచ్చు. ఈ స్వీయ నమోదు ప్రక్రియను పూర్తి చేసి, పొందిన ప్రత్యేక ఐడీని భద్రపరుచుకోవడం ద్వారా, తర్వాత వచ్చే క్షేత్రస్థాయి సిబ్బందికి కేవలం ఆ సంఖ్యను చూపిస్తే సరిపోతుంది. ఇది దేశవ్యాప్తంగా లక్షలాది గంటల శ్రమను, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఆదా చేయడమే కాకుండా, డేటా సేకరణలో ఖచ్చితత్వాన్ని గణనీయంగా పెంచుతుంది. గణాంకపరంగా చూస్తే, 2011లో భారత జనాభా 121.08 కోట్లుగా ఉండగా, ప్రస్తుత అంచనాల ప్రకారం అది 140 కోట్లు దాటి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించింది. 2011లో అక్షరాస్యత 74.04శాతంఉండగా, నేడు అది 80శాతానికి పైగా చేరుకున్నట్లు ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా స్త్రీ, పురుష నిష్పత్తిలో వస్తున్న మార్పులు, గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలకు జరుగుతున్న భారీ వలసలు, పెరుగుతున్న మధ్యతరగతి జనాభా వంటి అంశాలు 2027 గణన



ద్వారా స్పష్టమవుతాయి. ఈ డేటా లేకపోవడం వల్ల నేడు రేషన్ కార్డుల కేటాయింపు, గృహనిర్మాణ పథకాలు, నియోజక వర్గాల పునర్విభజన వంటి కీలక అంశాల్లో కొంత అనిశ్చితి నెలకొంది. 2027 గణాంకాలు వెలువడిన వెంటనే, 2029 తర్వాత జరగబోయే పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్వి భజనకు ఇది ప్రాతిపదికగా మారుతుంది. తద్వారా రాజకీయ ప్రాతినిధ్యంలో సమతుల్యత ఏర్పడుతుంది. సాంకేతిక తతో కూడిన ఈ ప్రయాణంలో సవాళ్లు కూడా అదే స్థాయి లో ఉన్నాయి. భారతదేశం లాంటి భిన్నత్వంతో కూడిన దేశంలో డిజిటల్ విభజన ఒక ప్రధాన సమస్య. పట్టణాల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం అధికంగా ఉన్నప్పటికీ, మారుమూల గిరిజన ప్రాంతాల్లో, వెనుకబడిన గ్రామాల్లో ఇంటర్నెట్ లభ్యత, సాంకేతిక అవగాహన తక్కువ. వృద్ధులు, చదువు కోని వారు స్వీయ గణనలో పాల్గొనడం కష్టతరం కావచ్చు. ఇక్కడే ఎన్యూమరేటర్ల పాత్ర కీలకం కానుంది. స్వీయగణన అనేది సంప్రదాయ పద్ధతిని పూర్తిగా తొలగించదు, కానీ దానిని సులభతరం చేస్తుంది. ఎవరైతే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేరో, వారి వద్దకు సిబ్బంది నేరుగా వెళ్లి వివరాలు సేకరిస్తారు. అలాగే, సేకరించిన డేటా భద్రత గోప్యత విషయంలో ప్రజల్లోఉన్న ఆందోళనలను ప్రభుత్వం పటిష్టమైన సైబర్ భద్రతా చర్యల ద్వారా తొలగించాల్సి ఉంటుంది. మరోవైపు, వర్తమాన రాజకీయ సామాజిక కోణంలో కులగణన డిమాండ్ ఈసారి జనగణనకు మరింత ప్రాధాన్య తను తెచ్చిపెట్టింది. దేశంలోని ఓబీసీలు, ఇతర సామాజికవర్గాల వాస్తవ సంఖ్యను తెలుసుకోవడం ద్వారానే జనాభా ప్రాతిపదికన వాటా సాధ్యమని ఒక వర్గం వాదిస్తోంది. స్వతంత్ర భారత చరిత్రలో 1951 నుండి ఇప్పటివరకు కేవలం ఎస్సీ, ఎస్టీల గణాంకాలను మాత్రమే సేకరిస్తున్నారు. ఈసారి కులగణనను కూడా చేర్చాలన్న డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం దేశ సామాజిక గమనాన్ని మార్చివేస్తుంది. వనరుల పంపిణీలో అర్హులైన వారికి ప్రాధాన్యత దక్కాలంటే ఖచ్చితమైన కుల ఆర్థిక గణాంకాలు అవసరమని విశ్లేషకులు భావిస్తున్నారు. జనగణన అనేది కేవలం ప్రభుత్వానికి సంబంధించిన విషయం కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత. మనం ఇచ్చే ప్రతి చిన్న సమాచారం ఒక పెద్ద జాతీయ విధానానికి రూపకల్పన చేస్తుంది. 2027 జనగణన ద్వారా లభించే డేటా, భారతదేశం 2047నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యానికి ఇంధనంగా పనిచేస్తుంది. పౌరులు తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునేందుకుప్రభుత్వం రూపొందించిన ప్రక్రియ అత్యంత సరళంగా, పారదర్శకంగా ఉంది. ఈ ప్రక్రియ అంతటితో ముగిసిపోదు. ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో మీ ఇంటికి వచ్చినప్పుడు, మీరు ఆన్‌లైన్‌లో పొందిన ఎస్ఈ ఐడీని వారికి చూపించాలి. వారు తమ వద్ద ఉన్నడిజిటల్ పరికరాల్లో ఆ ఐడీని నమోదు చేయగానే మీరు ఇచ్చిన వివరాలు కనిపిస్తాయి. మీరు తెలిపిన సమాచారం, వారు ప్రత్యక్షంగా గమనించిన అంశాలు సరిపోలితే ప్రక్రియ ముగుస్తుం ది. ఒకవేళ ఏవైనా పొరపాట్లు ఉన్నా లేదా డేటా మ్యాచ్ కాకపోయినా, వారు తిరిగి కొత్తగా వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుంది. ఈ ద్విముఖ ధృవీకరణ పద్ధతి వల్ల సమాచారంలో తప్పులుదొర్లే అవకాశం ఉండదు. స్వీయ గణనద్వారా పారదర్శకతను పెంచుతూ, సాంకేతికతను జోడిస్తూ నిర్వహిస్తున్న ఈ మహాక్రతువు, భారతపరిపాలనా వ్యవస్థలో ఒక నూతన శకాన్ని ఆవిష్కరిస్తుంది. సమాజంలోని ప్రతివర్గం ఈప్రక్రియలో భాగస్వాములై, సరైన సమాచారాన్ని అందించినప్పుడే దేశాభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయివరకు చేరుతాయి. వనరుల కేటాయింపులో హేతుబద్ధత రావాలన్నా, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో మెరుగైన ప్రణాళికలు రూపొందించాలన్నా ఈ గణాంకాలే ప్రాణాధారం. 2027జనగణన కేవలం సంఖ్యల గణనకాదు, అది భారతదేశ భవిష్యత్ ప్రగతికి వేస్తున్న ఒకశాస్త్రీయ పునాది. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, ఈ డిజిటల్ యజ్ఞంలో పాలుపంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలి. అప్పుడే మనం కలలుగనే 'వికసిత్ భారత్' సాకారం అవుతుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ప్రక్రియ, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని పౌరుడిని నేరుగా భాగస్వామిని చేయడం ఒక గొప్పప్రజాస్వామ్య విజ యం. ఈచారిత్రాత్మక మార్పుకు సాక్ష్యంగా నిలవడమే కాకుం డా, సకల సమాచారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రగతి పథంలో పయనించాల్సిన

# సూపర్ ఎల్‌నినోతో దహిస్తున్న దక్షిణ భారతం

టి. శ్రీనివాస్

ప్రపంచ వాతావరణ వ్యవస్థలో జరుగుతున్న మార్పులు ఇప్పుడు కేవలం శాస్త్రీయ చర్చల స్థాయిలో మాత్రమే కాకుండా సాధారణ ప్రజల జీవితాల్లో కూడా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా సూపర్ ఎల్‌నినో అనే వాతావరణ పరిస్థితి ఈసారి దక్షిణ భారతదేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత సాధారణ స్థాయిని దాటి, ప్రజల దైనందిన జీవితా న్ని కష్టతరం చేస్తోంది. ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగ డం, వర్షపాతం తగ్గిపోవడం, గాలిలో తేమ శాతం తగ్గడం వంటి పరిణామాలు ఒకేసారి కనిపిస్తున్నాయి. ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో నీటి ఉపరితల ఉష్ణోగ్ర తలు సాధారణ స్థాయికి మించి పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ అసమతుల్యత. ఇది ప్రపంచవ్యాప్తంగా వర్ష పాతం నమూనాలను ప్రభావితం చేస్తుంది. భారత్ వంటి వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఇది సాధారణంగా వర్షాభావ పరిస్థితులకు దారితీస్తుంది. ఈసారి 'సూపర్ ఎల్‌నినో'గా పిలవబడుతున్న స్థితి మరింత తీవ్రమైనదిగా భావిస్తున్నారు. సాధారణ ఎల్‌నినో కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు, దీర్ఘకాలిక ఎండలు, తక్కువ వర్షాలు ఈ పరిస్థితి ప్రత్యేక లక్షణాలు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. అనేక జిల్లాల్లో 43నుండి 46డిగ్రీలసెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మధ్యాహ్న సమయంలో బయటకు రావడం ప్రమాదకరంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రతరం అవుతోంది. భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోవడం వల్ల బోర్లు ఎండిపోతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో కూడా వేడిగాలులు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. హీట్ స్ట్రోక్ కేసులు పెరుగుతుండటం ఆసుపత్రులపై అదనపు ఒత్తిడిని సృష్టిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, బయట పనిచేసే కార్మికులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. ఈ పరిస్థితి అత్యంత తీవ్రంగా ప్రభావితం చేస్తున్న రంగం వ్యవసాయం. ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే వర్షాలు ఆలస్యమవడం లేదా అసమానంగా పడటం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంటలకు అవసరమైన నీరు సరిపడకపోవడంతో వరి, పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటలసాగు కష్టతరంగా మారుతోంది. కొన్నిప్రాంతాల్లో విత్తనాలు మొలక దశలోనే ఎండిపోతున్నాయి. మరికొన్నిచోట్ల పూతరాకపోవడం లేదాపూత రాలిపోవడం వల్ల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పంటల వృద్ధి మందగించడం కూడా గమనించవచ్చు. భూగర్భజలాలు తగ్గిపోవడం రైతులకు మరింత భారంగా మారింది. బోర్లపై ఆధారపడిన వ్యవసాయం ఖర్చును పెంచుతోంది. డీజిల్ మోటార్ల వినియోగం పెరగడంతో ఉత్పత్తివ్యయం అధికమవుతోంది. ఇదే సమయంలో పశుసంపద కూడా తీవ్రంగా ప్రభావితమవుతోంది. తగినంత నీరు, మేత అందక పాల ఉత్పత్తి తగ్గుతోంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై మరింత ఒత్తిడిని కలిగిస్తోంది. ప్రస్తుతపరిస్థితులు కొనసాగితే పంట దిగుబడిపై గణనీయమైన ప్రభావం పడే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వరి ఉత్పత్తి తగ్గితే ఆహార భద్రతపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. పత్తి, కందులు వంటి వాణిజ్య పంటలు కూడా నష్టపోవచ్చు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రైతులు పంటలను తిరిగి విత్తాల్సిన పరిస్థితి రావడం వారి ఆర్థిక భారాన్ని పెంచుతోంది. పెట్టుబడి ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గితే రైతులు అప్పుల ఊబిలో పడే ప్రమాదం మరింత పెరుగుతుంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు తక్షణ, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నీటి సంరక్షణ కార్యక్రమాలు బలోపేతం చేయడం, సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహించడం, వాతావరణ ఆధారిత పంట ప్రణాళికలు అమలుచేయడం వంటి చర్యలుఅత్యంత కీలకం. రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం అందించడం, పంటల బీమా సదుపాయాలను సులభతరం చేయడం కూడా అవసరం. నీటి కొరత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం తక్షణ అవసరంగా మారింది.

# ఏఐ విజృంభిస్తున్న వేళ.. ఉద్యోగాల దిశ ఎటు?

తరిగోపుల నారాయణస్వామి

ప్రపంచం ఒక గొప్ప మార్పు దశలో నిలిచింది. ఒకప్పుడు యంత్రాలు మనిషి శారీరక శ్రమను తగ్గించాయి. నేడు కృత్రిమ మేధస్సు, అనగా ఏఐ, మనిషి మేధో శక్తిని కూడా ప్రభావితం చేసే స్థాయికి ఎదిగింది. కంప్యూటర్ ముందు గంటల తరబడి చేసే అనేక పనులను కొన్ని క్షణాల్లో పూర్తి చేయగల సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక పేరొందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉద్యోగులను తగ్గిస్తున్నాయి. వేలాది మంది ఉద్యోగాలు కోల్పోతున్న వార్తలు యువతలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇక భవిష్యత్తులో ఉద్యోగాలు ఉంటాయా? అనే సందేహం విద్యార్థి నుంచి ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరి మనసులో మొదలవుతోంది. అయితే చరిత్రను పరిశీలిస్తే ప్రతి సాంకేతిక విప్లవం తొలుత భయాన్ని కలిగించినా, చివరికి కొత్త అవకాశాలకు దారి తీసినదే. ఆవిరి యంత్రం వచ్చినప్పుడు చేతిపనులు అంతరించిపోతాయని భావించారు. కంప్యూటర్లు వచ్చినప్పుడు కార్యాలయ ఉద్యోగాలు పోతాయని అనుకున్నారు. కానీ ప్రతి మార్పు కొత్త నైపుణ్యాలకు, కొత్త రంగాలకు, కొత్త ఉపాధి మార్గాలకు ద్వారాలు తెరిచింది. ఇదే సత్యం ఏఐ విషయంలోనూ వర్తిస్తుంది. కాబట్టి యువత భయపడాల్సిన అవసరం లేదు. మార్పును అర్థం చేసుకుని దానికి తగ్గట్టు సిద్ధంకావాలి. ఏ సాంకేతికత వచ్చినప్పటికీ కొన్ని రంగాలు ఎప్పటికీ మానవ ఆధారంగానే ఉంటాయి. ఆరోగ్య రంగం అందులో ప్రధానం. వైద్యులు, నర్సులు, ఫిజియోథెరపిస్టులు, మానసిక ఆరోగ్య నిపుణులు, అత్యవసర సేవల సిబ్బంది వంటి వృత్తులు ఎప్పటికీ అవసరమే. యంత్రం పరీక్షా ఫలితాలు చెప్పగలదు కానీ రోగి బాధను అర్థం చేసుకుని ధైర్యం చెప్పేది మనిషే. అందువల్ల ఆరోగ్య రంగంలో అవకాశాలు ఎప్పటికీ నిలకడగాఉంటాయి. విద్యా రంగం కూడా మానవ స్పర్శను కోల్పోదు. ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యాంశాన్ని బోధించేవాడు కాదు, విద్యార్థిలో ఆత్మవిశ్వాసం నింపేవాడు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేవాడు. ఏఐ పాఠాలు చెప్పగలదు కానీ విలువలు నేర్పలేదు. గురువు చూపే మార్గదర్శకత్వం, ప్రేరణ, సహానం యంత్రం ద్వారా భర్తీ కావు. అందుకే మంచి ఉపాధ్యాయులకు భవిష్యత్తులో మరింత గౌరవం, మరింత డిమాండ్ ఉంటుంది. వ్యవసాయం ఆహార రంగం ఎప్పటికీ జీవనాధారం. అన్నంలేకుండా ఏ సమాజమూ నిలబడదు. ఆధునిక వ్యవసాయపద్ధతులు, ఆర్గానిక్ ఫార్మింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజ్, మార్కెటింగ్, వ్యవసాయ సలహా సేవలు వంటి రంగాల్లో విస్తారమైన అవకాశాలున్నాయి. గ్రామీణ యువత వ్యవసాయాన్ని సాంకేతికతతో మేళవిస్తే స్వయం ఉపాధి సాధించవచ్చు. నిర్మాణ రంగం, మౌలిక వసతుల రంగం కూడా ఎప్పటికీ కొనసాగుతాయి. ఇండ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్





వ్యవస్థలు, నీటి ప్రాజెక్టులు, పట్టణాభివృద్ధి పనులు నిరంతరం అవసరం. సివిల్ ఇంజినీర్లు, ఎలక్ట్రికల్ నిపుణులు, మెకానికల్ సిబ్బంది, టెక్నీషియన్లకు ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. సేవారంగం మరో ముఖ్యమైన ఉపాధి ఆధారం. బ్యాంకింగ్, హోటళ్లు, పర్యాటకం, రవాణా, కస్టమర్‌సపోర్ట్, లాజిస్టిక్స్ రంగాల్లో మానవ సంబంధాలు కీలకం. వినియోగదారుడి అవసరాన్ని అర్థం చేసుకోవడం, సమస్యను ఓర్పుతో పరిష్కరించడం, విశ్వాసాన్ని కలిగించడం వంటి అంశాలు మానవ నైపుణ్యాలే. అందువల్ల ఈరంగాల్లో ఉద్యోగాలు కొనసాగుతూనే ఉంటాయి. సృజనాత్మక రంగాలు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం పొందుతాయి. రచయితలు, జర్నలిస్టులు, కళాకారులు, సంగీతకారులు, డిజైనర్లు, సినీ రంగ నిపుణులు, ప్రకటన రంగ సృజనకర్తలు వంటి వారికి కొత్త అవకాశాలు ఏర్పడతాయి. యంత్రం సమాచారం సమకూర్చగలదు కానీ హృదయాన్ని తాకే సృజన మనిషి నుంచే పుడుతుంది. అదే సమయంలో ఏఐ పెరుగుతున్న కొద్దీ దానిని నిర్వహించే ఉద్యోగాలు కూడా పెరుగుతాయి. డేటా విశ్లేషకులు, సైబర్ భద్రత నిపుణులు, రోబోటిక్స్ ఇంజినీర్లు, ఏఐ ట్రైనర్లు, డిజిటల్ నైతికత నిపుణులు వంటి కొత్త వృత్తులు అభివృద్ధి చెందుతాయి. కాబట్టి సాంకేతికత ఉద్యోగాలను పూర్తిగా తొలగించదు. వాటి స్వరూపాన్ని మాత్రమే మార్చుతుంది. యువత ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. డిగ్రీ ఒక్కటే భవిష్యత్తుకుసరిపోదు. నేర్చుకోవాలనే తపన, కొత్త నైపుణ్యాలు సంపాదించే అలవాటు, కమ్యూనికేషన్ నైపుణ్యం, సమస్య పరిష్కార దృక్పథం, సృజనాత్మక ఆలోచన ఇవే రేపటి ప్రపంచంలో విజయానికి పునాది. ఒకే ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి, స్టార్టప్‌లు, డిజిటల్ సేవలు, ఫ్రీలాన్సింగ్, గ్రామీణ పరిశ్రమలు వంటి మార్గాలను పరిశీలించాలి. ప్రభుత్వాలు, విద్యాసంస్థలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. పాత సిలబస్‌తో కొత్త ప్రపంచానికి యువతను సిద్ధం చేయలేం. పరిశ్రమలకు అనుగుణమైన కోర్సులు, నైపుణ్య శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, ఉపాధి మార్గదర్శక కేంద్రాలు, గ్రామీణ యువతకు సాంకేతిక శిక్షణ వంటి కార్యక్రమాలు అత్యవసరం. విద్య ఉద్యోగానికి దారి చూపాలి గాని కేవలం సర్టిఫికెట్‌కే పరిమితం కాకూడదు. సమాజం మొత్తం కూడా ఉద్యోగాన్ని కేవలం జీతంతో కొలవకూడదు. ఉద్యోగం అంటే గౌరవం, కుటుంబ భరోసా, ఆత్మవిశ్వాసం, దేశఆర్థికాభి వృద్ధికిపునాది. కాబట్టి సాంకేతికత మనిషికి తోడ్పడాలిగాని మనిషిని పక్కన పెట్టకూడదు. మానవ సంక్షేమం ప్రధానలక్ష్యంగా ఉండాలి. ఏఐ యుగం వచ్చింది. కానీ మానవ విలువల యుగం ఎప్పటికీ ముగియదు. యంత్రం వేగంగా పని చేస్తుంది. మనిషి అర్థవంతంగా పనిచేస్తాడు. మార్పును స్వాగతించి, నైపుణ్యాన్ని ఆయుధంగా చేసుకుని ముందుకు సాగే యువతే రేపటి భారతదేశాన్ని నిర్మిస్తుంది. భవిష్యత్తు ఉద్యోగాలు అంతరించవు. అవి రూపం మార్చుకుంటాయి. ఆ రూపాన్ని గుర్తించి అందిపుచ్చుకోవడం మన చేతుల్లోనే

29-4Pg5.qxd:29-4Pg5.qxd 1/1/02 6:40 AM Page 1



# ఈశాన్య ప్రాంతం 'భారత్ అష్టలక్ష్మి'

- సిక్కిం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- 'యాక్ట్ ఈస్ట్' దాటి 'యాక్ట్ ఫాస్ట్'గా చేస్తున్నాం
- రాష్ట్ర ఆవిర్భావ 50వ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో ప్రధాని మోడీ
- రూ.4 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

**గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 28:** సిక్కిం, ఈశాన్య ప్రాంతం భారత దేశానికి ముఖ్య భాగాలే కాదని, అవి అష్టలక్ష్మి లాంటివి అని ప్రధానమంనరతి నరేంద్రమోడీ పేర్కొన్నారు. మంగళవారం పాల్జోర్ స్టేడి యంలో నిర్వహించిన సిక్కిం రాష్ట్ర ఆవిర్భావ 50వ వార్షికోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సిక్కింలో రూ. 4,000 కోట్లకు పైగా మొత్తం వ్యయంతో 30కి పైగా అభివృద్ధి ప్రాజెక్టు లను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాసభలో ప్రధాని ప్రసంగిస్తూ, ఈశాన్య ప్రాంతం భారతదేశపు 'అష్టలక్షి ్మ' అని, ఈ హిమాలయ రాష్ట్రం అందులో ఒక ముఖ్యమైన భాగమని ఆయన ఉద్ఘాటించారు. ఈశాన్య ప్రాంతంలో అభివృద్ధిని వేగవంతం చేయడానికి కేంద్రం 'యాక్ట్ ఈస్ట్' విధానాన్ని దాటి 'యాక్ట్ ఫాస్ట్' విధానానికి మారిందని ఆయన అన్నారు. సిక్కిం పర్యాటక సామర్థ్యాన్ని వెలికితీయడంలో అనుసంధానం పాత్రను ప్రధాని మోడీ నొక్కి చెప్పారు. నిర్మాణంలో ఉన్న సేవక్‌రాంగ్‌పో రైల్వే లైన్ గురించి ప్రస్తావిస్తూ, ఇది రాష్ట్రానికి మొదటిసారిగా రైలు అనుసంధానాన్ని తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు.



బాగ్డోగ్రాను గాంగ్‌టక్‌తో కలిపే ప్రతిపాదిత ఎక్స్‌ప్రెస్‌వే ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని వివరించారు. సిక్కిం దట్టమైన అటవీ విస్తీర్ణం, పక్షులు, సీతాకోకచిలుకల జాతుల వైవిధ్యం కారణంగా, దాని జీవవైవిధ్యం, సహజ ప్రకృతి దృశ్యాలు సందర్శకులను ఆకర్షిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో పర్యాటకం ఒక కీలకమైన జీవనోపాధి వనరుగా ఉందని పేర్కొన్నారు. సిక్కిం పూర్తి సేంద్రియ రాష్ట్రంగా ఉన్న స్థితిని ప్రధాని మోడీ ప్రముఖంగా ప్రస్తావిస్తూ, దానిని సుస్థిర వ్యవసాయానికి ఒక నమూనాగా అభివర్ణించారు. ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాల మద్దతుతో పెద్ద యాలకులు, అల్లం, పసుపు వంటి స్థానిక ఉత్పత్తులు విస్తృత మార్కెట్లకు చేరు తున్నాయని ఆయన అన్నారు. సమాజం నేతృత్వంలోని పర్యా వరణ కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు. పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి దిశగా నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిక్కిం పర్యాటకాన్ని, కనెక్టివిటీని ప్రధానమంత్రి ప్రశంసించారు. దేశ ప్రజలు కనీసం ఒక్కసారైనా సిక్కింను సందర్శించాలని ప్రధాని మోడీ కోరారు.

ఆ రాష్ట్రం ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉండటాన్ని ఆయన అభినందించారు,' అని ఆయన అన్నారు. అంతేకాకుండా, వందే భారత్ రైలు కనెక్టివిటీ త్వరలోనే సిక్కింకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు ప్రారంభించిన ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తాయని, ఉపాధిని కల్పిస్తాయని, జాతీయ వృద్ధి నెట్‌వర్క్‌లతో రాష్ట్ర అనుసంధానాన్ని బలోపేతం చేస్తాయని ప్రధానమంత్రి అన్నారు. 'వికసిత్ భారత్' విస్తృత దార్శనికతకు అనుగుణంగా అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి సమిష్టి కృషి చేయా లని ఆయన పిలుపునిచ్చారు.

**'ప్రధానమంత్రే మా ఆదర్శం'**

సిక్కిం రాష్ట్ర ఆవిర్భావ 50వ వార్షికోత్స వాల ముగింపు వేడుకల్లో ప్రదర్శన ఇచ్చిన కళాకారులు, తమ ప్రసంగంలో తమను గుర్తించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటన సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చిన బృందంలో భాగమైన 'మ్యూజిక్ ఇన్ మోషన్ డాన్స్ అకాడమీ' ఆర్ట్ డైరెక్టర్ ప్రవేశ్ తమాంగ్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి పేరు చెప్పి వారిని గుర్తించినందుకు ప్రధాని మోడీని ప్రశంసించారు. 'మా ప్రతిభను గుర్తించినందుకు ప్రధానమంత్రికి చాలా ధన్యవాదాలు. ఆయన ప్రసంగం విన్న తర్వాత మాలో చాలా ఉత్సాహం నిండింది. ఆయన ప్రసంగం యువతకు కూడా స్ఫూర్తినిస్తుంది. ప్రధానమంత్రి మా ఆదర్శం,' అని పేర్కొన్నారు.

## అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకున్న 34 ట్యాంకర్లు

### వాటిలో 14 భారత్ నౌకలు కూడా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** హార్మూజ్ జలసంధిలో ఇరాన్‌ను కట్టడి చేసేందుకు అమెరికా విధించిన నౌకా దిగ్బంధనం పూర్తిగా ఫలించడం లేదు. అమెరికా నౌకాదళ నిఘా ఉన్నప్పటికీ డజన్ల కొద్దీ ఆయిల్ ట్యాంకర్లు ఈ మార్గం గుండా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాయి. ఇటీవల ఇరాన్ నుంచి వస్తున్న దేశ్ గరిమ అనే భారత నౌక మార్గమధ్యంలో కాల్పులకు గురైనా సురక్షితంగా ముంబై తీరానికి చేరుకుంది. ఈ నౌక ఖతార్‌లోని రాస్ లఫాన్ నుంచి 97వేల టన్నుల ముడి చమురును తీసుకువచ్చింది. ఈనెల 13న అమెరికా దిగ్బంధనం ప్రారంభమైనప్పటి నుంచి



ఇప్పటివరకు 30కి పైగా ట్యాంకర్లు హార్మూజ్ జలసంధిని దాటినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇరాన్‌తో సంబంధం ఉన్న 34 ట్యాంకర్లు అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకున్నాయని ఇటీవల వార్తలు వెలువడ్డాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 14 భారత నౌకలు ఉన్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. దిగ్బంధనాన్ని తప్పించుకోవడానికి నౌకలు రెండు ప్రధాన మార్గాలను అనుసరిస్తున్నట్లు నిపుణులు చెపుతున్నారు. మొదటిది, ఇరాన్ తీరం వెంబడి ప్రయాణించి, పాకిస్థాన్ ప్రాదేశిక జలాల్లోకి ప్రవేశించి, ఆ తర్వాత అంతర్జాతీయ జలాల ద్వారా అరేబియా సముద్రంలోకి రావడం. రెండోది, ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు వరకు తీరం వెంబడి ప్రయాణించి, అక్కడి నుంచి నేరుగా అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించి భారత్ వైపు రావడం. అంతర్జాతీయ సముద్ర చట్టాల ప్రకారం, ఒక దేశ ప్రాదేశిక జలాల్లోకి మరో దేశ నౌకాదళం అనుమతి లేకుండా ప్రవేశించలేదు. ఇదే ఇరాన్ నౌకలకు కలిసొస్తున్న అంశం. అయితే, భారత నౌకలు పాకిస్థాన్ జలాలను ఉపయోగించడం అసంభవమని, అనవసరమైన రిస్క్ అని భారత నౌకాదళానికి చెందిన ఒక రిటైర్డ్ సీనియర్ అధికారి అభిప్రాయపడ్డారు. అమెరికా దిగ్బంధం ఇరాన్ ఓడరేవుల నుంచి వచ్చే నౌకలను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, భారత నౌకల వంటి తటస్థ నౌకలకు ప్రత్యక్ష ముప్పు పరిమితంగానే ఉంటుందని ఆయన తెలిపారు. భారత విదేశాంగ శాఖ దౌత్యపరమైన చర్చల ద్వారా నౌకల రాకపోకలకు మార్గం సుగమం చేస్తుందని, ఆ తర్వాత భారత నౌకాదళం గల్ఫ్ ఆఫ్ ఒమాన్‌లో ఆ నౌకలను కలుసుకుని సురక్షితంగా భారత తీరాలకు ఎస్కార్ట్ చేస్తుందని వివరించారు. ఈ పద్ధతిలో పాకిస్థాన్ జలాల్లోకి ప్రవేశించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మొత్తం మీద, అమెరికా నౌకాదళ శక్తికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయని, ప్రాదేశిక జలాలను ఉపయోగించుకుని ఇరాన్ నుంచి ముంబైకి చమురు రవాణా సాధ్యమవుతోందని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఉగ్రవాదులకు సాయంచేసేవారిపైనా చర్యలు

### ఎస్‌సిఒ రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్‌సింగ్

**బిష్కెక్, ఏప్రిల్ 28:** ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వెనుకాడకూడదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రక్షణమంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని అన్నారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి, ఉగ్రవాదులు ఎక్కడున్నా తప్పించుకోలేరని నిరూపించిందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచానికి ప్రధాన సమస్యగా మారిం దని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా కోరారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని వ్యాఖ్యానించారు.



ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ ముందుండాలని కోరారు. గత కొన్నేళ్లుగా జరుగుతున్న వరుస ఘర్షణల కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఇటీవలి యుద్ధాలను ఉద్దేశించి అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని అన్నారు.

ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి రక్షణమంత్రి మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

## న్యాయవాదిగా మారిన పెరరివలన్

**చెన్నై, ఏప్రిల్ 28:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషిగా జైలుశిక్ష అనుభవించిన ఎమ్‌జీ పెరరివలన్ ఇపుడు న్యాయవాదిగా మారారు. తమిళనాడుపుదుచ్చేరి బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా ఆయన తన పేరు నమోదు చేసుకున్నారు. నాడు రాజీవ్ గాంధీ హత్య కేసులో 31 ఏళ్లపాటు జైలు జీవితం గడిపిన పెరారివాళన్ 2022లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు విడుదలయ్యారు. ఆ తర్వాత బెంగళూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించారు. అక్కడ డిగ్రీ పూర్తి చేసి 2025లో ఆల్ ఇండియా బార్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. త్వరలో ఆయన మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయనున్నారు. ఈ సందర్భంగా పెరారివాళన్ మీడియాతో మాట్లాడుతూ సరైన న్యాయ సహాయం అందక జైళ్లల్లో మగ్గిపోతున్న వేలాది మంది ఖైదీల గొంతుకగా మారడమే తన లక్ష్యమని చెప్పారు. న్యాయం అందని నిరుపేద జీవిత ఖైదీల కోసం తాను పనిచేయాలనుకుంటున్నట్లు తెలిపారు. 1991 మే 21న తమిళనాడులోని శ్రీ పెరంబదూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై ఓ మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఆ బాంబు తయారీకి అవసరమైన రెండు బ్యాటరీలను నాటి 19 ఏళ్ల పెరారివాళన్ కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ కేసులో పెరారివాళన్‌కు 1998లో తొలుత ఉగ్రవాద వ్యతిరేక కోర్టు మరణశిక్ష విధించింది. 2014లో సుప్రీంకోర్టు దాన్ని జీవిత ఖైదుగా మార్చింది. ఆ తర్వాత తమిళనాడు గవర్నర్ క్షమాభిక్ష ప్రసాదించడంతో ఆయన్ను విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది.

## నిందితుడి హిట్‌లిస్ట్‌పై అన్ని కోణాల్లో దర్యాప్తు

### ఎఫ్‌బిఐ డైరెక్టర్ పేరు లేకపోవడంపైనా అనుమానాలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 28:** హిల్టన్ హోటల్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ లక్ష్యంగా కాల్పులు జరిపిన నిందితుడు ఒక హిట్‌లిస్ట్ తయారు చేసుకున్నాడు. ట్రంప్‌తో సహా ప్రభుత్వ పెద్దలు ఆ లిస్టులో ఉన్నారు. కానీ ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ పేరు మాత్రం ఆ లిస్టులో లేదు. 1052 పదాలతో షూటర్ అల్లెన్ ఓ డాక్యుమెంట్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ మెయిల్‌లో అతనో హిట్‌లిస్టు పేర్కొన్నాడు. అతని టార్గెట్‌లో కాష్ పటేల్ పేరు లేకపోవడం పట్ల చర్చ మొదలైంది. ముఖ్యమైన వ్యక్తుల్లో ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ ఒకరు. అతని పేరులేకుండా హిట్‌లిస్టు ఎలా తయారు చేశాడన్న దానిపై దర్యాప్తు అధికారులు ఆలోచనల్లో పడ్డారు. అన్ని కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఐడియాలజీ నుంచి ఆపరేషనల్ స్ట్రాటజీ కోణంలో విచారిస్తున్నారు. మతపరమైన కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఇక ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ ఓ హిందువు. కాష్ పటేల్ హిందువు కావడం వల్లే అతన్ని హిట్‌లిస్టు నుంచి తప్పించి ఉంటాడని భావిస్తున్నారు. పటేల్ మతవిశ్వాసం భిన్నమైంది కాబట్టి అతన్ని నిందితుడు వదిలేసి ఉంటాడని అంచనా వేస్తున్నారు. కేవలం ట్రంప్ మీద ఫోకస్ పెట్టడం వల్ల శాంతిభద్రత విభాగానికి చెందిన పటేల్‌ను విస్మరించి ఉంటాడని కొన్ని వర్గాలు భావిస్తున్నాయి. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను టార్గెట్ చేయాలన్న ఆలోచన తనకు లేదని అల్లెన్ పేర్కొన్న విషయాన్ని కొందరు గుర్తు చేశారు. అందుకే పటేల్ పేరును ఆ లిస్టు నుంచి తీసేసినట్లు అనుమానిస్తున్నారు. డిన్నర్ టైంలో దాడి జరిగినప్పుడు కాష్ పటేల్ కూడా అక్కడే ఉన్నారు. కాల్పుల శబ్దం వినబడగానే పటేల్ తన గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి టేబుల్ కింద దాక్కున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ నిందితుడు ఎందుకు దాడికి ప్రయత్నించాడన్న కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు రిపోర్టులో తెలిసింది.

## రక్షణరంగ వ్యయంలో ప్రపంచంలోనే ఐదోస్థానంలో భారత్ !

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ప్రపంచ దేశాల్లో రక్షణ రంగం పై అత్యధికంగా ఖర్చు చేస్తున్న దేశాల జాబితాలో భారత్ ఐదో స్థానంలో నిలిచింది. గడిచిన ఏడాది మన దేశం రక్షణ రంగంపై 92.1 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తే, అమెరికా, చైనా, రష్యా, జర్మనీ దేశాలు ఈ జాబితాలో భారత్ కంటే ముందు స్థానాల్లో ఉన్నాయి. ఈ మేరకు స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధక కేంద్రం ప్రస్తుత వివరాలతో నివేదికను విడుదల చేసింది.

## మూడు షరతులు అంగీకరిస్తే యుద్ధం ముగిస్తాం

### హార్మూజ్ జలసంధిని తెరుస్తాం: ఇరాన్

**టెహ్రాన్, ఏప్రిల్ 28:** అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించుకుని, యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇరాన్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అమెరికా ఫోకస్ ఎక్కువ ఉన్న హార్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, అందుకు తమ షరతులను అంగీకరించాలని అమెరికాకు ప్రతిపాదించింది. ఒమన్, పాకిస్థాన్ వంటి మధ్యవర్తుల ద్వారా టెహ్రాన్ తన ప్రణాళికను పంపింది. ఇరాన్ పెట్టిన షరతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి మధ్యవర్తిత్వ దేశాల ద్వారా అమెరికాకు మూడు షరతులతో కూడిన ప్రతిపాదనను పంపారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన నౌకా దిగ్బంధనాన్ని పూర్తిగా ఎత్తివేయాలి, ఇరాన్ అణు కార్యక్రమంపై జరగాల్సిన చర్చలను వాయిదా వేయాలి. ఈ రెండు ప్రధాన షరతులకు అంగీకరిస్తే హార్మూజ్ జలసంధిని వాణిజ్యానికి తెరిచి, యుద్ధ వాతావరణానికి తెరదించుతామని ఇరాన్ తెలిపింది. ఇరాన్ అణ్వాయుధాలను సొంతం చేసుకోకుండా నిరోధించడమే తన ప్రధాన లక్ష్యమని ట్రంప్ మొదటి నుంచి స్పష్టం చేస్తున్నారు. ఈ కారణంతోనే ఆయన యుద్ధానికి దిగారు. ఇప్పుడు ఇరాన్ ప్రతిపాదనలో అణు చర్చలను వాయిదా వేయాలన్న నిబంధన ఉండటమే ట్రంప్ అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనిపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా స్పందించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని మినహాయించి ఎలాంటి ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఏ ఒప్పందం జరిగినా, అది ఇరాన్‌ను అణ్వాయుధం వైపు వెళ్లకుండా కచ్చితంగా నిరోధించేలా ఉండాలని ఆయన ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో అన్నారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లో ఉంది. ప్రపంచ వాణిజ్యంలో ఐదోవంతు చమురు, గ్యాస్ రవాణా అయ్యే హార్మూజ్ జలసంధి మూసివేత ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

## అమెరికా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోంది

### ట్యాంకర్ల స్వాధీనంపై ఇరాన్ రుసరుసలు

**టెహ్రాన్, ఏప్రిల్ 28:** అమెరికా, ఇరాన్ మధ్య సముద్ర జలాల్లో ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్‌కు చెందిన రెండు ఆయిల్ ట్యాంకర్లను అమెరికా దళాలు స్వాధీనం చేసుకోవడం వివాదానికి దారి తీసింది. ఇది నడిసముద్రంలో జరిగిన సాయుధ దోపిడీ అని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్య పైరసీని, సముద్రపు దోపిడీని చట్టబద్ధం చేయడమేనని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి ఆరోపించారు. అమెరికా ఈ చర్యను సమర్థించుకుంది. కోర్టు ఆమోదించిన వారెంట్ల ప్రకారమే చట్టబద్ధంగా ట్యాంకర్లను స్వాధీనం చేసుకున్నట్లు అమెరికా ప్రతినిధి జీనిన్ ఫెర్రిస్ పిర్రో తెలిపారు. హిందూ మహాసముద్రంలో అడ్డగించిన మెజెస్టిక్ ఎక్స్, టిఫానీ అనే రెండు నౌకల్లో దాదాపు 19 లక్షల బ్యారెళ్ల ఇరాన్ చమురు ఉందని ఆమె వెల్లడించారు. అక్రమ చమురు నెట్‌వర్క్‌లను అడ్డుకోవడంలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఇరాన్ విమానయాన సంస్థలకు ఇంధనం, క్యాటరింగ్ వంటి సేవలు అందించే కంపెనీలపై ఆంక్షలు విధిస్తామని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ హెచ్చరించారు. ఆపరేషన్ ఎకనామిక్ ఫ్యూరీ పేరుతో ఇరాన్‌పై గరిష్ఠ స్థాయిలో ఒత్తిడి పెంచుతామని ఆయన తెలిపారు. ఈ పరిణామాల్లో హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. చర్చలకు తాము తొందరపడటం లేదని, అణ్వాయుధాలు తయారు చేయబోమని ఇరాన్ హామీ ఇస్తేనే ఒప్పందం సాధ్యమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరు దేశాలు తమ వైఖరికే కట్టుబడి ఉండటంతో, ప్రపంచంలోని అత్యంత కీలకమైన షిప్పింగ్ మార్గంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.

## డిజిటల్ అరెస్టుల కట్టడికి కేంద్రం కఠిన నిబంధనలు

### సుప్రీంకోర్టుకు తాజా నివేదిక అందచేత

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశంలో గడిచిన కొన్ని నెలలుగా డిజిటల్ అరెస్ట్ మోసాలు పెరిగి పెను ముప్పుగా మారుతున్నాయి. సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు అనేకమంది ఈ మోసాల బారిన పడుతుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలోనే డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లను అరికట్టేలా కేంద్రం పలు నిబంధనలను రూపొందించింది. ఈ నిబంధనలకు సంబంధించిన నివేదికను తాజాగా సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఈ డిజిటల్ అరెస్ట్ మోసాల కట్టడికి బయోమెట్రిక్ సిమ్ వెరిఫికేషన్, అనుమానాస్పద బ్యాంకు ఖాతాల నిలిపివేత వంటి ప్రతిపాదనలను కేంద్రం తన నివేదికలో పేర్కొన్నది. వివిధ రంగాల నిపుణులు, ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపిన అనంతరం కేంద్రం ఈ నివేదికను రూపొందించింది. తమ నివేదికను పరిశీలించిన అనంతరం ప్రతిపాదనల అమలు కోసం టెలికమ్యూనికేషన్ విభాగం, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, ఆర్‌బీఐ అధికారులకు ఆదేశాలు జారీచేయాలని కేంద్రం సుప్రీంకోర్టును కోరింది. కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఈ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. ఆ నివేదికలోని సిఫారసులను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించి సంబంధిత విభాగాలకు ఆదేశాలు ఇవ్వనుంది. కేంద్ర ప్రభుత్వ సిఫారసులు సిమ్ కార్డు జారీ చేసే సమయంలో టెలికమ్యూనికేషన్ (యూజర్ ఐడెంటిఫికేషన్) రూల్స్, బయోమెట్రిక్ ఐడెంటిటీ వెరిఫికేషన్ వ్యవస్థను కఠినంగా



అమలు చేయాలి. టెలికామ్ సర్వీస్ ప్రొవైడర్లు నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలి, సిమ్ యాక్టివేషన్ చేసే పాయింట్ ఆఫ్ సేల్స్ విక్రయదారులను ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేయాలి. కేసుల దర్యాప్తు సమయంలో సబ్‌స్క్రైబర్ యాక్టివేషన్ వివరాలు అందించాలని పీఓఎస్, టెలికామ్ ఆపరేటర్లను ఆదేశించాలి. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లతో సహా సైబర్ క్రైమ్ నేరాలకు ఉపయోగించే మోసపూరిత సిమ్ కార్డులను వీలైనంత త్వరగా బ్లాక్ చేయాలి. వాట్సప్ వంటి యాప్‌లు సిమ్ బైండింగ్ మెకానిజంను కఠినంగా అమలుచేయాలి. ఎక్కువసేపు సాగే మోసపూరిత కాల్స్‌ను గుర్తించేలా యాప్‌లో అధునాతన ఫీచర్లను తీసుకురావాలి. మోసాలకు ఉపయోగించిన డిజిటల్ డివైజ్‌ల ఐడీలను గుర్తించి వెంటనే బ్లాక్ చేయాలి. అప్పుడే ఆ డివైజ్ నుంచి వేరే ఖాతాతో నిందితులు మోసాలకు పాల్పడే అవకాశాన్ని నిరోధించవచ్చు. సైబర్ నేరాలకు ఉపయోగించే అనుమానాస్పద బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు డెబిట్ కాకుండా తాత్కాలికంగా వాటిని నిలిపివేయాలి. అందుకోసం ఆర్‌బీఐ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను రూపొందించేలా ఆదేశాలు ఇవ్వాలి.

## శంభు అంబాలలో రైల్వేట్రాక్ పేలుడుకు కుట్ర

### విస్ఫోటనానికి తునాతునకలయిన వ్యక్తి మృతదేహం

**శంభు అంబాలా(పంజాబ్), ఏప్రిల్ 28:** పంజాబ్‌లోని పాటియాలా సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద జరిగిన పేలుడులో ఆ బాంబును పేల్చేందుకు ఓ వ్యక్తి ప్రయత్నించి ఆ పేలుడుకే బలైపోయాడు. కుట్రపూరితంగా జరిగిన సంఘటనగా భావిస్తున్నట్లు తేలింది. తక్కు తీవ్రతకలిగిందే అయినప్పటికీ ఆ బాంబును పేల్చడంలో ఆ ఆ వ్యక్తి కూడా చనిపోయినట్లు సీనియర్ పోలీసు ఆఫీసర్ ఒకరు తెలిపారు. రైల్వే ట్రాక్‌ను పేల్చుదామని ప్రయత్నించిన ఆ వ్యక్తి గురించి కొన్ని వివరాలను పోలీసులు వెల్లడించారు. శంబూ, రాజ్‌పురా మార్గంలో ఉన్న బొతోనియా గ్రామం వద్ద రైల్వే ట్రాక్ సమీపంలో పేలుడు జరిగింది. అయితే అక్కడ ఓ వ్యక్తి శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నట్లు గుర్తించారు. బాంబునే పేల్చే క్రమంలో అతను చనిపోయి ఉంటాడని పాటియాలా ఎస్ఎస్పీ వరుణ్ శర్మ తెలిపారు. శంబూఅంబాలా రైల్వే ట్రాక్ మార్గంలో ప్రస్తుతం రిపేర్ వర్క్ చేస్తున్నారు. బాంబు పేలుడులో మరణించిన వ్యక్తిని జగరూప్ సింగ్‌గా గుర్తించారు. అతను తరన్ తారన్‌కు చెందినట్లు అనుమానిస్తున్నారు. రైల్వే ట్రాక్‌ను పేల్చబోయి, నిందిత ఆపరేటర్ కూడా పేలినట్లు విచారణలో తేలిందని పోలీసులు చెప్పారు. సోమవారం రాత్రి 10 గంటలకు ఈ ఘటన జరిగింది. పేలుడు వల్ల రైల్వే ట్రాక్ కాస్త ధ్వంసం అయ్యింది. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. తక్కువ తీవ్రతతో బాంబు పేలిందని తొలుత భావించామని, కానీ దాన్ని పేల్చే ప్రయత్నంలో నిందితుడు కూడా పేలి ముక్కలైనట్లు ఎస్పీ వెల్లడించారు. ఆ స్పాట్ నుంచి ఓ సిమ్ కార్డును రికవరీ చేశామన్నారు. దీని ఆధారంగా టెక్నికల్ దర్యాప్తు మొదలుపెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న కుట్రను చేధించనున్నట్లు పోలీసులు చెప్పారు. జీఆర్పీఎఫ్, ఆర్పీఎఫ్ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నాయి. ఫతేఘర్ సాహిబ్ జిల్లాలోని రైల్వే ట్రాక్‌పై జనవరిలో పేలుడు జరిగింది. ఆ ఘటనలో ఇంజిన్ ధ్వంసం కాగా, లోకో పైలెట్ గాయపడ్డాడు.

## ఆకలికి తట్టుకోలేక నరమాంస భక్షకులుగా రష్యా సైనికులు..!

**క్యీవ్, ఏప్రిల్ 28:** తూర్పు ఉక్రెయిన్‌లోని రష్యా సైనికులు చలికాలంలో ఆహార కొరత వల్ల నర మాంస భక్షకులుగా మారి తోటి సైనికులను చంపి తింటున్నారని ఉక్రెయిన్ ఆరోపించింది. అటువంటి ఘటనలు కనీసం ఐదు తమ దృష్టికి వచ్చాయని ఉక్రెయిన్ నిఘా వర్గాలు తెలిపాయి. గత ఏడాదినవంబర్‌లో డొనెట్స్ ప్రాంతంలోని మర్నోహ్రాడ్ సమీపంలో ఖ్రోమోయ్ అనే సైనికుడు తన సహచర సైనికులు ఇద్దరిని చంపి వారిలో ఒకరి కాళ్లను తినడానికి ప్రయత్నించినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. నరికిన కాలు ఫొటోలను టెలిగ్రామ్ ద్వారా తన కమాండర్లకు ఒక గుర్తు తెలియని అధికారి షేర్ చేశాడు. ఒక బేస్‌మెంట్‌లో తోటి సైనికుడి శరీర భాగాలను తినేందుకు ప్రయత్నిస్తున్న ఖ్రోమోయ్‌ను నిర్బంధించేందుకు ప్రయత్నించగా జరిగిన కాల్పుల్లో అతను మరణించినట్లు ఆ అధికారి తన కమాండర్లకు వివరించాడు. చనిపోయిన సైనికుల మృతదేహాలను పరిశీలించిన ఓ సైనిక సర్జన్ శరీరంపై ఉన్న గాయాలు యుద్ధం వల్ల ఏర్పడిన గాయాలు కావని, పదునైన వస్తువుతో కోసినవని తెలిపారు. రష్యా సైనికులు తీవ్ర ఆహార కొరతతో అల్లాడుతున్నట్లు ఆ అధికారి పేర్కొన్నారు. మరో ఘటనలో ఒక సైనికుడు తన తోటి సైనికుడు మానవ మాంసం తినడం గురించి ఫిర్యాదు చేశాడు. అతను గనక మనిషే అయితే తనకు నచ్చినంత కాలం ఇక్కడ ఉండొచ్చు. కానీ అతను ఒక శవాన్ని తిన్నాడు అని ఆ సైనికుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ నివేదికల మధ్య ఒక యూనిట్ కమాండర్ తన కింది అధికారిని నరమాంస భక్షణకు వ్యతిరేకంగా హెచ్చరిస్తూ మనుషులను తినడం ఆపండి అని ఆదేశించాడు. అయితే ఈ ఆరోపణలను లండన్‌లోని రష్యాన్ ఎంబసీ కొట్టివేసింది.

## రెండు రైళ్లు ఢీ..14 మంది మృతి, 84 మందికి గాయాలు

**జకార్తా, ఏప్రిల్ 28:** ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరుగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ సీఈవో బాబీ రసియిదిన్ తెలిపారు. గాలింపు ప్రక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధిపతి మొహమ్మద్ స్యాఫి తెలిపారు. రైల్వే బోగీలు నుజ్జు నుజ్జు అయ్యాయని, వాటిల్లో చిక్కుకున్న వారిని తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. రైలుకు చెందిన మహిళా బోగీ దెబ్బతిన్నదని, బాధితుల్లో అందరూ మహిళలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ఇనుపకడ్డీలను గ్రైండర్లతో కట్ చేశారు. స్థానికంగా తిరిగే లోకల్ కమ్యూటర్ రైలు తొలుత ఓ ట్యాక్సీ ఢీకొన్నదని, ఆ తర్వాత అది మళ్లీ దూరం వెళ్లే మరో రైలును ఢీకొన్నట్లు స్యాఫీ తెలిపారు.

## భారత్‌కు దావూద్ ఇబ్రహీం కింగ్‌పిన్ సలీమ్‌డోలా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** అంతర్జాతీయ డ్రగ్ సిండికేట్‌పై భారత దర్యాప్తులో టర్కీలో అరెస్టైన దావూద్ ఇబ్రహీమ్ అనుచరుడు సలీమ్ డోలా ను భారత్‌కు తీసుకొచ్చారు. భారత్‌లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న సలీమ్ డోలా రెండు రోజుల క్రితం టర్కీలోని ఇస్తాంబుల్‌లో అరెస్టయ్యాడు. అతడిని తాజాగా భారత్‌కు అప్పగించడంతో అధికారులు ఈ తెల్లవారుజామున ఢిల్లీకి తీసుకొచ్చారు. డోలాను తరలించిన ప్రత్యేక విమానం మంగళవారం తెల్లవారుజామున ఢిల్లీ టెక్నికల్ ఎయిర్‌పోర్టులో దిగిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం అతడిని విచారణ నిమిత్తం సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ప్రాథమిక విచారణ పూర్తయిన అనంతరం.. డోలాను ముంబై పోలీసులకు లేదా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కాగా సలీమ్ డోలా అరెస్టు అండర్‌వరల్డ్ డ్రగ్ మాఫియాకు గట్టి ఎదురుదెబ్బే అని చెప్పొచ్చు. దావూద్ ఇబ్రహీంకు చెందిన డికంపెనీ విదేశాల్లో నిర్వహించే డ్రగ్ ఆపరేషన్లకు డోలానే ప్రధాన సూత్రధారి. డోలా కనుసన్నల్లో ఏడాదికి రూ.5 వేల కోట్ల డ్రగ్స్ వ్యాపారం సాగుతోందనే అంచనాలు ఉన్నాయి. కొన్ని నెలల క్రితం డోలా నెట్‌వర్క్‌కు చెందిన సలీమ్ సోహైల్ షేక్ అనే డీలర్ దుబాయ్‌లో అరెస్టయ్యాడు. అతడిని భారత్‌కు అప్పగించిన తర్వాత ఈ డ్రగ్ నెట్‌వర్క్ తీగ లాగితే గత ఏడాది జూన్‌లో సలీమ్ డోలా కుమారుడు తాహెర్ పట్టుబడ్డాడు. తాహెర్‌ను కూడా యూఏఈ నుంచి భారత్‌కు తీసుకొచ్చి విచారించారు. ఈ క్రమంలోనే సలీమ్ డోలా ఆచూకీ లభించినట్లు తెలుస్తోంది.



## మతం అడిగి మరీ సెక్యూరిటీ గార్డులను కత్తితో పొడిచిన ఉన్మాది

**ముంబై, ఏప్రిల్ 28:** నగరంలో ఓ ఉన్మాది కత్తితో ఇద్దరు సెక్యూర్టీ గార్డులను మతం అడిగి మరీ దాడికి పాల్పడ్డాడు. నయా నగర్‌లో జరిగిన ఈ ఘటనలో నిందితుడిని 31 ఏళ్ల జైయిబ్ జుబీర్ అన్సారీగా గుర్తించారు. అయితే దాడికి ముందు అతను బాధితులను ఇస్లాం ప్రవచనం కల్మా చదవాలని బెదిరించినట్లు తెలిసింది. రాజ్‌కుమార్ మిశ్రా, సుబ్రోతో సేన్ వాక్‌హార్డ్ ఆస్పత్రి వద్ద ఓ బిల్డింగ్‌లో గార్డులుగా పనిచేస్తున్నారు. వారికి వద్దకు వెళ్లిన అన్సారీ అటాక్ చేశాడు. సోమవారం ఉదయం 4 గంటలకు ఆ దాడి జరిగినట్లు భావిస్తున్నారు. బాధితులు ఇద్దరూ ఆ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. మిశ్రా స్వయంగా ఆస్పత్రికి వెళ్లారు. తీవ్రంగా గాయపడ్డ సేన్‌ను నయాబ్ షేక్ అనే మరో వ్యక్తి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అటాక్ జరిగిన 90 నిమిషాల తర్వాత అన్సారీని అరెస్టు చేశారు. సీసీటీవీ ఫూటేజ్‌ను స్కాన్ చేసి నిందితుడిని పట్టుకున్నారు. నయానగర్ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ కేసు నమోదు చేశారు. హత్యాయత్నం, రెండు గ్రూపుల మధ్య శత్రుత్వం రెచ్చగొట్టే కేసులు పెట్టారు. థానే కోర్టులో నిందితుడిని ప్రవేశపెట్టారు. మే 4వ తేదీ వరకు అతన్ని కస్టడీలోకి తీసుకున్నారు.

దాడి పట్ల పోలీసులు, యాంటీ టెర్రర్ స్క్వాడ్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు అని పోలీసులు ప్రకటించారు. నిందితుడు అన్సారీకి చెందిన మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైస్‌లను సీజ్ చేశారు. ఐసిస్, లోన్ వూల్ఫ్, జిహాద్, గాజా అన్న పదాలు అతని మొబైల్‌లో రాసి ఉన్నట్లు గుర్తించారు. అన్సారీ కుటుంబం ఇంకా అమెరికాలోనే ఉంటున్నది. అయితే అక్కడ అతనికి జాబ్ దొరక్కపోవడంతో ఇండియాకు రిటర్న్ వచ్చేశాడు. మీరా రోడ్డు ఏరియాలో అతను ఒంటరిగా నివసిస్తున్నాడు. ఆన్‌లైన్‌లో కెమిస్ట్రీ పాఠాలు బోధిస్తూ సంపాదిస్తున్నాడు.

# పరీక్షల్లో పారదర్శకత విషయంలో రాజీ పడొద్దు

## • అవసరమైతే కఠిన చర్యలకు శ్రీకారం • వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్



ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీలో నిఘా నేత్రం!

**సచివాలయం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వైద్య విద్య వార్షిక పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న వారు కెమెరాల నిఘా కళ్ళకు దొరికిపోతున్నారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఎంబిబిఎస్, పిజి, డెంటల్, ఆయుష్ విద్యార్థుల్లో ఇప్పటివరకు 20మంది కాపీయింగ్‌కు పాల్పడుతూ అడ్డంగా దొరికారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు వైద్య, ఆరోగ్యశాఖ గత జనవరిలో కొత్తగా ప్రారంభిం చిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కెమెరాల ద్వారా పరీక్షలు రాసే విద్యార్థుల కదలికల ను నిశితంగా గమనిస్తున్నారు. ఈ క్రమంలో రహస్యంగా చీటీల ద్వారా విద్యార్థులు జవాబులు రాస్తూ కెమెరాల కళ్ళకు దొరికిపోతున్నారు. పలువురు విద్యార్థులు సెల్‌ఫోన్ లను సైతం ఎగ్జామి నేషన్ హాళ్ళలోనికి తీసుకొచ్చి పట్టు బడ్డారు. నిషిద్ధ స్మార్ట్ వాచీల సాయంతో కూడా జవాబులు రాసేందుకు ప్రయత్నిం చిన విద్యార్థులు సైతం కెమెరాలకు చిక్కారు. దేశంలో కర్ణాటక అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్య పరీక్షల్లో పారదర్శకత పెంచేందుకు విశ్వవిద్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా కళాశాలల్లో జరిగే పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ, ఇతర అంశాలపై వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయి సుధీర్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీకాంత్‌లతో సమీక్ష జరిపారు. ఈనెల 2నుంచి దశల వారీగా ప్రారంభమైన యూజి మెడికల్, పిజి మెడికల్, ఆయుష్, డెంటల్ వార్షిక పరీక్షల సందర్భంగా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ 14మంది అబ్బాయిలు, ఆరుగురు అమ్మాయిలు దొరికినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "వైద్య విద్య అత్యంత ముఖ్యమైంది. పరీక్షలు పారదర్శకంగా జరిగితేనే మెరిట్ విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. ఇందులో రాజీపడొద్దు" అని అధికారులకు స్పష్టంచేశారు.

**540కెమెరాలతో అనుసంధానం:** రాష్ట్రంలో 28మెడికల్, 9డెంటల్, 7ఆయుష్ కళాశాలల్లో అమర్చిన 540కెమెరాలతో విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ కనెక్ట్ అయి ఉంది. కెమెరాల ద్వారా ఇక్కడున్న సిబ్బంది నిశితంగా విద్యార్థుల కదలికలు గమనిస్తున్నారు. దృశ్యాల ద్వారా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే అక్కడున్న విశ్వవిద్యాలయం తరపున పనిచేస్తున్న అబ్జర్వర్‌లకు సమాచారాన్ని పంపుతున్నారు. అబ్జర్వర్ వెంటనే సదరు గదిలోనికి వెళ్ళి చెప్పిన ఆనవాళ్ళ ద్వారా విద్యార్థులను తనిఖీ చేస్తున్నారు. మంగళవారం పరీక్షల రాసిన విద్యార్థుల్లో ముగ్గురు పట్టుబడ్డారు. వీరిలో ఇద్దరు హోమియో, ఒకరు ఆయుర్వేద విద్యార్థి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డారని, ఈవిధంగా మంగళవారం వరకు 20మంది విద్యార్థులు పట్టుబడగా, వీరిలో 16మంది చీటీలు, ఇద్దరు స్మార్ట్ వాచీలు, ఇద్దరు సెల్ ఫోన్లు వాడుతూ దొరికారని సిఇఓ శ్రీకాంత్ తెలిపారు.

**ఇన్విజిలేటర్లు దొరికారు:** పలువురు ఇన్విజిలేటర్లు నిబంధనలు అతిక్రమిం చారు. రెండు ప్రవైటు వైద్య కళాశాలల్లో ఒక్కొక్క ఇన్విజిలేటర్ విద్యార్థుల ముందు సెల్‌ఫోన్ చూస్తూ ఉండడం కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి గమనించారు. ఇక్కడినుంచి వెళ్ళిన సమాచారంతో చీఫ్ సూపరింటెండెంట్లు సదరు ఇన్విజిలెటర్లను తనిఖీ చేసి, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని మూడేళ్ళపాటు పరీక్షల విధులకు దూరంగా ఉంచుతా మని వర్సిటీ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ప్రస్తుత పరీక్షల ద్వారా వచ్చే అనుభవాలు పరిగణనలోనికి తీసుకొని పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.



# తిరుచానూరు పద్మావతి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల ఆలయం తరహాలో నిత్యపూజలు, కైంకర్యాలు అందుకుంటున్న తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

**నేడు అంకురార్పణ:** పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు నేటి సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. రేపటి నుండి మే నెల 2వ తేదీ వరకు వసంతోత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మే నెల 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షి ంచనున్నారు. భక్తులు ఒక్కొక్కరు రూ.150లు చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఈ ఉత్సవాల కారణంగా ఈనెల 30 నుండి మే 2వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజలసేవ, వేద ఆశీర్వచనం మే 1న లక్షి ్మ పూజ, కుంకుమార్చన, బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఆలయ శుద్ధి కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి, అధికారులు పాల్గొన్నారు.



# రూ.5.32 కోట్ల విలువైన గంజాయి దగ్ధం

**తిరుపతి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా చంద్రగిరి సబ్‌డివిజన్ తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన 5.32 కోట్ల విలువైన 1,064 కిలోల గంజాయిని పోలీసులు నిర్వీర్యం చేశారు. రేణిగుంట మండలం ఎర్రంరెడ్డిపాలెం తూకివాకం వద్ద ఉన్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యార్డులో ప్రత్యేక ఎలక్ట్రికల్ యంత్రాల సహాయముతో గంజాయి దగ్ధం చేశారు. అనంతపురం రేంజ్ ఐజీ డాక్టర్ షిమోషి బాజ్‌పాయి సమక్షంలో జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో పలు కేసుల్లో పట్టుబడిన గంజాయిని నిర్వీర్యం చేశారు. మాదకద్రవ్యాల అమ్మకాలు, కొనుగోలు, రవాణా ఏ ఇతర సమాచారం తెలిసినా వెంటనే టోల్ ఫ్రీ నంబరు 112, 1972కి సమాచారం ఇవ్వాలని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ ఎస్పీ షరీఫ్, అదనపు ఎస్పీలు రవిమనోహర చారి, శ్రీనివాసులు, డిఎస్పీలు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్వాకల్చర్‌కు అండగా ప్రభుత్వం

## • డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదు: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో ఆక్వాకల్చర్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,34,617 హెక్టార్లలో ఆక్వాకల్చర్ సాగు జరుగుతోందన్నారు. అందులో 1,21,829 హెక్టార్లలో చేపల పెంపకం, 1,12,788 హెక్టార్లలో ఉప్పునీటి సాగు జరుగుతోందని పేర్కొన్నారు. ౹్రింప్, సీ బాస్ వంటి వాణిజ్య పంటలు సాగు చేస్తున్న సుమారు 1.2 లక్షల హెక్టార్లకు 24 గంటల నిరంతర విద్యుత్ అవసరం ఉందని మంత్రి తెలిపారు. విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 2 గంటల విద్యుత్ కోత ఉన్నట్లు అంచనా వేస్తూ, ఒక హెక్టారుకు రోజుకు సుమారు 5 లీటర్ల డీజిల్ అవసరం అవుతోందని వివరించారు. వారానికి ఒక హెక్టారుకు 40 లీటర్ల డీజిల్ అవసరం కాగా, మొత్తం 1.2 లక్షల హెక్టార్లకు వారానికి సుమారు 5000 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉంటుందని తెలిపారు.

**డీజిల్ సరఫరా పర్యవేక్షణలో కట్టుదిట్టమైన చర్యలు:** ఆక్వాకల్చర్ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జిల్లాల వారీగా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రత్యేకంగా పరిస్థితిని సమీక్షిస్తూ, డీజిల్ అందుబాటును పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారంతో ప్రతి ప్రాంతంలో సమన్వయం కొనసాగుతోందని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి, అవసరమైన మద్దతు అందిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# అమరావతి కార్మికులకు మెరుగైన భోజన సదుపాయాలు కల్పించాలి

## • ఎడిసి చైర్మన్ డి.లక్ష్మీపార్థసారథి

**విజయవాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** పొరుగు రాష్ట్రాల నుంచి అమరావతి నిర్మాణ పనులు చేయడానికి వస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఇక్కడ భోజనం, వసతి కల్పనలో గుత్తేదారు సంస్థలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) చైర్‌పర్సన్ డి.లక్ష్మీపార్థసారథి ఆదేశించారు. లేబర్ క్యాంపులలో సెంట్రల్ కిచెన్ సదుపాయాలను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. లింగాయపాలెంలోని ఎన్‌సీసీ లేబర్ క్యాంపు, తుళ్లూరులోని ఆర్వీఆర్ లేబర్ క్యాంపు, ఎన్13 రోడ్డుకు సమీపంలోని మెగా లేబర్ క్యాంపు, అనంతవరంలోని ఎన్16 రోడ్డుకు సమీపంలోని బీఎస్‌ఆర్, బీఎస్‌పీఎల్ లేబర్ క్యాంపులలో భోజనం, వసతి సదుపాయాలతో పాటుగా శానిటేషన్, మరుగుదొడ్ల కల్పన, తాగునీరు మరియు వాడకం నీటి సదుపాయాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ4 రోడ్డుకు సమీపంలో ఉన్న మెగా లేబర్ క్యాంపులో కనీస వసతులు లేకపోవటం పట్ల అక్కడి ప్రాజెక్టు మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ వెంటనే విద్యుత్తు, తాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం భోజన సమయంలో బీఎస్‌ఆర్ సెంట్రల్ కిచెన్‌ను పరిశీలించారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి వంటల మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, చిన్న పిల్లలకు కల్పిస్తున్న ఇతర వసతులపైనా ఆరా తీశారు. అదేవిధంగా రాత్రిళ్లు నిర్మాణ ప్రదేశాలో పనిచేస్తూ పగలు లేబర్ క్యాంపులలో నిద్రించే లారీ, జేసీబీ, క్రేన్ డ్రైవర్లకు మంచాలు, ఫ్యాన్ వంటి సదుపాయాలపై నేరుగా సదరు కార్మికులను అడిగి తెలుసుకున్నారు. వలస కార్మికులకు వసతుల కల్పనలో గుత్తేదారు సంస్థలు లోటు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా కార్మికులకు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే ఏడీసీ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని వారికి చెప్పారు. ఈ పర్యటనలో ఏడీసీ ఛీఫ్ ఇంజినీర్లు బి.నరసింహామూర్తి, సీహెచ్ ధనుంజయ, ఎస్ఈ కె.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రమ్మయ్యకు విశ్వదాత 2026 అవార్డు

**విజయవాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర పత్రిక వ్యవస్థాపకులు. స్వాతంత్ర సమరయోధులు దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు స్మారకార్థం ప్రతి ఏడాది ఇచ్చే "విశ్వదాత అవార్డు" 2026 సంవత్సరానికి గాను పత్రిక రంగం నుండి సీనియర్ పాత్రికేయులు రచయిత అన్నవరపు బ్రమ్మయ్యకు లభించింది. విశ్వదాత ఫౌండేషన్ చైర్మన్, దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు మనవడు కాశీనాధుని నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ అవార్డును దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు స్వగ్రామమైన పామర్రు మండలం ఎలకుర్రు గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. గతంలో ఈ అవార్డును గాంధేయవాది వావిలాల గోపాలకృష్ణయ్య, సుప్రసిద్ధ సంపాదకులు పొత్తూరు వెంకటేశ్వరరావు, సినీ దిగ్గజం కె.విశ్వనాథ్ వంటి ప్రముఖులు స్వీకరించారు. ప్రస్తుతం విశ్వదాత అవార్డు స్వీకరిస్తున్న బ్రమ్మయ్య నాలుగున్నర దశాబ్దాలుగా పలు దినపత్రికలలో పనిచేయటమే కాకుండా తెలుగు తోరణం వార్తా పత్రికకు సంపాదికునిగా వ్యవహరించారు. 11 గ్రంథాలను రచించారు. గతంలో వీరికి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుంచి కీర్తి పురస్కారం, నార్ల వెంకటేశ్వరరావు విశిష్ట సేవా పురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం, ఏపీఅధికార భాషా సంఘం మాతృ భాష సేవా శిరోమణి వంటి పలు పురస్కారాలు లభించాయి.



# వేదనారాయణస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతి జిల్లా నాగలాపురం వేదవల్లీ సమేత వేదనారాయణ స్వామి ఆలయం లో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో మే 1 నుండి 9వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగ నున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వ హించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 7.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, చెంగల్రాయులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# డీజిల్, పెట్రోల్ కొరతపై వైసిపి నిరసనలు




**విజయవాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించారన్న జగన్‌ఏ సమస్య వచ్చినా దాన్ని క్యాష్ చేసుకోవడం చంద్రబాబుకు అలవాటని వైసిపి కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లోనూ, దేశంలోనూ ఎక్కడ లేని పెట్రోల్, డీజిల్ కొరత ఎపిలోనే ఎందుకు వచ్చిందని నిలదీశారు. కావాలనే ఎపిలో పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించిందని, అందుకు కూటమి ప్రభుత్వమే కారణమని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందో ళనలు నిర్వహించారు. విజయవాడ, గుంటూరు, ఏలూరు, విశాఖ, ఒంగోలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్టణం తో వివిధ ప్రాంతాల్లో వైసిపి ధర్నాలు, నిరసనలు నిర్వహించింది. రాష్ట్రంలో కృత్రిమ కొరత సృష్టించారని ఈ సందర్భంగా వైసిపి ఆరోపించింది, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద శాంతియుత నిరసనలు చేపట్టినట్లు పార్టీ నాయకత్వం వివరించింది. ఈ ఆందోళనకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చారని వివరించారు. ఈ క్రమంలో, పలుచోట్ల వైసీపీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి.

**ప్రభుత్వ ప్రేరేపిత ఇంధన సంక్షోభం: జగన్**

ఇంధన సంక్షోభం ప్రభుత్వ ప్రేరేపిత కృత్రిమ కొరత్తగా వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. "ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో లేని కొరత ఏపీలోనే ఎందుకుందని జగన్ ప్రశ్నిం చారు. డీలర్లు, కూటమి నేతలు కుమ్మక్కై నిల్వలు దాచిపెట్టి ప్రజలను దోచుకుం టున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు ఏ సమస్య వచ్చినా దానిని క్యాష్ చేసు కోవడం అలవాటని, గతంలో ఎరువులు, విత్తనాల విషయంలో జరిగినట్లే ఇప్పుడు ఇంధనం విషయంలోనూ జరుగుతోందని మండిపడ్డారు. రబీ కోతల సమయంలో యంత్రాలకు డీజిల్ అందక రైతులు, ఏరియేటర్లు నడవక ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయనే సాకుతో డీలర్లు స్టాక్ దాచిపెడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# చిత్తూరు జిల్లాలో జర్నలిస్ట్ దారుణ హత్య



**వి.కోట(చిత్తూరుజిల్లా), ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** సమాజ హితంకోసం పనిచేసే ప్రజా సమస్యలపై తమ కలంతో పోరాటం సాగించే ఓ జర్నలిస్ట్‌ను ప్రత్యర్థులు కాపుకాచి పథకం ప్రకారం కత్తులతో నరికి చంపారు. ఈ దారుణ విషాద సంఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలకేంద్రంలో మంగళవారం ఉదయం జరిగింది. వి.కోట మండలంలో ఓ దినపత్రిక మండల కంట్రిబ్యూటర్ జగన్మోహన్‌రెడ్డి (51) విధులు నిర్వహిస్తున్నాడు. మరో పత్రికా రిపోర్టర్‌తో కలసి ఉదయం వాకింగ్ చేస్తుండగా ఒక్కసారిగా దుండగులు కత్తులతో దాడి చేసి జగన్‌ను హతమార్చారు. పక్కనే ఉన్న మరో రిపోర్టర్‌ను ప్రత్యర్థులు నెట్టేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ వి.కోటకు చేరుకుని విచారణ చేపట్టారు. హత్యకు పాల్పడింది రౌడీషీటర్ తమీమ్ అని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించినట్లు ఎస్పీ వెల్లడించారు. మృతదేహాన్ని ప ంచనామాకు తరలించి వికోట పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మృతుడు జగన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జర్నలిస్ట్ జగన్ మృతి పట్ల ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, అఖిలపక్ష నేతలు ప్రగాఢ సంతాపం వ్యక్ ్తం చేశారు. హంతకులు ఎంతటివారైనా, ఎవరైనా ఉపేక్షించొద్దని ఎమ్మెల్యే జిల్లా ఎస్పీకి ఆదేశించారు. రిపోర్టర్ హత్య పై జర్నలిస్ట్ సంఘాలు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్‌లు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు.

# పసుపుదారాలతో తాతయ్యగుంట గంగమ్మ అలంకరణ



**తిరుపతి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత వేడుకగా వారంరోజులు పాటు జరిగే తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జాతర ముందు మంగళవారం విశేషపూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ నైనారు మహేశ్‌యాదవ్, సభ్యులు, ఆలయ ఇఒ ఎ.జయకుమార్, అర్చకులు ఉదయం అమ్మవారికి విశేష అభిషే కాలు నిర్వహించారు. ప్రత్యేకంగా పూజలు చేసి గంగమ్మను పసుపు దారాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గంగమ్మజాతర ముందు వచ్చే మూడవ మంగళ వారం ఈ అలంకరణలో గంగమ్మ నిండుముత్తయిదువుగా భక్తులను అభయమిచ్చారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# ఒడిశా పోలీసుల నుంచి గిరిజనులను విడిపించండి

## • ఆ రాష్ట్ర గవర్నర్‌కు మంత్రి గుమ్మడి సంధ్యారాణి వినతి

**విజయవాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సాలూరు నియోజకవర్గంలోని గిరిజనులని ఒడిశా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన విషయాన్ని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఒడిశా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు దృష్టికి తీసుకెళ్లారు.

జనగణన లెక్కలకు సహకరించలేదని ఆరోపిస్తూ కోటియా గ్రూప్ ఆఫ్ విలేజ్‌లోని ఎగువసింబి గ్రామానికి చెందిన గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేసి ఇబ్బంది పెడుతున్నారని మంత్రి వివరించారు. సమస్య పరిష్కారానికి గవర్నర్ హరిబాబు సానుకూలంగా స్పందించారు. విషయాన్ని మంత్రి లోకేశ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన లోకేశ్ సమస్యను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించేందుకు ఒడిశా హోం మంత్రితో మాట్లాడాలని హోం మంత్రి అనితకు సిఎం సూచించారు. గిరిజనులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్‌లు భరోసా ఇచ్చారు.

# అంగరంగ వైభవంగా సత్యదేవుని దివ్య కల్యాణం



**అన్నవరం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దివ్య కల్యాణం మహోత్సవంలో భాగంగా సోమవారం రాత్రి శ్రీస్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు నూతన వధూవరుడు శ్రీ సత్యదేవుడును వెండి గరుడ వాహనంపై ఆశీనులు గావించి వధువు అనంతలక్షి ్మ సత్యవతి దేవి అమ్మవారిని వెండి గజవాహనంపై పెళ్లి పెద్దలుగా వ్యవహరిస్తున్న శ్రీ సీతారాములవారిని వెండి పల్లకిలో ఆసీనులు గావించి రాత్రి 7 గంటలకు కొండ దిగువన అన్నవరం గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. తదుపరి నూతన వధూవరులను కల్యాణవేదిక వద్దకు తోడుకొని వచ్చి వార్షిక కల్యాణ వేదికపై సర్వాంగ సుందరంగా అలంకరించిన సింహాసనంపై సత్యదేవుడును అనంతలక్షి ్మ సత్యవతి దేవి అమ్మవార్లను మరో పక్కన సీతారాముల వారిని ఆసీనులు గావించారు. అనంతరం దివ్య కల్యాణ మహోత్సవ తంతు ప్రారంభించారు. ఓ శుభ ముహూర్తాన నూతన వధూవరులు శిరస్సు పై అర్చకులు జీలకర్ర బెల్లం ఉంచారు. సుముహూర్తంలో మాంగల్య ధారణ గావించారు. శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రభుత్వం తరఫున కాకినాడ జిల్లా కలెక్టర్ హరింద్రప్రసాద్ పట్టువస్త్రములు మంచి ముత్యములు సమర్పించారు. అన్నవరం దేవస్థానం తరుపున దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, ఇఒ న్నల్ల సూర్యచక్రధర్ రావు, పాలకమండలి సభ్యులు పట్టు వస్త్రములు సమర్పించారు. శ్రీ స్వామి వారి దివ్య కల్యాణం వీక్షి ంచేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. కల్యాణం అనంతరం భక్తులకు గ్రామస్తులకు శ్రీ స్వామి వారి ప్రసాదం తలంబ్రాలు పంపిణీ చేశారు. శ్రీ స్వామి వారి దివ్య ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలంకరణలతో కళకళలాడింది.

# వైభవంగా జంట గ్రామాల రథోత్సవం

## • బొబ్బిలి రాజుల కుల దైవం తాడితల్లి అమ్మవారు • గొల్లపల్లి దాడి తల్లి అమ్మవారి ఉత్సవం • పాత బొబ్బిలి సరే పోలమ్మ అమ్మవారి ఉత్సవం



**బొబ్బిలి (విజయనగరం జిల్లా), ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలి పాత బొబ్బిలి అమ్మవారి ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహించారు. బొబ్బిలి రాజుల కులదైవమైన దాడి తల్లి అమ్మవారు అమ్మవారు ఉత్సవాలు ప్రతి ఏడాది ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. అలాగే పాత బొబ్బిలి సరే పోలమ్మ అమ్మవారి ఉత్సవాలు మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. రెండు గ్రామాల సిరిమానోత్సవాలు అంగరంగ వైభవంగా పురవీధుల్లో విహారయాత్ర చేస్తుంటే భక్తులు కన్నుల పండుగ జరుగుతున్న ఈ అమ్మవారి ఉత్సవాలు తిలకించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పాత బొబ్బిలిలో నిర్వహించే రథోత్సవానికి ధర్మకర్త చోడిగంజి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బల్ల వేషాలు, బిందులు డాన్స్, కత్తి యుద్ధాలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు మేళ తాళ ద్వ నులతో పురప్రజలను ఆహుతులను అలరింప చేసే విధంగా ఊరేగించారు. గొల్లపల్లి దాడి తల్లి రథోత్సవం బల్ల వేషాలతో. డాన్సులు బిందెల డాన్స్ డప్పు వాయిద్యాలతో పాటు డీజేలతో రథాన్ని ఊరేగించారు. ఈ రెండు రకాలు కలిసి స్థానిక కోట సెంటర్లో ఎదురెదురుగా ప్రదర్శనలు ఇచ్చి బొబ్బిలి వాసులే కాక చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలు తండోపతండాలుగా విచ్చేయడంతో పోలీసులు భారీ బందోబస్తు నడుమ ఊరేగింపు సాగింది. ఎమ్మెల్యే బేబీ నాయన. సుజయ్ నాయన. రెండు గ్రామాల దేవతల గుడిలోకి వెళ్లి పూజలు చేసి అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. ఉదయం నుంచే భక్తులు బారులు తీరి ఉండడంతో ఒకంత ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పవచ్చు. అమ్మవారికి పసుపు కుంకాలు చీరలు సమర్పించి తమ మొక్కులను సమర్పించారు.

-7_-7.qxd 4/29/2026 12:10 AM Page 1





# గూగుల్‌తో విశాఖకు భారత్‌లోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన అనంతరం ప్రసంగించిన ఐటీ మంత్రి నారా లోకేష్ .. గూగుల్‌తో భారత్‌లోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వచ్చింది. .. ఈ డేటా సెంటర్ ఏర్పాటులో అదానీ కనెక్స్ , ఎయిర్ టెల్ నెక్స్ ట్రా సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు .. ఈ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు, యువతకు ప్రత్యేకంగా నమస్కారం .. 2026 ఏప్రిల్ 28 నుంచి విశాఖ లో గూగుల్ డేటా సెంటర్ ఓ చరిత్రను సృష్టిస్తోంది .. ఉక్కు నగరంగా పేరు పొందిన విశాఖ ఇక డేటా సిటీ అవుతుంది. .. ఏఐ డేటా సెంటర్ తో గ్లోబల్ ఐటీ మ్యాప్ లోకి విశాఖ గూగుల్ వచ్చి చేరింది .. 201924 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. దానిని పునరుద్ధరిస్తూ ప్రజలు కూటమికి ప్రజాప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు .. సైబరాబాద్ ను హైటెక్ సిటీగా మార్చిన ట్రాక్ రికార్డు ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఉంది .. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ లాంటి ప్రాజెక్టులు వేగంగా పెట్టుబడులు వస్తున్నాయనటానికి ప్రత్యక్ష ఉదాహర ణ.. దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్, ఏపీలో డబుల్ ఇంజన్ బులెట్ ట్రైన్ సర్కార్లతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సాకారం అవుతోంది .. ప్రధాని మోదీ సహకారంతో దేశంలోనే 25 శాతం మేర పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి .. ప్రపంచం గతంలో చూడని నవ భారతం ఈ టెక్

మిగతా 8..లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



## ఇకనుంచి విశాఖపట్నం

# ఏఐ డేటా హబ్



*- గత విధ్వంస పాలనలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి*

*- గూగుల్‌ని అడ్డుకునేందుకు వైసీపీ ఎంపీతో కేసులు వేయించారు*

*- మాది గూగుల్... వారిది గొడ్డలి... బోత్ ఆర్ నాట్ సేమ్*

*- గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్*

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

విశాఖపట్నం అంటే మనకి స్టీల్ ప్లాంట్ గుర్తొస్తుంది, బీచ్ గుర్తొస్తుంది, కానీ ఇక నుండి విశాఖపట్నం అంటే ఏఐ డేటా హబ్... గ్లోబల్ ఐటీ హబ్ గా పిలవబడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ సమీపాన తర్లువాడ వద్ద ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ ఏఐ హబ్ తో విశాఖ ముఖచిత్రం మారబోతోంది. ఇది ఒక భూమిపూజ కాదు... భవిష్యత్తుకి పునాది, ఇది ప్రాజెక్ట్ కాదు ఒక జనరేషన్‌ని మార్చే మూవ్‌మెంట్. ఆంధ్రప్రదేశ్ రైజింగ్ ఇండియా లీడింగ్ అంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు. కేంద్ర మంత్రి ఆశ్వినీ వైష్ణవ్ భారతదేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విప్లవాన్ని అసాధారణ వేగం, స్పష్టతతో నడిపిన డైనమిక్ లీడర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పట్టాలెక్కించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గూగుల్, అదానీ గ్రూప్, భారతి ఎయిర్‌టెల్ సంస్థ లీడర్లు, భారత ప్రభుత్వ అధికారులు, ప్రతిష్ఠాత్మక ఇండస్ట్రీ పార్టనర్లు, విశాఖ యువత,

మిగతా 8..లో



## విశాఖలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రెండో రోజు పర్యటన

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ చేరుకున్న కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌విశాఖ విమానాశ్రయంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు స్వాగతం పలికిన మంత్రి నారా లోకేష్, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులుకాసేపట్లో విశాఖ సమీపం ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ కు సీఎం చంద్రబాబు గారు, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో కలిసి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్‌సాయంత్రం నోవాటెల్ హోటల్ లో భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్ లో పాల్గొననున్న మంత్రి నారా లోకేష్

## భారత్ ఓ పెద్ద ముందడుగు

### - అదానీ గ్రూప్ చైర్ పర్సన్ జీత్ అదానీ

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన అనంతరం మాట్లాడిన అదానీ గ్రూప్ చైర్ పర్సన్ జీత్ అదానీ .. 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం ద్వారా ఏఐ రంగంలో భారత్ ఓ పెద్ద ముందడుగు వేసింది .. కంప్యూట్ రంగంలో ఈ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంతో విశాఖ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది .. ఇప్పటి వరకూ ముంబై, చెన్నై లోనే పరిమితమైన డేటా సెంటర్ లు ఇక విశాఖలోకి అడుగు పెట్టాయి .. విశాఖ నగరం ఇక భారత కొత్త డిజిటల్ గేట్ వేగా మారుతుంది .. భారత్ తో పాటు అంతర్జాతీయంగా వివిధ ప్రాంతాలకు ఈ ఏఐ డేటా సెంటర్ ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది .. సీఎం చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ నేతృత్వంలో డిజిటల్ ఇన్ ఫ్రా వేగంగా నిర్మితం అవుతుంది .. విశాఖ నగరం ఏఐ రివల్యూషన్ కు నాంది పలికింది .. 100 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలని అదానీ గ్రూప్ నిర్ణయించింది .. ఎక్కువ మంది ప్రజలకు, వాణిజ్యానికి, పరిశ్రమలకు ఏఐ సేవలు అందించాలన్నదే మా ఆలోచ.. జీత్ అదానీ,

## నర్సీపట్నం అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

### : మాజీ ఎమ్మెల్యేపై కొరుప్రోలు శ్రీను ధ్వజం

**నర్సీపట్నం, ప్రభాతవార్త**



పట్టణ అభివృద్ధిని అడ్డుకుంటూ, దేవాలయాల నిర్మాణానికి ఆటంకం కలిగిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తీరుపై నూకాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీను తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, శివపార్వతుల విగ్రహాల ఏర్పాటు విషయంలో మాజీ ఎమ్మెల్యే అభ్యంతరాలు వ్యక్తం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతుంటే, కావాలనే రాత్రి వేళల్లో వచ్చి పనులను అడ్డుకోవాలని చూడడం ఏంటని ఆయన ప్రశ్నించారు. నర్సీపట్నం వ్యాపారస్తులు, ప్రజలు బాగుపడటం మాజీ ఎమ్మెల్యేకు ఇష్టం లేదని, అందుకే ప్రతి పనిలోనూ అడ్డంకులు సృష్టిస్తున్నారని శ్రీను ఆరోపించారు. దేవుళ్ల విగ్రహాల ఏర్పాటును అడ్డుకోవడం మీ పార్టీ సిద్ధాంతమా అని ఆయన నిలదీశారు. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు తరిమి తరిమి కొడతారని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని అభివృద్ధికి సహకరించాలని, లేదంటే మోనంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. పట్టణంలోని ప్రతి వీధిలో డ్రైనేజీ పనులు, సిమెంటు రోడ్ల నిర్మాణం జరుగుతుంటే ఓర్వలేక ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళి కృష్ణ, డబ్బిరు శ్రీకాంత్, దనివిరెడ్డి మధు, గోవింద్ పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితకు స్వాగతంస్వాగతం పలికిన బోడపాటి,ఇందుకూరి

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ప్రభుత్వం తరఫున అధ్యయన యాత్రలో భాగంగా సింగపూర్‌లో వారం రోజుల పాటు పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు చేరుకున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు తో పాటు ఇందుకూరి రవిరాజు లు ఘనంగా స్వాగతం పలికారు.ఆమె రాక సందర్భంగా వారితోపాటు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో పాయకరావుపేట నియోజకవర్గం ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రికి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 1న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అధికారిక ప్రకటన



*- ఏపీకి రూ.10,134 కోట్ల రైల్వే కేటాయింపు*

*- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి*

**(ప్రభాతవార్త, విశాఖపట్నం)**

ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే రంగానికి కేంద్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ‘డబుల్ ఇంజిన్ సర్కార్’ కింద రాష్ట్రానికి ఈసారి రైల్వే బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.10,134 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. గతంలో ఏకీకృత ఆంధ్రప్రదేశ్‌కు కేవలం రూ.886 కోట్లు మాత్రమే లభించేవని, ప్రస్తుతం రాష్ట్రంలో అపూర్వమైన రైల్వే అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. మంగళవారం విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రూ.1.06 లక్షల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇవి రాష్ట్రాన్ని ప్రధాన ఆర్థిక కారిడార్లతో అనుసంధానం చేయడమే కాకుండా లాజిస్టిక్స్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో అమృత భారత్ / నవ నిర్మాణ పథకం కింద 74 రైల్వే

మిగతా 8..లో

## భారతదేశ డిజిటల్ ప్రయాణంలో

# నూతన అధ్యాయం ప్రారంభం

*- మన భవిష్యత్ నిర్మించడానికి వైజాగ్ సిద్ధంగా ఉంది*

*- 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖను తీర్చిదిద్దుతాం*

*- పదేళ్లలోనే విశాఖ శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది*

*- అద్భుతమైన ప్రయాణానికి ఇది ఆరంభం మాత్రమే*

*- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం*

*- విశాఖ నోవాటెల్ హోటల్‌లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్*



**విశాఖపట్నం, ప్రభాతవార్త**

ఈ రోజు కేవలం విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ‘భారతదేశ ఏఐ కారిడార్ ను ఉమ్మడిగా నిర్మించడం అనే అంశంపై గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్ లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత ‘దేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ కు ఇది కీలకమైన మలుపు. విశాఖపట్నం.. మనం ప్రేమగా వైజాగ్ అని పిలిచే ఈ నగరం సాధారణ నగరం కాదు.

మిగతా 8..లో

# క్యారియర్ ఎండీ సుందర్ నారాయణన్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



క్యారియర్ ఎండీ సుందర్ నారాయణన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఐటీ, లాజిస్టిక్స్, పారిశ్రామిక రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో క్యారియర్ సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. ఏఐడ్రివెన్ సొల్యూషన్స్ డిమాండ్‌ను తీర్చడానికి డేటా సెంటర్ కూలింగ్, ప్రిడిక్టివ్ బీజుతిది సిస్టమ్‌లకు అధునాతన మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి. స్పెసిఫికేషన్‌ల కోసం పెద్ద స్థాయి మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీతో గ్లోబల్ రిఫ్రిజరేషన్ కోల్డ్‌చైన్ ఎక్స్‌పోర్ట్ హబ్ ను ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఇంటిలిజెంట్ క్లైమేట్, ఎనర్జీ సొల్యూషన్లలో గ్లోబల్ లీడర్ గా ఉంది. బీజుతిది, రిఫ్రిజరేషన్, భవన ఆటోమేషన్ సిస్టమ్‌లను ప్రపంచవ్యాప్తంగా అందిస్తుంది. క్యారియర్ సంస్థ ఏప్రిల్ 2026 నాటికి 52.92 బిలియన్ల మార్కెట్ క్యాపిటల్ కలిగి ఉంది.

## ప్రపంచాన్ని గూగుల్ చూపిస్తే ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది..

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతి అభివృద్ధి పునాది చంద్రబాబు నాయుడు, అభివృద్ధికి అద్భుతమైన ప్రణాళిక రూపొందిస్తున్న విజనరీ చంద్రబాబు..దేశంలో నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రాన్ని తీసుకెళ్తున్న నేత చంద్రబాబు గూగుల్ రాకతో ఎక్కడికెళ్లిన విశాఖపట్నం పైనే చర్చ గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన సభలో

మిగతా 8..లో







vsp11:vsp11.qxd 28-04-2026 21:36 Page 1






## రూ.286 కోట్లతో అభివృద్ధి పనులు : కలెక్టర్



అరకులోయ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జలధార, జలహారతి 100 రోజుల ప్రణాళికలో భాగంగా చొంపి పంచాయతీ గెమ్మలివలసలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద నీటి భద్రత పెంపు కోసం జిల్లా వ్యాప్తంగా 3,767 పనులను దాదాపు 286 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ నిషాంతి.టి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జలధార జలహారతి పనులను జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఖండిత కందకాలను, నీటి కుంట రైతు ద్యాములను శంకు స్థాపన చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికి 200 రోజులకు పైగా వర్షాలు లేని పరిస్థితి ఉంటుందని, దీనివల్ల తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలను పునరుజ్జీవింపజేయడానికి, రైతులు పంటలు పండించడానికి, పశువులు తాగడానికి, చేపలను పెంచడానికి ఉపయోగించే చెరు వులను, వర్షపు నీరు భూమిలో ఇంకించడానికి, భూమి సారవంతం కొట్టుకుపోకుండా భూ సరిహద్దులో నిర్మించే కందకాలను, నీటి కుంటలను, సరిహద్దు కందకాలను, ఖండిత కందకాలు, వ్యక్తిగత ఎరువు గుంతలను, కమ్యూనిటీ కోసం మెట్ల కందక నిర్మాణాలకు ఈరోజు గెమ్మ లివలస గ్రామంలో శంకు స్థాపన చేసి ప్రారంభించామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ సియ్యారి దొన్ను దొర, అరకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొరి బొరి లక్ష్మి, డ్వామా పిడి విద్యాసాగర్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలకర్ణ, జిల్లా ఇంచార్జ్ అటవీ శాఖ అధికాణి ఉమామహేశ్వరి, పిడి డిఆర్డిఏ వి. మురళి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కరుణాకరణ్, పలు సాకల ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వేతనదారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన

పాడేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా పాడేరు ప్రధాన కేంద్రంలోని స్థానిక ఎస్పీ కార్యాలయంలో మహిళల, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాడేరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దీనబంధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ హాజరై మాట్లాడుతూ అధికారులు మహిళల రక్షణ, భద్రత అంశాలు మహిళలు సమాజంలో జాగ్రత్తగా ఎలా ఉండాలి, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, ప్రమాదాల నుంచి ఎలా తప్పించుకోవాలి అనే విషయాలపై అవగాహన ఎస్పీ కల్పించారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటిపై అమలులో ఉన్న చట్టాలు, బాల్య వివాహాలు జరిపితే తీసుకునే చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు ఆయన వివరించారు. అలాగే విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్ల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలపై పలు సూచనలు చేశారు. ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నోడల్ ఆఫీసర్ గౌరీశంకర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మ్యుటేషన్ పక్కా ప్రణాళికతో చేయాలి: జేసీ



పాడేరు,ఏప్రిల్28, ప్రభాతవార్త: మ్యుటేషన్ ప్రక్రియ పక్కా ప్రణాళికలతో చేయాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రెవెన్యూ, రీ సర్వే, పౌరసరఫరాల శాఖలతో పలు రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్స్ ప్రక్రియలో ముందస్తు నోటీసులు, ఆర్డర్లు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి మండలం నుంచి పది శాతం మ్యుటేషన్ ప్రక్రి య పరీక్షించమని జిల్లా రెవెన్యూ అధికారికి ఆదేశించారు. సీసీఎల్ఏ, స్పెషల్ సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాలో 1400 గ్రామాలు రీ సర్వే డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రీసర్వే ప్రక్రియ మొదలుపట్టే ముందు అన్ని మండలాల నుండి రికార్డ్స్ తెప్పించుకొని సబ్ కలెక్టర్ కార్యాల యం నందు ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ప్రక్రియ పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్ లో ఉన్న పాస్ బుక్స్ పంపిణీ సంబంధించి సంబంధిత గ్రామాల వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు జాయింట్ కలెక్టర్ కార్యాలయం కి వచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు లేనిచో షోకేస్ నోటీస్ జారీ చేస్తామని హెచ్చరించారు. పిజిఆర్ఎస్‌లో పెండింగ్‌లో ఉన్న పిటీషన్స్ నిర్దిష్ట సమయంలో స్పష్టం చేశారు. ముంచిపుట్టు మండలం జడిగూడ, దొరగూడ గ్రామాలకు సంబంధించి రెవెన్యూ రికార్డ్స్ వీఆర్వోని జాయింట్ కలెక్టర్ కార్యాలయం సమర్పించాలని ఆదేశించారు. ఐ వీ అర్ ఎస్ కాల్స్‌లో మ్యుటేషన్స్, రేషన్ పంపిణీ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఎలక్షన్స్‌కు సంబంధించి ఎలక్ట్రోరల్ మ్యాపింగ్, కొత్త ఓటర్స్ నమోదు, చనిపోయిన ఓటర్స్ తొలగించడం వంటి ప్రక్రియ నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ నెలలో పంపిణీ చేయవలసిన పాస్బుక్ పట్టాదారులు ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు పెట్రోల్ మరియు డీజిల్ నిలవలపై ఆందోళన చెందరాదని తెలియజేశారు. జిల్లాలో ఎప్పటికప్పుడు డీజిల్, పెట్రోల్ నెలలపై రెవెన్యూ పోలీస్ ఫోర్ సరఫరాల శాఖతో కలిసి సర్వే జరుగుతుందని తెలియజేశారు. ఫిల్లింగ్ స్టేషన్లో లేనియెడల ఇండెంట్ పెట్టంగానే త్వరితగత నిలవలు వస్తున్నాయని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఐటీడీఏ పి ఓ, ఇన్చార్జి సబ్ కలెక్టర్ ఆదిత్య వర్మ, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, ఎడి రి సర్వే కె ఈశ్వర్ దొర, జిల్లా పౌర సరఫరాల అధికారి వీ మోహన్, వర్చువల్ విధానంలో 11 మండలాల తాసిల్దారు, వీఆర్వోలు, వి ఎస్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి భక్తులకు అన్నసమారాధన

పాడేరు,ఏప్రిల్28, ప్రభాతవార్త: పాడేరు గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు మోదకొండమ్మ అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ ఛైర్మన్, శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గలఆదేశాల మేరకు మంగళవారం అమ్మవారి సన్నిధిలో గూబేరి మత్స్యరాజు కళ్యాణమ్మ కుమారుడు ప్రేమ్ సాగర్ సతీమణి శ్రావణి కుమారుడు మిథున్ కార్తికేయ నామకరణం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. మాజీ జడ్పీ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, బాకూరు పాండురాజు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, లకే రత్నాబాయ్, పలాసి రమణమ్మ,జంపరంగీ సత్తిబాబు, కూర రాము, కురస లక్ష్మయ్య, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో ఫేషియల్ హాజరుతో వేతనదారులకు తిప్పలు



డుంబ్రిగుడ, ఏప్రిల్ 28 (ప్రభాత వార్త): ఉపాధి హామీ పనుల్లో ఫేషియల్ హాజరు విధానంతో వేతనదారులకు ఇబ్బందులు పడుతున్నారని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ చెప్పారు. మండలంలోని గసభ పంచాయతీ లోగిలిలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి హామీ శ్రామికులతో ఉపాధి హామీ పనుల్లో ఫేషియల్ హాజరు విధానంలో చోటు చేసుకుంటున్నా సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విబిజి రామ్ గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు ఫేషియల్ హాజరులోని సాంకేతిక సమస్య వలన పూర్తిస్థాయిలో ఉపాధి వేతనదారులకుహాజరు నమోదు కావడం లేదనీ ఫేషియల్ అటెండెన్స్ పద్ధతి మార్చాలనీ డిమాండ్ చేశారు.మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్న శ్రామికులు పనులు చేపడుతూ సాంకేతిక సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారనీ చెప్పారు. ఈ ఫేసియల్ విధానం వలన ఉపాధి కూలీల పనులు ముందుకు కొనసాగడం లేదని చెప్పారు.ప్రభుత్వం ఇచ్చిన మెజార్మెంట్ ఒక్కరోజులో పూర్తికావడం లేదనీ, గతంలో ఉన్న విధానాన్నీ కొనసాగించాలనీ, అలాగే బకాయి పడ్డ కూలీల వేతనా లు విడుదల చేయాలనీ ఆయన కోరారు. ఉపాధి పనుల్లో ఫేషియల్ హాజరు విధానాన్ని రద్దు పరుస్తూ పాత విధానాన్ని కొనసాగించాలని నినాదాలు చేశారు.

## అరకులోయలో పారిశుధ్య కార్మికుల సమ్మెబాట




అరకు రూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : అందాల అరకలోయ పారిశుధ్య కార్మికుల సమ్మెబాటతో అధ్వానంగా మారుతుంది. కార్మికుల సమ్మె కారణంగా అరకులోయ ప్రధాన రహదారితో పాటు పురవీధుల్లో చెత్తాచెదారాలు పేరుకుపోతున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. రోజంతా పనిచేసే కార్మికులకు సకాలంలో జీతాలు అందకపోవడంతో విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెబాట పట్టారు. దీంతో అరకలోయలో చెత్తాచెదారాలు పేరుకుపోతున్నాయి. దీనివలన అరకులోయలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు జరుగుతుండడంతో అపారిశుద్ధం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారి చెత్తా చెదారాలతో పాటు, ఉత్సవాలకు వచ్చిన వ్యాపారులు చెత్తను రోడ్డు మీదే పార వేస్తుండడంతో అందాల అరకులోయ కాస్త అద్వానంగా మారింది. చెత్త చెదారాలు వలన దుర్వాసనలు వెదజల్లడంతో ఇటు శ్రీ వెంకన్న భక్తులు, అటు అందాల అరకులోయను తిలకించడానికి విచ్చేసిన పర్యాటకులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పాడేరు గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ



పాడేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్యవర్మ మంగళవారం పాడేరు శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ తనిఖీల్లో భాగంగా గ్రంథాలయానికి సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ పాఠకులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ వారికి కావలసిన అవసరాలను అడిగితెలుసుకున్నారు.పాఠకులు గ్రంథాలయం సమయ మార్పులు చేయమని పీఓ అధిత్యవర్మను కోరగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అమలకు అనుకూలంగా లేదని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మార్పు చేయవలసిందిగా పీఓ సూచించారు.పాడేరు శాఖ గ్రంథాలయం నిర్వహణపై ఐటిడిఎ పీఓ ఆదిత్య వర్మ సంతృప్తి వ్యక్తం చేసారు. గ్రంథాలయ శాఖ అధికారి, వి.మానస, సిబ్బంది పాల్గొన్నారు.

## 5జీ మొబైల్ ఫోన్లతో స్వయం సంఘాల సేవలతో పారదర్శకత



అరకు రూరల్,ఏప్రిల్ 28, ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పరిపాలనలో పారదర్శకతను, వేగాన్ని పెంచడం, క్షేత్రస్థాయిలో డిజిటల్ వ్యవస్థను పటిష్ట పరచడానికి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల పరిధిలో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు శామ్‌సంగ్ 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ చేస్తోందని జిల్లా కలెక్టర్ నిశాంతి.టి తెలిపారు. మంగళవారం అరకు లోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో డ్వాక్రా వివోఏ లకు రెండో విడత మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 1,50,000 మంది విఓఏ లకు ఈ ఫోన్లు అందుతున్నాయని శామ్‌సంగ్ 5జి మోడల్‌తో పాటు స్క్రీన్ గార్డ్, మొబైల్ కవర్, విధులకు అవసరమైన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు రిజిస్టర్లలో మాన్యువల్‌గా నిర్వహిస్తున్న రికార్డులు, ఖాతాల రిపోర్టింగ్‌ను ఇకపై డిజిటల్ రూపంలో సులభంగా నిర్వహించ వచ్చాన్నారు. విఓఏ ల పనితీరును మరింత మెరుగుపరచడానికి సాంకేతికతను జోడించడం చాలా అవసరమని పేర్కొన్నారు.పంపిణీ చేసిన మొబైల్ ఫోన్లు కేవలం అధికారిక కార్యకలాపాలకు, ముఖ్యంగా ఎస్‌హెచ్‌జి (స్వయం సహాయక సంఘాలు ) ఆర్థిక లావాదేవీల కోసమే వాడాలన్నారు. జిల్లా మొత్తం 13,316 మందికి శాంసంగ్ 5జీ ఫోన్ల అందజేయడం జరుగుతుందని, ఇకపై రిజిస్టర్ల స్థానంలో డిజిటల్ పద్ధతిలో అకౌంట్స్ నిర్వహించాలన్నారు. ఐటిడిఏ పాడేరు పరిధిలో ఇలాంటి సాంకేతిక మార్పులు రావడం వల్ల గ్రామీణ మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన మరింత వేగవంతం అవుతుందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ 1 ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర తెలిపారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన వివోఏ లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా మొబైల్ ఫోన్ లను అంద చేశారు. స్థానిక గిరిజన డ్వాక్రా ఉత్పత్తులను ప్రోత్సహించుటకు బాంబో వాటర్ బాటిల్ లను ఉత్పత్తి చేస్తున్న స్థానిక అరకు వ్యాలీ స్వయం సహాయక సంఘానికి పదివేల రూపాయలు ఆర్థిక రుణ సహాయంను వారి ఖాతాలో జమ చేస్తామన్నారు. అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొరి బొరి లక్ష్మి, డిఆర్డిఏ పిడి వి, మురళి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ హెచ్‌జి వివోఏలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు పోషక విలువలు విస్తరింపజేయాలి




డుంబ్రిగూడ, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త): పోషక విలువలు కలిగిన పాత విత్తనాలను వినియోగించి జీవం ఉన్న పంటలను విస్తరింపజేయాలని, సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయ్‌రామ్, ప్రముఖ ఆయు ర్వేద సిద్ధ వైద్యులు డా. రవివర్మ పిలుపునిచ్చారు. కిల్లోగూడలో సంజీవిని సంస్థ మంగళవారం నిర్వ హించిన 17వ పాత విత్తనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రసంగించారు. జీవ వైవిధ్యానికి అనువుగా ఆరోగ్య గుణాలు కలిగిన విత్తనాల ద్వారా పంటలను వేయాలన్నారు. సారవంతం కాని విత్తనాల వల్ల పంటలు వచ్చినప్పటికీ పక్షులు, పశువులు మనుగడ సాధించలేకపోతున్నాయన్నారు. దేశంలో 60 సంవత్సరాల క్రితం వచ్చిన హరిత విప్లవం ప్రభావం వలన భూసారం తగ్గి..నేడు పోషక విలువలు లేని పంట ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. దీంతో ఆరోగ్యానికి హాని కలిగి పలు వ్యాధుల బారిన పడే పరిస్థితి ప్రజలకు నెలకొంటుందన్నారు. ఈ నేపథ్యంలో పాత విత్తనాల పండుగ స్ఫూర్తితో జీవమున్న విత్తనాలతో పంటలను విస్తరింపచేయడానికి రైతులు చొరవ చూపాలన్నారు. ఆరోగ్యకర పంటల సంస్కృతిని కొనసాగించేందుకు జూన్ 5న కృష్ణాజిల్లాలో పాత విత్తనాల పండుగ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. రాయలసీమలో కూడా ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టే ఆలోచన ఉందన్నారు. వెయ్యి ఏళ్ళు బతకడం అంటే భవిష్యత్ తరాలకు మంచి జరిగే సంస్కృతిని, విధానాలను కొనసాగించడం అన్నారు. ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ అధ్యక్షులు డా. ఎం.ఆర్.ఎన్. వర్మ మాట్లాడుతూ దేశీయ వ్యవసాయానికి రసాయనాలు, క్రిమిసంహారక మందులు అవసరం లేదని, ఈ నేపథ్యంలో ప్రకృతి సేద్యం వైపు ఆసక్తి చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాచీన మూలాలు మరిస్తే నష్టం తప్పదని పేర్కొన్నారు. కరోనా ఎన్నో గుణపాఠాలు నేర్పడంతోపాటు ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను తెలియజేసిందన్నారు. నాగరికత పెరిగి కొద్దీ ఇబ్బందులు పెరుగుతున్నాయి. డబ్బు ఉన్న ఉపయోగం లేదు. కరోనా నష్టం ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత పెరిగింది. జీవన ఉన్న దేశి విత్తనాలు కాపాడుకొంటూ, విస్తృతంగా చిరు ధన్య పంటలకు రైతులు పునుకోవాలి ఆయన సూచించారు. అనంతరం విత్తనాల పండుగలు పాల్గొన్న రైతులకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. ఆచార్య రాజేందర్ ప్రసాద్, మన్మధరావు, సహో, పాత్రో, శ్రీనివాస, మాజీ సర్పంచ్ సీతారాం, ఎంపీటీసీ దేవదాస్, జాకబ్, ఆనందరావు, సత్యనారాయణ, సంజీవిని ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రతినిధులు వరలక్ష్మి, కిల్లో రామచంద్ర, రాజు పాల్గొన్నారు.

## రిపోర్టర్‌ను హత్యచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

పాడేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా వీ.కోట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కటినంగా శిక్షించాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా ఏపీయూడబ్ల్యూజే, పాడేరు,అరకు,చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు డిమాండ్ చేసారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియాపై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు రాశారనీ వీటిని తట్టుకోలేని వ్యక్తులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారని వారు ఆరోపించారు.పత్రికా విలేకరులపై జరుగుతున్న హత్యాకాండనుదాడులకు ప్రతిఒక్కరు ఖండిస్తూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టిన చర్యలు తీసుకోవాలని పత్రికా స్వేచ్ఛను కాపాడాలని జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.మీడియా స్వేచ కోసం భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని జర్నలిస్టులు కోరారు.

## ధారకొండ ప్రాంతంలో విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ పర్యటన



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త): దారకొండ పరిసర ప్రాంతాల్లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాస్ మంగళవారం పర్యటించారు. తొలుత ఆయన దారకొండలోని దారులమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దారాలగొంది గ్రామాన్ని సందర్శించి స్థానిక భక్తులు, గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న మంచినీటి సమస్య, రోడ్డు సౌకర్యం, అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ వంటి సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (శిబిరి) సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. హాస్పిటల్ పనితీరు, వైద్య సేవల లభ్యతపై డాక్టర్‌తో దాదాపు గంటసేపు సుదీర్ఘంగా చర్చించి ఆసుపత్రి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రామ్ కిరణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు గడుతూరి రాజ్ కోటి, మండల కార్యదర్శి వీరభద్రం మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ నిపుణులను శక్తివంతులను చేద్దాం : కలెక్టర్



డుంబ్రిగూడ, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త): వ్యవసాయ నిపుణులను శక్తివంతులు చేద్దామని నినాదంతో గోడ పత్రికను మంగళవారం డుంబ్రిగూడ మండలం కిల్లోగూడలో సంజీవని జీవన వాహిని వై విద్యాక్షేత్రంలో కెరియర్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం వారితో కలిసి అల్లూరి జిల్లా కలెక్టర్ టీ. నిశాంతి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ఆచారాలు సంస్కృతులు సాంప్రదాయాలు పరిరక్షించేందుకు, వ్యవసాయం విత్తనంలో ఆధునికత సాంకేతికత శిక్షణ కార్యక్రమం కెరియర్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం వారిచే రైతులకు శిక్షణ కార్యక్రమం త్వరలోనే జరుగు తుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, దేశీయ విత్తనాలు పరిరక్షించడం అంటూ అంశాలపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. హానికరమైన హైబ్రిడ్ విత్తనాలు ఫాస్ట్‌ఫుడ్స్‌కి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో మిల్లెట్, దుంపలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని సేవించాలని సూచించారు. 18 రాష్ట్రాల నుంచి వ్యవసాయ రైతులు వివిధ రకాల విదేశీ విత్తనా లను ప్రదర్శించారని,మొట్టమొదటి బహుమతిగా ఆంధ్రప్రదేశ్ నుండి 382 విత్తనాలు ప్రదర్శించి మొదటి స్థానంలో బహుమతి పొందగా రెండవ బహుమతిగా మహారాష్ట్ర నుండి 200 విత్తనాలు ప్రదర్శించి రెండో స్థానంలో తమిళనాడు నుండి 188 తృతీయ బహుమతిగా ప్రదర్శించి నిలిచి వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదగా జ్ఞాపికను అందజేశారు. సంజీవని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్టింగ్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ రాజి పచారి, సెక్రటరీ పి. దేవుళ్ళు, స్థానిక రైతులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## కుమ్మరపల్లిలో జలధార.. జలహారతి పనులు ప్రారంభం



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త) : జీకే వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని కుమ్మరపల్లి గ్రామంలో ఖిజలధారజల హారతిఖి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. సుమారు 9 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న చెక్ డ్యాం పూడికతీత పనులను టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కాలువలు వంటి జలవనరుల పునరుజ్జీవనం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పూడికతీత పనులతో పాటు గట్టు పటిష్టత, అలుగుల అభివృద్ధి, స్లూయిస్‌ల మరమ్మతు పనులను వేగవంతం చేస్తామన్నారు. ముఖ్యంగా కరువు ప్రభావిత ప్రాంతాలు, నీటి కొరత ఉన్న గ్రామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మండల స్థాయి నోడల్ అధికారులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో ఈ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజబాబు, టెక్నికల్ అసిస్టెంట్ నాగమణి, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, జనసేన పంచాయతీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు, టీడీపీ యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి డంబూరు చిట్టిబాబు పాల్గొన్నారు. మామిడి నాగేంద్ర, తెలుగు రైతు అధ్యక్షులు గురుమూర్తి, కార్యదర్శి రాజారావు, కొర్ర సుబ్బారావు, పేసా (శినిశీతి) కార్యదర్శి ఊలం బాబురావు, ఫీల్డ్ అసిస్టెంట్లు విష్ణు ప్రసాద్, బాలరాజు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరకులో సూర్యఘర్..ముఫ్త్ బిజిలీ యోజన



అరకు రూరల్, ఏప్రిల్ 28: ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. అరకు లోయ మండలం గరుడగుడ గ్రామం పెద్దలబుడు గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కార్యక్రమాన్ని కలెక్టర్ టి. నిష్నాతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద జిల్లావ్యాప్తంగా మొత్తం 10,102 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులను లబ్ధిదారులుగా గుర్తించారని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 20.20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. ఒక్కో కిలోవాట్‌కు సుమారు ..61,528 ఖర్చు అవుతుండగా, ప్రతి ఇంటికి దాదాపు ..1,23,057 విలువైన సోలార్ ప్యానెల్స్‌ను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందజేస్తున్నాయి అన్నారు. లబ్ధిదారులు ఎటువంటి ఖర్చు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గిరిజన ఇళ్లపై ఏర్పాటు చేసే ఈ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును వారి సొంత అవసరాలకు వాడుకోవచ్చుని, అదనంగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా గ్రామానికి, రైతులకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు శాశ్వతంగా తీరడమే కాకుండా, విద్యుత్ బిల్లుల భారం తగ్గి వారి సామాజికఆర్థిక పరిస్థితుల్లో విప్లవాత్మక మార్పులు రానున్నాయి స్పష్టం చేశారు. పర్యావరణ హితమైన సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, ప్రతి గిరిజన ఇల్లు స్వయంసమృద్ధి సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా ఈపిడిసిఎల్ ఎస్ ఇ జి ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరకు జి శ్రీనివాసరావు, జేఈ ముఖేష్, మరియు ఏ ఈ, మండల ప్రజా పరిషత్ అధికారి వి ప్రసాద్, స్థానిక మాజీ సర్పంచ్ పెట్టిలి దాసు బాబు, ఈపీడీసీఎల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల ఉసూరు.. ముఖ హాజరు పడక ఇక్కట్లు



గూడెం కొత్తవీధి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త).జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ముఖహాజరు నిబంధన గిరిజన గ్రామాల్లో వేతనదారులకు ఇక్కట్లకు గురి చేస్తోంది. పని ప్రదేశంలో పనికి ముందు పని తర్వాత ముఖహాజరు వేయాల్సి ఉంది. అయితే సాంకేతిక కారణాల దృష్ట్యా ముఖ హాజరు నమోదు కాకపోవడంతో పనికి వచ్చినా పనిచేయలేని పరిస్థితి ఎదురవుతోందని. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం పాములాయి గ్రామంలో మంగళవారం ఉదయం సుమారు 80 మంది వేతనదారులు ఉపాధి పని కోసం వచ్చారు. వారికి పని చేయడానికి ముందు ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ హాజరు వేయాల్సి ఉంది. సిబ్బంది వారికి ఫోన్లో ప్రత్యేక యాప్ ద్వారా తీసుకునేందుకు ప్రయత్నించగా సాంకేతిక సమస్య కారణంగా వారి హాజరు నమోదు కాలేదు. సుమారు రెండున్నర గంటల పాటు హాజరు కోసం వీచి చూసిన గిరిజనలు హాజరు పడకపోవడంతో పనిచేయకుండానే వెనుదిరగాల్సిన పరిస్థితి ఎదురయింది. గతంలో పనిచేసిన తర్వాత హాజరు నమోదు చేసుకునే వారని దానివల్ల ఇబ్బందులు లేవని తెలిపారు. ప్రస్తుతం ముఖ హాజరు మంచి నిర్ణయం అయినా మారుమూల గ్రామంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీనిపై ప్రభుత్వం అధికారులు ఆలోచన చేయాలని అక్కడి గిరిజనులు వేడుకుంటున్నారు.

## దామనాపల్లిలో జలధార.. జలహారతి పనులు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త): గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఖిజలధారజలహారితఖి కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణకు సంబంధించిన కందకాలు త్రవ్వే పనులను కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంపొందించడం, చెరువులను పునరుద్ధరించడం, నీటి సంరక్షణను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏప్రిల్ 2026 నాటికి ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో వేగంగా కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎం సతీష్,కె పల్లం నాయుడు, బి. నాగరాజు,జె. వెంకటేష్, కె. సతీష్,పంచాయతీ సెక్రెటరీ ఆర్.ఎస్.లక్ష్మి,వీఆర్వోలు ఏ. సత్తిబాబు,కె.వివేకానంద దొర , తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లాలో ఇంధన కొరతకు తెర

● రెండు రోజులుగా పల్నాడులో కలెక్టర్, జెసి సుడిగాలి పర్యటనలు ● మూడు పెట్రోల్ బంకులను సీజ్ చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ● రొంపిచెర్లలో మరో బంకును సీజ్ చేసిన జెసి సంజన సింహా

● నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలతో జిల్లా అధికారులు చర్యలు

**గుంటూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా అధికారులు తీసుకున్న పటిష్టమైన చర్యలతో జిల్లాలో డీజిల్ కొరత సమస్యకు తెరపడింది. గత రెండు రోజులుగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జాయింట్ కలెక్టర్ సంజన సింహా డీజిల్ కొరత సమస్యను పరిష్కరించేందుకు పెట్రోల్ బంకుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ పల్నాడు వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేశారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా ఇంధన అమ్మకాలు చేపడుతున్న నరసరావు పేటలోని శ్రీనిధి ఫిల్లింగ్ స్టేషన్, పిడుగురాళ్లలోని తిరుమల ఫిల్లింగ్ స్టేషన్, చిలకలూరిపేటలోని జనతా ఫిల్లింగ్ స్టేషన్‌లను కలెక్టర్ సీజ్ చేశారు. అదేవిధంగా నకరికల్లు అడ్డరోడ్డులో హెచ్‌పి పెట్రోల్ బంకు, పిడుగురాళ్ల మండలం కొండమోడు గ్రామంలో భారత్ పెట్రోలియం బంకు, పిడుగురాళ్లలో ఇండియన్ ఆయిల్ బంకు, నడికుడి మాచర్ల క్రాస్ రోడ్డులోని హెచ్ పి పెట్రోల్ బంకులను జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్ అందించాలన్నారు. డీజిల్ నిల్వలు, సరఫరా, రికార్డులను పరిశీలించారు. పెట్రోల్ బంకుల్లో స్వయంగా వాహనాలకు కలెక్టర్ పెట్రోల్ నింపారు. నరసరావుపేటలోని కైలాష్ ఫ్యూయల్ ఫిల్లింగ్ స్టేషన్, యోగానంద లక్ష్మి నరసింహ ఫిల్లింగ్ స్టేషన్, శ్రీ దత్త పెట్రోల్ బంకు, తిరుమల ఫిల్లింగ్ స్టేషన్‌లను జాయింట్ కలెక్టర్ సంజన సింహ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ క్రమంలో రొంపిచెర్లలోని గాయత్రి పెట్రోల్ బంకును తనిఖీ చేసిన జేసీ, నిబంధనలకు విరుద్ధంగా



అమ్మకాలు చేపడుతున్న వెంకట మురళీధర ఫిల్లింగ్ స్టేషన్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ ఇంధన కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమ వ్యాపారానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇంధన సరఫరాలో సమస్యలు ఉంటే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు తీసుకున్న చర్యలతో పల్నాడులో ఇంధన పంపిణీ సాధారణ స్థితికి చేరుకుంది. డీజిల్ నిల్వలు లేని బంకులు, నిల్వలు పూర్తిఅయ్యే బంకులను ముందుగానే గుర్తించి యుద్ధప్రాతిపదికన తీసుకున్న చర్యల ఫలితంగా మంగళవారం ఉదయం నుండి పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారుల రద్దీ తగ్గుముఖం పట్టింది. జిల్లావ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో డీజిల్ నిల్వలు సాధారణ అవసరాలకు సరిపడా ఉన్న కారణంగా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



## శ్రీ వరాహాలక్ష్మి నరసింహాస్వామిని దర్శించుకున్న సిఎం, కేంద్ర మంత్రులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం శ్రీ వరాహాలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. విశాఖలో గూగుల్ శంకుస్థాపన అనంతరం స్వామి దర్శనార్థం సింహాచలం చేరుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, ఎగ్జిక్యూటివ్ అధికారి జె.వెంకటరావు, అధికారులు అధికార లాంచనాలతో సంప్రదాయపద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం పండితులు వేద ఆశీర్వచనంతో పాటు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే, ఐటి, సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల నష్టనివారణ చర్యలు చేపట్టండి

● ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆదేశం



**విజయవాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులను అప్రమత్తం చేసి పంట నష్టం నివారణ చర్యలు చేపట్టాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి జెసి ఇలక్కియాతో కలిసి రెవెన్యూ, పౌరసరఫరాలశాఖ, వ్యవసాయశాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాలవర్షంతో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వరికుప్పలు తడవకుండా టార్పాలిన్‌లు కప్పాలని, నూర్పిడి చేసి కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ముఖ్యంగా తిరువూరు, గంపలగూడెం, ఏ.కొండూరు, పెనుగంచిప్రోలు, విజయవాడరూరల్ మండలంలోని అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి తగు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రైతులకు అవసరమైన గోనెసంచుల కొరత రాకుండా చూసి రైతులకు అవసరమైన మేరకు సరఫరా చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు వాహనాలను అందుబాటులో ఉంచాలని, మిల్లుకు తోలిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఏ ఒక్క రైతుకు నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయఅధికారి విజయకుమారి, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ టి.సతీష్, ఆర్‌డిఓలు రజనీకుమారి, పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రాగూర్ గ్రంధాలయం అభివృద్ధికి చేయూత

● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** విజయవాడ బందరురోడ్‌లోని ఠాగూర్ గ్రంధాలయం అభివృద్ధికి యంపి ల్యాడ్స్ నిధులు మంజూరు చేయటంతోపాటు గ్రంధాలయం అభివృద్ధికి చేయూతనందిస్తానని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) హామీ ఇచ్చారు. గ్రంధాలయంలో ఉచిత వేసవి శిక్షణా తరగతులను మంగళవారం ఉదయం చిన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఈ గ్రంధాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు తలమానికంగా ఉన్న ఈగ్రంధాలయంలో అదనపు వసతులు కల్పించి భవనం ఆధునీకరణకు కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి గ్రంధాలయాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. గ్రంధాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోటీపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు గ్రంధాలయాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. నేడు ఉన్నత స్థానాల్లో ఉన్న విద్యావంతులు ఎంతోమంది గ్రంధాలయాలను వినియోగించుకుని పైకి వచ్చారని తెలిపారు. తాను చిన్నతనంలో ఈగ్రంధాలయానికి ఎన్నోసార్లు వచ్చానని గుర్తుచేసుకున్నారు. ఈగ్రంధాలయానికి ఏఅవసరం ఉన్నా తనను సంప్రదించాలని సూచించారు. కృష్ణాజిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ యం.ఎస్.బేగ్ మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతుల్లో డ్రాయింగ్, క్రాఫ్ట్, తెలుగు, ధ్యానం, స్పోకేన్ ఇంగ్లీషు, చదరంగం, డాన్స్, పుస్తక సమీక్ష తదితర అంశాల్లో విద్యార్థులకు శిక్షణనివ్వనున్నట్లు చెప్పారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని పెద్దసంఖ్యలో శిక్షణా తరగతులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. గ్రంధాలయ అధికారి కె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఒపెక్ కూటమి నుంచి వైదొలుగుతున్న ఎమిరేట్స్



**అబూదాబి, ఏప్రిల్ 28:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికా దాడులు గల్ఫ్ దేశాల్లో చిచ్చురేపుతోంది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల కూటమి ఒపెక్‌నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కూటమి నుండి వచ్చేనెల ఒకటి నుంచి వైదొలుగుతున్నట్లు మంగళవారం ప్రకటించింది. గల్ఫ్‌దేశాలపై ఇరాన్ చేపట్టిన వ్యూహాత్మక దాడులే ఈ చిచ్చుకు ప్రధాన కారణం అని తేలింది. ఇరాన్ యుద్ధం, హార్ముజ్ జలసంధి స్తంభవంటి వాటితో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభాన్ని సృష్టించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్న తరుణంలో యూఏఈ ఈ నిర్ణయం తీసుకుంది.

తమ దీర్ఘకాలిక వ్యూహాత్మక, ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నట్లు యూఏఈ ప్రకటించింది. యూఏఈ చాలా కాలంగా ఈ రెండు కూటముల్లో భాగస్వామిగా ఉందని, ప్రపంచానికి భవిష్యత్తులో మరింత ఇంధన అవసరమవుతుందని, డిమాండ్ పెరుగుతుందని ఇంధన శాఖ మంత్రి సుహైల్ అల్ మజ్రూయి అన్నారు.

ఈ నిర్ణయం తీసుకోవడానికి ఇదే సరైన నిర్ణయమని ఎమిరేట్స్ భావిస్తుందని చెప్పారు. ఇరాన్ యుద్ధం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్ని దెబ్బతీస్తోంది. యూఏఈ తీసుకున్న ఈ నిర్ణయం చమురు ఎగుమతి చేసే కూటమి, దాని వాస్తవ నాయకుడిగా భావించే సౌదీ అరేబియాకు అతిపెద్ద దెబ్బగా అభివర్ణిస్తున్నారు.

# భారీగా పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

**భారంగా మారిన సాగు**

**ఎకరాకు రూ.8వేల మేర అదనపు భారం**

**ఒక్కో కాంప్లెక్స్ ఎరువు ధర రూ.250దాకా పెరిగిన వైనం**

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** పెరుగుతున్న రసాయన ఎరువుల ధరలు అన్నదాతలకు సాగును భారంగా మారుస్తున్నాయి. యూరియా, డిఏపి మినహా మిశ్రమ ఎరువల తయారికి ముడి సరుకు అవసరం కాగా ఆ ముడిసరుకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. అయితే ప్రస్తుతం పశ్చిమాసియా యుద్ధంతోపాటు ఎడతెగకుండా సాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో కాంప్లెక్స్ ఎరువుల ధరలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంప్లెక్స్ ఎరువుల ధరలు అమాంతం పెరిగాయి. గతంలో బస్తాకు రూ.200 నుంచి రూ.300 మేర పెరగడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఎరువుల ధరలు భారీగా పెరగడంతో రానున్న ఖరీఫ్ సాగు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కాంప్లెక్స్ ఎరువుల ధరలు ఎక్కువగా ఉన్నా యూరియా కలిపి అధిక మోతాదులో పంటలకు వేసేవారు. అయితే ఇప్పుడు యూరియాను ఎకరానికి రెండుబస్తాల చొప్పున మూడు దఫాలుగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాల్సి రావడంతో కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం చడీ చప్పుడు లేకుండా కాంప్లెక్స్ ఎరువుల ధరలను పెంచడంతో ఎకరా సాగుకు రైతు అదనంగా రూ.8వేల మేర భారాన్ని మోయాల్సి వస్తోంది. కాంప్లెక్స్ ఎరువుల్లో ఎక్కువగా 20:20:13ను రైతులు వినియోగిస్తారు. అయితే గతంలో ఈ ఎరువు ధర తక్కువగా ఉండడంతో రైతులు ఎక్కువగా వినియోగిస్తుంటారు. ప్రస్తుతం ఈ ఎరువు ధరను కూడా పెరగడంతో అన్నదాతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు**

20:20:13 పాత ధర (50కిలోల బస్తా)కు రూ.1500ఉండగా ప్రస్తుతం రూ.1800కు పెరిగింది. అదేవిధంగా 16:20:013 ధర రూ.1400 నుండి రూ.1750కు , 14:35:14 ధర రూ.2150 నుండి రూ.2350కు, 15:15:15 ధర రూ.1650 నుండి రూ.1950కు, 10:26:26 ధర రూ.1950 నుండి రూ.2025కు, ఎస్ఎస్‌పి రూ.615 నుండి రూ.775కు, పొటాష్ (ఎంఒపి) రూ.1850 నుండి రూ.1975కు, 16:16:16 ధర రూ.1675 నుండి రూ.2050కు, 12:32:16 ధర రూ.1850 నుండి రూ.1950కు, 24:24:0 ధర రూ.2000 నుండి రూ.2200కు పెరిగింది.

ఇప్పటికే పలు ఆర్థిక, ప్రకృతి సవాళ్ల మధ్య సేద్యాన్ని నెట్టుకొస్తున్న అన్నదాతలకు పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు ఆశనిపాతంగా మారాయి. మరో నెలా పదిహేనురోజుల్లో వానాకాలం సాగు ప్రారంభం కానుంది. పంటలకు వివిధ పోషకాలు అందించేందుకు రైతులు యూరియా, డిఏపితోపాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులను వినియోగిస్తుంటారు. అయితే భారీగా పెరిగిన ఎరువుల ధరలు అన్నదాతలను బెంబేలెత్తిస్తున్నాయి.

# పుట్టినతేదీ ధ్రువీకరణకు ఆధార్ ప్రామాణికం కాదు

## యుఐడిఎఐ వివరణ




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ఆధార్‌ను కేవలం గుర్తింపు పత్రంగానే పరిగణిం చాలని, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంగా కాదని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆధార్ కార్డులో పుట్టిన తేదీ (డీవోబి) ముద్రించి ఉన్నప్ప టికీ, దానిని అధికారిక పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంగా పరిగణించ కూడదని స్పష్టం చేస్తూ ఆధార్ యూజర్స్ ఏజెన్సీ లు, ఈకేవైసీ యూజర్స్ ఏజెన్సీలకు యుఐడిఎఐ లేఖ రాసింది. ఆధార్ అనేది ఒక వ్యక్తి యొక్క గుర్తింపును ధ్రువీకరించడానికి ఉద్దేశించినది మాత్ర మేనని యుఐడిఎఐ వివరించింది.

ఆధార్ నమోదు సమయంలో వినియోగదారులు ఇచ్చే సమాచారం లేదా స్కూల్ సర్టిఫికేట్లు, పాస్‌పోర్ట్ వంటి పత్రాల ఆధారంగా పుట్టిన తేదీని నమోదు చేస్తారు. ఒకవేళ వినియోగదారుడి వద్ద ఎలాంటి అధికారిక పత్రాలు లేకపోతే, వారి వయసు అంచనా ఆధారంగా సిస్టమ్ ఆటోమేటిక్‌గా ఆ ఏడాది జనవరి 1వ తేదీని పుట్టిన తేదీగా తీసుకుం టుంది. అందుకే ఇది అన్ని వేళలా కచ్చితమైనది కాదని సంస్థ స్పష్టం చేసింది. ఆధార్ కార్డు సమర్పించిన వ్యక్తి, బయోమెట్రిక్ డేటా ప్రకారం అతను అసలైన వ్యక్తి అవునా కాదా అనే విషయాన్ని మాత్రమే ఆధార్ ధ్రువీకరిస్తుంది. సెంట్రల్ డేటా రిపోజిటరీతో ఈ సమాచారాన్ని మ్యాచ్ చేసి గుర్తింపును నిర్ధారిస్తుంది కానీ, పుట్టిన తేదీని వెరిఫై చేయదు. సంక్షేమ పథకాలు, సబ్సిడీలు లేదా ఇతర సేవల కోసం పుట్టిన తేదీని నిర్ణయిం చడంలో ఆధార్‌ను వాడుకోవాలా వద్దా అనే అంశం ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు లేదా ఏజెన్సీల నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుం దని యుఐడిఎఐ తెలిపింది. ఆధార్ కార్డులోని అన్ని రూపాలు అంటే ఫిజికల్ కార్డ్, ఈఆధార్, మాస్క్డ్ ఆధార్, ఆఫ్‌లైన్ ఎక్స్ఎంఎల్, క్యూఆర్ కోడ్ వంటివి వ్యక్తి గుర్తింపు, చిరునామా ధృవీకరణకు కచ్చితంగా ఉపయోగపడతాయని వివరించింది. దీంతో ఇకపై పుట్టిన తేదీ ధృవీకరణ కోసం బర్త్ సర్టిఫికేట్, స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ లేదా పాస్‌పోర్ట్ వంటి డాక్యుమెంట్లు మాత్రమే ప్రామాణికం కానున్నాయి.

## కేజ్రీవాల్ బాటలోనే మనీష్ సిసోడియా



మనీష్ సిసోడియా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ రూట్లోనే ఆ పార్టీ నేత మనీష్ సిసోడియా వెళ్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వరణ కాంత శర్మ ముందు హాజరు కాబోనన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఇవాళ జస్టిస్ స్వరణ కాంతకు లేఖ రాశారు.

జస్టిస్ స్వరణ శర్మ కోర్టులో ఈ కేసు ముందు హాజరుకాబోనని కేజ్రీవాల్ సోమవారం ఓ లేఖ రాసిన విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ ఆయన హాజరుకాబోనన్నారు. అయితే అదే తరహాలో మంగళవారం సిసోడియా కూడా లేఖ రాశారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని సిసోడియా పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియపై తనకు నమ్మకం లేదన్నారు. ఇంకా ఆయన తన లేఖలో తీవ్ర విమర్శలు కూడా చేశారు. మీ పిల్లల భవిష్యత్తు తుషార్ మెహతా చేతుల్లో ఉందని సిసోడియా వ్యాఖ్యలు చేశారు. సిసోడియా చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థతో పాటు రాజకీయా విభాగాల్లోనే తీవ్ర చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి.

తన కేసులో న్యాయవాదిని పెట్టుకోను అని, సత్యాగ్రహ బాటలో నడవనున్నట్లు సిసోడియా పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం 2025లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోరంగా ఓడిపోయింది. అనూహ్యంగా ఈ కేసును గత ఫిబ్రవరి 27న ట్రయల్ కోర్టు కొట్టేసింది. కేజ్రీవాల్ సహా అందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. అయితే తీర్పుపై సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తు న్నారు. ఆమె ఆర్ఎస్ఎస్ సానుభూతిపరురాలని అలాగైతే ఈ కేసులో తమకు న్యాయం జరగదని.. విచారణ నుంచి తప్పించాలంటూ హైకోర్టు లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్‌ను ఏప్రిల్ 20న ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. అయితే ఆ న్యాయమూర్తి ముందు హాజరుకాబోనని తేల్చి చెబుతూ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లేఖ రాశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్ విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి మరోదఫా బాధితుల విచారణ మొదలయ్యింది. ఈ కేసులో రెండు నెలల క్రితం మొదటి ముద్దాయి ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు కస్టడీ విచారణ తరువాత బాధితుడి విచా రణ జరగడం ఇదే తొలిసారి. యుగతులసి ఫౌండేషన్ అనే సంస్థకు చైర్మన్‌గా వున్న శివకుమార్‌ను బంజారాహిల్స్‌లో గల కమాండ్ కంట్రోల్ మంగళవారం రెండు గంటల పాటు విచారించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ ఎసిపి వెంకటగిరి శివకుమార్‌ను విచారిం చారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో శివకుమార్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు కేసు విచారణ సమయంలో వెలుగు చూసింది. శివకు మార్‌తో పాటు అనేక మంది ఫోన్‌లను అప్పట్లో ప్రభాకర్ రావు బృందం ట్యాపింగ్ చేసినట్లు నిర్దారణ అవడంతో బాధితుల్లో కొందరిని ఇదివర కే విచారించి వారి వాంగ్మూలం తీసుకున్నారు. అయితే ఈ కేసు విచారణ పూర్తయి ఒకసారి ఛార్జిషీట్ కూడా దాఖలైన తరువాత బాధితుల వా ంగ్మూలం తీసుకోవడం సంచలనం రేపింది. కాగా విచారణ తరువాత మీడియాతో మాట్లాడిన శివకుమార్ ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు తీ రు అంతు చిక్కడం లేదని తెలిపారు. ఈ తరహా విచారణతో ఒరిగేది ఏమీ వుండబోదని ఆయన తెలిపారు. విచారణ సందర్భంగా మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు అధికారులు తెలిపారని, ఇందుకు నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు కారణమని వారన్నట్లు శివకుమార్ తెలిపారు. ఇందులో నిజం వుండివుండవచ్చని ఆయన తెలిపారు.

ఇదిలా ఉండగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి వచ్చే వారం మరికొందరు బాధితులను విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించారు.



## మసాజ్ ముసుగులో వ్యభిచారం

**గుంటూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** మసాజ్ ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని నగరాలులో లోటస్ సెలూన్ అండ్ స్పా సెంటర్‌పై ఎస్పీ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో మసాజ్ ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న లోటస్ సెలూన్ అండ్ స్పా సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో మసాజ్ సెంటర్ నిర్వాహకుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన మోకాళ్ళ వంశీగా గుర్తించారు. ఆర్గనైజర్ వంశీతోపాటు మరో వ్యక్తిని, ముగ్గురు మహిళలను నల్లపాడు పోలీస్టేషన్‌కు తరలించి పోలీసులు విచారణ చేస్తున్నారు.



## దుర్గమ్మ సేవలో సిఎస్ సాయిప్రసాద్

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ఇఓ వికె శీనా నాయక్ వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



లబ్దిదారులకు ఇళ్ళపట్టాలు అందచేస్తున్న విప్ యార్లగడ్డ వెంకట్రావ్

## సొంత ఇళ్లులేని పేదలకు ఇళ్ళస్థలాలు

● ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** గన్నవరం నియోజకవర్గంలో స్వంత ఇళ్ళులేని పేదలందరికీ ఇళ్ళస్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ భూ క్రమబద్ధీకరణ-2025 పథకం కింద గన్నవరం మండలం వెదురుపావులూరు గ్రామానికి చెందిన 19మంది, వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన 52మంది లబ్దిదారులకు ఇళ్ళపట్టాలను మంగళవారం సాయంత్రం గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో యార్లగడ్డ అందచేసారు. వీరితోపాటు మరో 31మందికి పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేసారు. ఈసందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చటమే తన ప్రథమ ప్రాధాన్యతగా పేర్కొన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివశిస్తున్న పేదలకు శాశ్వత హక్కు కల్పించటం కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. మంత్రి నారా లోకేష్ చొరవతో జిఓ-30ద్వారా పేదలకు ఆస్తిహక్కు కల్పించటంతోపాటు, రిజిష్ట్రేషన్ ఛార్జీలు సైతం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. పారిశ్రామికవాడలను అభివృద్ధి చేయటంతోపాటు, రహదారుల పునర్నిర్మాణం, తాగునీటి వనరులు, పాఠశాల అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి పాత లైన్‌ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయటంతోపాటు, అవసరమైన చోట్ల ఉపకేంద్రాల నిర్మాణం చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. యువతకు ఏఐలో నైపుణ్యశిక్షణ ఇచ్చేందుకు కేసరపల్లిలో ఏఐ ట్రైనింగ్ కేంద్రాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసి ంహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్‌బాబు, వైస్ యంపిపి కొమ్మరాజు సుధీర్, టిడిపి నాయకులు గూడపాటి తులసీమోహన్, దొంతు చిన్న, జనసేన, బిజేపి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పెళ్లింట.. చావు బాజాలు

**ధన్వాడలో విషాదం, పెళ్లి కుమారుడు ఆత్మహత్య**

**ధన్వాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** పెళ్లి సందడి నడుమ సంతోషంగా కళకళలాడాల్సిన ఓ ఇల్లు ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. పెళ్లి బాజాలు మోగాల్సిన వేళ చావు బాజాలు మోగిన ఈ హృదయ విదారక ఘటన ధన్వాడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ధన్వాడలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న రాజోలి మల్లేష్(21) సోమవారం అర్ధరాత్రి చెట్టు కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. మల్లేష్‌కు బుధవారం పెళ్లి జర గాల్సి ఉండగా, కుటుంబంలో పెళ్లి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. బంధువులు, స్నేహితులు ఇంటికి చేరు కుని పెళ్లి సంబరాలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ విషాదం చోటు చేసు కోవడం అందరినీ షాక్‌కు గురిచేసింది. మంగళవారం పెళ్లికూతురిని తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్న కుటుంబంలో ఇలాంటి ఘటన జరగడంతో ఆనందం కన్నీళ్లలో కలిసిపోయింది. పెండ్లి పందిరి వేయాల్సిన ఇంట్లో మృతదేహం చూసి కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయమై ఎఎస్ఐ ఖలీల్ మాట్లాడుతూ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట ఏరి యా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల అసలు కార ణాలు తెలియాల్సి ఉందని, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నామని చెప్పారు.



రాజోలి మల్లేష్ (ఫైల్)

## జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల రక్తదాన శిబిరం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 28 ప్రభాత వార్త : యువతకు ఆదర్శంగా నిలుస్తూ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే హీరో జూనియర్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు (మే 20) సందర్భంగా అభిమానులు 43 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా 43 కేంద్రాలలో వరుసగా 43 రోజుల పాటు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 21వ రోజు రక్తదాన శిబిరాన్ని ఇచ్ఛాపురంలో నిర్వహించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ అభిమానుల సంఘం కార్యదర్శి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానికంగా ఉన్న ద్వారక హాస్పిటల్‌లో డాక్టర్ ఉలాల శేషు యాదవ్ సహకారంతో బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు, రోగులకు అవసరమైన రక్తాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానుల కార్యదర్శి సందీప్ రెడ్డి మాట్లాడుతూ తమ అభిమాన హీరో పుట్టినరోజును సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడగలగడం అభిమానులందరికీ గర్వకారణం అని అన్నారు. అనపాన శ్రీరామ్, దండిక శంకర్, సంతోష్ జాను, ఉగేందర్, తిరుపతి తారక్, శేష, దశరథ్, పురుషోత్తం, పత్రిల గిరి, లక్ష్మీనారాయణ తదితర అభిమానులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి రూ.25 వేల ఆర్థిక సాయం




పాతపట్నం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : రౌతులక్ష్మీపురంలో మంగళవారం స్వర్గీయ పారశెల్లి సరస్వతి 46వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె జ్ఞాపకార్థం ఒక విశిష్ట సేవా కార్యక్రమాన్ని రామరాజు చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించారు. రౌతులక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న సింగం జ్యోతి అనే విద్యార్థిని చదువులో రాణిస్తున్నప్పటికీ, పేదరికం కారణంగా ఇబ్బందులు పడుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆ విద్యార్థినికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. పాఠశాల సహోపాధ్యాయులు బి.చిన్నబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అంపోలు మధుబాబు, రెడ్డి వెంకటరావు, టంకాల ధర్మారావుల చేతుల మీదుగా సదరు విద్యార్థినికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పారశెల్లి రామరాజు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడం మనందరి బాధ్యతని, ఈ ఆర్థిక సహాయం జ్యోతి భవిష్యత్తు చదువులకు ఎంతో దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అంపోలు మన్మధరావు, సురవరపు లోకేశ్వరరావు, బొంగు శ్రీరాములు, కొయిబర్తి కోటేశ్వరరావు, తోటాడ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు అంపోలు రమేష్, విద్యార్థిని తల్లిదండ్రులు, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు. సామాజిక స్పృహతో రామరాజు మాష్టారు చేస్తున్న సేవలను గ్రామస్థులు ఈ సందర్భంగా కొనియాడారు.

## ప్రభుత్వ పథకాలు ఖచ్చితంగా ఆదివాసీలకు అందాలి



సీతంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆదివాసీలకు ఖచ్చితంగా అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కె.హరిబాబు స్పష్టం చేశారు. మంగళవారం శంభంలో నల్సా సంవాద్ ఆదివాసీలు సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం పథకం, 2025 పైన అవగాహన కల్పించారు. అందరికీ న్యాయం చేయడానికి న్యాయపరమైన అన్ని హక్కులు కల్పించాలని ఉద్దేశంతోనే అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు వలన బాలికలు జరిగే అనర్థాలు, సమస్యలను గూర్చి వివరించారు. బాల్య వివాహం చేయించే ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదు. పిల్లల పట్ల ఎక్కువ సమయం తల్లి తండ్రులు కేటాయించడం వలన పిల్లలకు తల్లిదండ్రులకు అవినాభావ సంబంధం కలిగి పిల్లలు చేరువలో ఉంటారని సూచించారు. చిన్నతనంలోనే పెళ్లి చేసి పిల్లల యొక్క బంగారు భవిష్యత్ నాశనం చెయ్యొద్దు అన్నారు. న్యాయపరంగా ఎటువంటి సమస్యలు ఉన్న 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోను చేసినట్లయినా లేక స్థానిక జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎం.శామ్యూల్ ప్యానల్ న్యాయవాది, వి.పద్మ వీఆర్వో, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి లయన్స్ గ్రూప్ ఆర్థిక సాయం



కవిటి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: బి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన సుందరరావు ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధితో పోరాడి ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. రోజువారీ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సుందరరావుపై వృద్ధ తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు పిల్లలతో పాటు భర్తను కోల్పోయిన అక్క, ఆమె కుమారుడు ఆధారపడి ఉండేవారు. ఆయన మరణంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది. విషయం తెలుసుకున్న శాలినపుట్టుక లయన్స్ గ్రూప్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి రూ.7,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ గ్రూపసభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.

## ఘనంగా 19 వ షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం



ఆముదాలవలస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : కట్యాచారులపేట గ్రామంలో వెలసియున్న శ్రీ శిరిడి సాయి ఆలయం 19వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుండి అభిషేక పూజలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరియు మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను గ్రామ మాజీ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు ప్రారంభించారు. అంతకుముందు పైడి కృష్ణారావు, భారతి దంపతులచే శ్రీ సమర్థ సద్గురు సాయినాధుని మొదటి పూజ, పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి శ్రీ సీతారాముల భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలకు చెందిన ఐదువేల మంది భక్తులు ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎన్ని రామచంద్రావు, పరిసర ప్రాంత గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా వీవోఏలకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ

సంతకవిటి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు మంగళవారం సంతకవిటి మండల కేంద్రంలో డ్వాక్రా వీఓఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసారు. సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, మండల టీడీపీ సీనియర్ నాయకులు మొయ్య నారాయణపుడు, ఎంపీడీవో సురేష్ కుమార్, ఏపిఎం పాల్గొన్నారు.

## గ్రామ దేవత ఉత్సవాల్లో ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : హరిశ్చంద్రపురం, రేగుపాడు గ్రామాల్లో జరుగుతున్న గ్రామ దేవత అసిరితల్లి అమ్మవారు సిరిమాను ఉత్సవాలకు ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ హాజరయ్యారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లాలోని హరిశ్చంద్రపురం, రేగుబాడు గ్రామాలలో గ్రామ దేవతలు అసిరితల్లి, పాలపోలమ్మ తల్లి ఘటాల పండుగ మహోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరిచంద్రపురం, రేగుపాడు గ్రామాల దేవతల ఆలయాలను సందర్శించి దేవతల ఆశీస్సులు పొందారు. ఆయా గ్రామాలకు చెందిన పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వెంకన్న తృతీయ వార్షికోత్సవానికి భక్తులు తరలిరండి

సీతంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సీతంపేటలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం తృతీయ వార్షికోత్సవం ఈనెల 30న నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ తోమాల సహస్రనామార్చన నివేదన 9 గంటలకు విశేష కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి అన్న ప్రసాద వితరణ నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు : తహసీల్దార్



వీరఘట్టం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఇంధన కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహశీల్దారు ఏ.సాయి కామేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన వీరఘట్టంలోని పెట్రోల్ బంకులను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బంకుల్లోని ఆయిల్ స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పెట్రోల్ మరియు డీజిల్ నిల్వల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంధన సరఫరా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పెట్రోల్ బంక్ దగ్గర ఒక వీఆర్ఓ నియమించడం జరిగిందన్నారు. ఎక్కడా స్టాక్ అయిపోకుండా, అవసరమైనప్పుడు వెంటనే ఇండెంట్ పెట్టి సరఫరాను పునరుద్ధరించాలని యాజమాన్యాలకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎల్లప్పుడూ తగిన మోతాదులో నిల్వలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు, ప్రజలు పుకార్లను నమ్మవద్దని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## రెవెన్యూ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టండి



వీరఘట్టం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : మండలంలో రెవెన్యూ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని తహశీల్దారు ఎ.సాయి కామేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో వీఆర్వోలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు అన్నివేళలా రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. రైతులు, ప్రజలు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యలు లేని మండలంగా వీరఘట్టం ఉండాలని ఆయన గట్టిగా నొక్కి ఒక్కానించారు. ముఖ్యంగా భూ సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించి ప్రజల మన్ననలను అందుకోవాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ సకాలంలో రెవెన్యూ సమస్యలను ముగించాలని ఆయన సూచించారు. సమావేశంలో వీఆర్వోలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులు తనిఖీ చేసిన ఆర్డీవో



రణస్థలం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మండలంలోని కోష్ట, పాతర్లపల్లి, పైడిభీమవరం పెట్రోల్ బంకులను మంగళవారం శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయి ప్రత్యూష తనిఖీ చేశారు. సి సి కెమెరాల ద్వారా బంకుల్లో పెట్రోల్, డీజిల్ పంపిణీ చేసిన తీరును ఆమె పరిశీలించారు. పెట్రోల్, డీజిల్‌ను ప్రజలకు అందుబాటులో ఉండేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పెట్రోల్, డీజిల్‌ను ప్రక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని పెట్రోల్ బంక్ యజమానులకు హెచ్చరించారు. ప్రతీ పెట్రోల్ బంకు వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బందిని నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. పెట్రోల్, డీజిల్ స్టాక్ సరిపడా ఉన్నప్పటికీ సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలు ఆధారంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వలన ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని అందువలన ప్రజలు భయాందోళనలకు గురికాకుండా ఉంటే పరిస్థితి మెరుగుపడుతుందని ఆమె తెలిపారు. తనిఖీలో తహసీల్దార్ కిరణ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## బాల్య వివాహాల బాధ్యత మనదే

సీతంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మన్యంలో బాల్యవివాహాలు నిర్మూలించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సి.మధుసూదన్ స్పష్టం చేశారు. మంగళవారం సీతంపేట మండలంలో ఆయన పర్యటించారు. కురాసింగి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని ఏ విధంగా అమలు చేస్తున్నారు అనే దానిపై తల్లిదండ్రులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఏ ఒక్క బాల్య వివాహం జరక్కుండా చూసే బాధ్యత గ్రామస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ పవర్ స్వప్నిల్ జగన్నాథ్. ఏపీఓ జి.చిన్నబాబు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ తోట కనకదుర్గ, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, వివో ఐసిఎస్ ప్రసాదరావు, లీగల్ ఆఫీసర్ పి.శ్రీధర్, ఎస్.నాయుడు, హరికృష్ణ, అల్లు కృష్ణారావు. ఎస్సై వై.అమ్మన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లను పరామర్శించిన 'పేడాడ'



ఆమదాలవలస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి బాధాకరమని రాష్ట్రానికి తీరని లోటని ఆమదాలవలస జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ రామ్మోహన రావు అన్నారు. నాదెండ్ల భాస్కరరావు మృతి చెందడంతో ఆయన కుమారుడు , రాష్ట్రమంత్రి, జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించారు. హైదరాబాదులోని నాదెండ్ల భాస్కరరావు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, సానుభూతి వ్యక్తం చేశారు.

## మేడే పోరాట స్ఫూర్తిని చాటండి : సీఐటీయూ




కొత్తూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మే మొదటి తేదీన నిర్వహించే అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మేడే) వేడుకలను ఘనంగా నిర్వహించి, మంగళవారం కొత్తూరు మండల పరిధిలోని గురండి గ్రామంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో విజయవంతం చేయాలని సీఐటీయూ కన్వీనర్ పనస రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం వీరోచిత పోరాటాలు చేసి, ప్రాణత్యాగాలకు వెరవకుండా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. కార్మికులు తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను ప్రస్తుత పాలకులు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మేడే వేడుకల్లో భాగంగా కొత్తూరు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన, పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కార్మిక నాయకులు బాలరాజు, లక్ష్మణ్, వెంకన్న, మోహన్, రవి, ధర్మారావు, లింగం నాయుడు, శ్రీను, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శిచిన 'కలమట'



కొత్తూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన కార్యకర్తలు, అభిమానుల కుటుంబాలను మాజీ శాసనసభ్యుడు కలమట వెంకటరమణమూర్తి మంగళవారం పరామర్శించారు. ఈ పర్యటనలో భాగంగా మాతలకి చెందిన కుటుంబ అభిమాని గార కూర్మారావు, జోగిపాడుకి చెందిన అభిమాని కరణం పాపయ్య ఇటీవల మరణించడంతో వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే కార్లెమ్మ గ్రామానికి చెందిన ఎద్దు దాసునాయుడు మాస్టర్ సతీమణి, కొత్తూరు మండల కేంద్రానికి చెందిన గులివిందల తిరుపతిరావు మృతి చెందడంతో వారి ఇళ్లకు వెళ్లి ఆయా కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అధైర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి .. ఆపన్నులకు అండ : ఎమ్మెల్యే




పాతపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలో తమ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.3,34,573 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. పాతపట్నం మండలం కాగువాడ గ్రామానికి చెందిన జయంతి అప్పోకు రూ.91,390, పొట్నూరు షణ్ముఖరావుకు రూ.67,479 లు, బద్దుమర్రి గ్రామానికి చెందిన పొట్నూరు గజపతికు రూ.52,009, కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన గొల్లంగి ప్రకాశరావుకు రూ.48,734, మెట్టూరు గ్రామానికి చెందిన పోతల ఆదిలక్ష్మికి రూ.32,756, ఎల్.ఎన్.పేట మండలం కరకవలస గ్రామానికి చెందిన చింతాడ శ్రీనివాసరావుకు రూ.42,205 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హత ఆధారంగానే నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా తన దృష్టికి వచ్చిన వెంటనే స్పం దించి, ప్రభుత్వానికి సిఫారసు చేసి ఈ నిధులు విడుదల చేయించామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## హరిశ్చంద్రపురంలో ఘనంగా సిరిమాను ఉత్సవాలు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : హరిశ్చంద్రపురంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తోన్న సిరిమాను ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యంగా మంగళవారం సిరిమాను మధ్యాహ్నం మూడు గంటలకు గ్రామం ప్రారంభంలో సెగిడి వీధిలో ప్రారంభమై లక్షలాది భక్తులు మధ్య అంబ రాన్ని తాకే విధంగా ఆనందోత్సవాలతో నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ముర్రాటలతో చల్లదనం చేస్తూ ఇంటింటికి దమ్మల వారిచే పూజలు నిర్వహిస్తూ మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల నుంచి గ్రామాల్లో వీధి దీపాలతో అలంకరణలు చేసి, రోజుకో కార్యక్రమంతో గ్రామస్తులంతా ఏకమై వైభవోపేతంగా నిర్వహిస్తూ మంగళవారం అత్యంత ప్రాధాన్యత క్రమంలో సిరిమానుకు పూజలు నిర్వహిస్తూ వేటలు, మొక్కులు చెల్లించారు. ఆఖరి రోజు అయిన బుధవారం రోజు కూడా బంధుమిత్రులతో అన్నసంతర్పాలు చేస్తూ కార్యక్రమాన్ని ముగిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్నో ఏళ్లకు ఒకసారి నిర్వహించే ఈ కార్యక్రమం గ్రామంలో ప్రతి ఒక్కరు తనదైన శైలిలో ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా నిర్వహించడం అందరిని ఒక తాటి పైకి తెచ్చింది. కనుల పండగగా నిర్వహించే ఈ కార్యక్రమం పూర్వీకుల ఆచారంగా వస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది సీ.ఐ శ్రీనివాస రావు, ఎస్.ఐ సత్యనారాయణల నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అసిరి తల్లి సిరిమానోత్సవాల కమిటీ సభ్యులు సైతం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కార్యక్రమాల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ పాత తరాన్ని తలపించే విధంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదపడ్డారు.

## అమ్మవార్లకు చల్లదనం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : నిమ్మాడలో వెలిసియున్న ఊరమ్మతల్లి, పాతపట్నం అమ్మ వారు, అసీరమ్మ తల్లిలను మంగళవారం వందలాదిమంది మహిళలు ముర్రాటలతో వెళ్లి అమ్మవార్లకు చల్ల చేశారు. పెద్దఎత్తున మహిళలు ముర్రాటలతో వెళ్లి అమ్మవార్లకు చల్ల చేసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం వేసవిలో జరిగే ఈ ఎండల వారాలలో భాగంగా మంగళవారం గ్రామంలోని అన్ని దేవతలకు చల్ల చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఉత్సవాల్లో పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, ఎంపిటిసి సభ్యురాలు, కింజరాపు లలిత కుమారి, సర్పంచ్ కింజరాపు సురేష్, కింజరాపు ప్రభాకరరావు, ప్రభుత్వ న్యాయవాది కింజరాపు కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు కృష్ణతో పాటు గ్రామ పెద్దలు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కిమ్స్ వైద్యుల అద్భుత చికిత్స ! ...తెగిపడిన వేళ్లకు పునర్జన్మ




శ్రీకాకుళం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : నగరం లోని కిమ్స్ ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన వైద్య విజయాన్ని సొంతం చేసుకున్నారు. ప్రమాదవశాత్తు వేళ్లు తెగిపోయి ఆవేదనతో వచ్చిన బాధితుడికి అత్యాధునిక రీకన్‌స్ట్రక్టివ్ ప్లాస్టిక్ సర్జరీ ద్వారా తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చి భరోసా కల్పించారు. గార మండలానికి చెందిన ఓ వ్యక్తి మాంసం కోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కత్తి తగిలి చూపుడు వేలు, బొటన వేలు పూర్తిగా వేరు పడ్డాయి. తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాధితుడిని కుటుంబ సభ్యులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అతనితో పాటు ఆ వేళ్ళని కూడా తీసుకు వచ్చారు.పరిస్థితిని సమీక్షించిన ప్లాస్టిక్ సర్జరీ విభాగం నిపుణులు డాక్టర్ బుల్లి బోయిడి నేతృత్వంలోని బృందం తక్షణమే రంగంలోకి దిగింది. అత్యంత క్లిష్టమైన ఈ పునర్నిర్మాణ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, తెగిపోయిన వేళ్లను తిరిగి అతికించారు. ప్రస్తుతం బాధితుడి చేతి పనితీరు మెరుగుపడిందని, రోగి కోలుకుంటున్నారని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా కిమ్స్ డైరెక్టర్ గూడెన సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి చేరుకుంటే ఇలాంటి లింబ్ సేవింగ్ సర్జరీల ద్వారా తెగిపోయిన అవయవాలను తిరిగి కాపాడుకోవచ్చని సూచించారు. గతంలో ఇలాంటి చికిత్సల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు శ్రీకాకుళం కిమ్స్‌లోనే అధునాతన సాంకేతికత, నిపుణులైన వైద్య బృందం అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన వైద్య బృందాన్ని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

## గంజాయి కేసులో ఒకరు అరెస్టు



శ్రీకాకుళం, ఏప్రిల్28, ప్రభాతవార్త: బారువ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. నిరంజన్ మాలిక్ అనే వ్యక్తి లిథు నాయక్ వద్ద సుమారు 3.135 కిలోల గంజాయి స్వీకరించి, దానిని సరోజ్ నాయక్ వద్దకు తరలించేందుకు ప్రయత్నించాడు. ఈ గంజాయి మూడు ప్యాకెట్లుగా, బ్రౌన్ కలర్ ప్లాస్టర్‌తో చుట్టబడిన స్థితిలో ఉండగా, వాటిని నలుపు, నీలం రంగుల బ్యాక్‌ప్యాక్‌లో పెట్టుకుని రైలు ద్వారా తరలించేందుకు బయలుదేరాడు. ఈ క్రమంలో మంగళవారం పలాస రైల్వే స్టేషన్‌కు వస్తుండగా, బారువ పోలీస్ స్టేషన్ ఎస్సై ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా, అనుమానాస్పదంగా కనిపించిన నిరంజన్ మాలిక్‌ను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. పోలీసులు అతని వద్ద నుండి 3.135 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్, రూ.100 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారని సోంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మంగరాజు తెలిపారు.



## డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని పలు దుకాణాల్లో గంజాయి, తదితర నిషేధిత మత్తు పదార్థాల కోసం స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుండి వచ్చిన డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీ చేపట్టారు. అయితే ఎలాంటి మత్తు పదార్థాలు లభ్యం కాలేదు.

LIC HFL
LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

(రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన సెక్షన్ 13(4) క్రింద సర్ఫేసి యాక్ట్, 2002 (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత/లుకు దిగువ పేర్కొనబడిన బకాయి సొమ్ములు, తదుపరి వడ్డీ / వ్యయాలు మొ||నవి సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

1. ఋణగ్రహీత పేరు : శ్రీమతి కింతలి మంగ మరియు శ్రీ కింతలి గోపి కృష్ణ, లోన్ అకౌంట్ నెం : 712100002789, ఏరియా ఆఫీస్ : విజయనగరం, డిమాండ్ నోటీసు తేది : 15.12.2025 (డిమాండ్ నోటీసును తేది.24.02.2026 న ఆంధ్రప్రభ మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రికలలో ప్రచురించడమైనది.) బకాయి మొత్తం : రూ.25,39,004.26/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) + తేది.16.12.2025 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 27.04.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం యొక్క రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, శ్రీకాకుళం మండలం, చాపురం పంచాయతీ, బలగా గ్రామం యొక్క సర్వే నెం.56/1 నందు విస్తీర్ణం 245 చ||గ||లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 30.625 చ||గ||లు లేదా 25.605 చ||మీ||ల స్థలం నందు ప్లాట్ నెం.12 తో ఉన్న "అర్నా ఎన్‌క్లేవ్" గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 1065 చ||అ||లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.G-2 తో కలదు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.16 & 17 తో ఉన్న బిల్డింగ్స్, పడమర: లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 11 దక్షిణ భాగంతో ఉన్న బిల్డింగ్, దక్షిణం: ప్లాట్ నెం.13 తో ఉన్న బిల్డింగ్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. G-2 యొక్క హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, మెట్లు & లిఫ్ట్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

ఇప్పటి నుండి "సెక్యూర్డ్ ఆస్తులు" అని పిలువబడును.
పైన పేర్కొన్న ఋణగ్రహీతలు, సదరు బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ పైన తెలిపిన ఆస్తిని పైన పేర్కొన్న తేదీలో లాంఛనాత్మకంగా స్వాధీనపరచుకున్నారని తెలియచేయడమైనది.
ప్రత్యేకముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన పైన పేర్కొనబడిన బకాయి మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి. సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీతలు తమ యొక్క తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.
తేది.27.04.2026 న నా స్వహస్తములతో కంపెనీ ముద్రతో జారీచేయబడినది.

తేది.27.04.2026, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

29-4Pg9th cheli.qxd:29-4Pg9th cheli.qxd 1/1/02 6:29 AM Page 1





# స్వదేశంలో వద్దన్నవి, విదేశంలో ముద్దన్నారు !

'పసుపు పాల'పై ఆస్ట్రేలియా భామిని మనోగతం భారత దేశంలో వద్దనుకున్న 'పసుపు పాల'ను విదేశాల్లో డాలర్లు పెట్టి కొంటున్నారని ఆస్ట్రేలియా నివాసి స్మిథ సోషల్ మీడియా వేదికగా చెప్పారు.ఆమె పదహారణాల భారతీయ మహిళ. ఆమె తన అనుభవాలను భారతీయతతో పోల్చి చూసుకున్నారు. భారతదేశంలో "టూ దేశీ"గా చెప్పుకునే అంశాల విదేశాల్లో "ప్రీమియం"గా మారుతున్నాయని, స్వదేశీ ఔన్నత్యాన్ని ఎంతో గొప్పగా చెప్పజూసారు. మన పాతబడిన సంప్రదాయాలను మరో దేశం ఎంతో ఆధునికమైనవి గాను, అమూల్యమైనవిగానూ భావించడమంటే భారతీయత ఎంత సృజనాత్మకమైనదో జగద్విదితమే! " ఇక్కడ పాతకాలం పద్ధతులని ముద్ర వేసిన వాటికే, విదేశాల్లో ఎంతో విలువ ఇస్తున్నారు" అని స్మిథ అభిప్రాయపడ్డారు. "ఒకప్పుడు మా అమ్మ ఇంట్లో రోజూ పసుపు పాలు చేసి ఇచ్చేది. కానీ, నేను తాగకుండా తప్పించుకునే దాన్ని. అవే పదార్థాలు, అవే పాలు, అదే వెచ్చ దనం.. ఇప్పుడు పరమానందంగా అనిపిస్తోంది. అప్పట్లో నాకు నచ్చేది కాదు" అని ఆమె గుర్తు చేసుకున్నారు. స్వదేశంలో ఉన్నప్పుడు మనం తేలికగా తీసుకునే ఎన్నో సంప్రదాయాలు, అలవాట్లకు విదేశాల్లో ఎంత విలువ ఉందో ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న అనుభవాలు వినదగినవిగా ఉన్నాయి. ఇన్స్టాగ్రామ్‌లో ఆమె షేర్ చేసిన వీడియోలో. తన అనుభవాలను పంచుకున్నారు. ఒకరోజు తన ఇంటి సమీపంలోని కేఫ్‌కు వెళ్లగా, అక్కడ 'టర్మరిక్ లాటే' కోసం జనం క్యూలో నిల్చోవడం చూశా. దాని ధర 8 డాలర్లు పలకడం వున్నాను. ఇంకేముంది బిత్తర పోయానంది. ఆ క్యూలో తను కూడా నిల్చున్నప్పుడు ఒక విషయం గుర్తుకొచ్చి ఇబ్బందిగా అనిపించిందని ఆమె చెప్పారు.ఇదే తరహాలో మరో ఉదాహరణను వివరించారు. కూడా పంచుకున్నారు. ఇంట్లో ఎవరూ పట్టించుకోని ఓ చేనేత దుపట్టా ఉండేదని, కానీ అలాంటి వస్తువులే ఇప్పుడు విదేశాల్లోని స్టోర్లలో అధిక ధరలకు అమ్ముడవుతున్నాయన్నారు. ఇక్కడ పాతకాలం పద్ధతులనుకున్న వాటిని విదేశాల్లో ఎంతో గౌరవించడం చూస్తుంటాం. ఇవీ ఆమె మనతో పంచుకున్న విశేషాలు. ◻

**మన చేతి వేళ్ళు మన వ్యక్తిత్వాన్ని సూచిస్తుందని నమ్ముతారా!? నమ్మాల్సిందే! అలా వేలు చూపిస్తూ మాట్లాడే ఆడవారి గురించి కొన్ని అభిప్రాయాలు, దురభిప్రాయాలు కూడా ఉంటాయి.**



# చూపుడు వేలు వ్యక్తిత్వానికి ఆనవాలు!

అవేమిటంటే..సమాజంలో వ్యక్తులు మాట్లాడే తీరు, వారి శరీర భాష కొన్ని విధాలైన వ్యక్తిత్వాన్ని ప్రతి బింబిస్తుంటాయి.ముఖ్యంగా కొందరు ఆడవారు మాట్లాడేటప్పుడు చూపుడు వేలును చూపిస్తూ మాట్లాడటం మనం తరచూ గమనిస్తుంటాం. ఈ అలవాటు కొందరికి సహజంగానే వస్తుంది, మరి కొందరికి అవగాహనా రాహిత్యం వల్ల వస్తుంది. అదొక ప్రవర్తనా శైలి! చూపుడు వేళు చూపిస్తూ మాట్లాడటం సాధారణంగా ఒక విషయాన్ని బలంగా చెప్పాలని భావించినప్పుడు కనిపిస్తుంది. ఇది మాట్లాడే వ్యక్తి తన మాటపై నమ్మకం ఉందని, ఎదుటి వారు దానిని సీరియస్గా తీసుకోవాలని కోరుకుంటు న్నారని సూచిస్తుంది. కొందరికి అది అహంకారంగా లేదా గౌరవం లేని విధంగా అనిపించవచ్చు. అందుకే, మన చేతి సంజ్ఞలు కూడా మనలోని అంతరంగాన్ని సూచిస్తాయి. అయితే, అదే సమయంలో ఇది కొన్నిసార్లు ఆజ్ఞాపూర్వకంగా లేదా కొంచెం కఠినంగా కూడా అనిపించవచ్చు. అప్పుడే ఇబ్బంది . దీనిని ఆత్మవిశ్వాసం సూచికగా భావించవచ్చు. తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తపరచాలనే ఉద్దేశంతో ఇలా మాట్లాడుతారు. కానీ మరికొన్ని సందర్భాల్లో, ఇది అసహనం, ఆగ్రహం లేదా ఎదుటివారిపై ఆధిపత్యం చూపాలనే భావనను కూడా తెలియ జేస్తుందనే అభిప్రాయం వెల్లడవుతుంది. సామాజికంగా చూస్తే, ఈ విధమైన శరీర భాషను అందరూ ఒకే విధంగా అర్థం చేసుకోరు. కొందరికి ఇది ధైర్యంగా అనిపిస్తే, మరి మాట్లాడే టప్పుడు సౌమ్యంగా, స్పష్టంగా, గౌరవంతో మాట్లాడటం చాలా ముఖ్యం. చేతి సంజ్ఞలు సహజంగా ఉండాలి. కానీ అవి ఎదుటివారికి అసౌకర్యం కలిగించకుండా చూసుకోవాలి. ముఖ్యంగా కుటుంబం, ఉద్యోగ స్థలం లేదా సామాజిక వేదికల్లో మన ప్రవర్తన ఇతరులపై ప్రభావం చూపుతుంది. మొత్తానికి, చూపుడు వేళు చూపిస్తూ మాట్లాడటం ఒక చిన్న అలవాటు అయిన ప్పటికీ, అది మన వ్యక్తిత్వంపై ఒక ప్రత్యేకమైన ముద్ర వేస్తుంది. అందువల్ల, అవసరమైతే మన ప్రవర్తనను సరిచేసుకోవడం, మరింత సమతుల్యంగా వ్యక్తీకరించడం మంచిది. ◻

# రమణ మహర్షి



భారతదేశ ఆధ్యాత్మిక చరిత్రలో రమణ మహర్షి బోధనల ప్రధాన సారాంశం ఏమిటంటే సత్యం బయట వెతకాల్సినది కాదు. అది మనలోనే ఉంది. మనసు ప్రశాంతంగా మారినప్పుడు, ఆ సత్యం స్వయంగా వెలుగుతుంది. ఆయన జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది: బాహ్య ప్రపంచంలో ఆనందం కోసం వెతకడం కాకుండా, మనలోకి ప్రయాణం చేయాలి. ఆత్మను తెలుసుకోవడమే నిజమైన విముక్తి. ఆయన, పదహారేళ్ల వయసులో ఒక ఆత్మానుభూతి అను భవం పొందారు. 'మరణం అంటే ఏమిటి?" అనే ప్రశ్నను లోతుగా పరి శీలిస్తూ, తనలోని అసలు 'నేను' శాశ్వతమైనదని గ్రహించారు. ఆ అనుభవం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. రమణ మహర్షి మహా సమాధి పొందినా ఆయన బోధనలు, ఆయన చూపిన మార్గం, ఈ రోజుకీ అనేక మందికి ప్రేరణగా నిలుస్తు న్నాయి. చివరిగా చెప్పాలంటే శ్రీ రమణ మహర్షి ఒక గురువు మాత్రమే కాదు; ఆయన ఒక నిశ్శబ్ద విప్లవం. ఆత్మను తెలుసుకోవాలనుకునే ప్రతి ఒక్కరికీ ఆయన మార్గం ఒక శాశ్వత దీపం లాంటిది. ◻



## చెలి చిట్కా

◷ ఆవుపాలతో తయారయ్యే తాజామజ్జిగ వాతం, పైత్యం, కఫం మూడింటిని తగ్గిస్తుంది. ◷ శరీరంలో యూరిక్ ఆసిడ్‌వలన కలిగేముప్పు ఆవుమజ్జిగ తొలగిస్తుంది. ◷ నియమబద్ధంగా ప్రతీరోజూ ఆవుమజ్జిగ తాగుతుంటే హాయిగా నిద్రపడుతుంది. ◷ పుల్లని ఆవుమజ్జిగ శరీరానికి రాసుకుంటే చర్మం శుభ్రపడమేగాక నిగనిగలడుతూ ఉంటుంది. ◷ పుల్లని ఆవుమజ్జిగ తలకు రాసుకుంటే జుట్టును శుభ్రపరచటమేకాక వెంట్రుకలు నిగనిగలాడుతఊూఏఏ జుట్టు ఉడిపోవడం తగ్గుతుంది. ◻

# వేసవిలో సహజ స్క్రబ్



పెళ్లిళ్ల సీజన్ కావడంతో.. కాబోయే వధువులు షాపింగ్‌లూ, స్నేహితులతో పార్టీలూ అంటూ తరచూ బయటే తిరగాల్సి వస్తుంది. దీంతో తీరా వివాహ సమయానికి ముఖం కళావిహీనంగా మారుతుంది. ఇలాంటప్పుడు చర్మం పునరుత్తేజం పొందడానికి ఈ సహజ స్క్రబ్‌లు మేలు చేస్తాయి. ఎండ ప్రభావానికి చర్మం నిర్జీవంగా మారిందా? కప్పు అరటిపండు గుజ్జుకి చెంచా చక్కెర కలిపి ముఖానికి రాసి రుద్దండి. ఇలా పది నిమిషాలు చేసి శుభ్రం చేస్తే చాలు. ఇందులో ఉండే విటమిన్ ఎ,బి,ఇ పొటాషియం వంటి పోషకాలు చర్మంపై మృత కణాలను తొలగించి మృదువుగా మారుస్తుంది. రెండు చెంచాల కాఫీ పొడిలో కాస్త తేనె కలిపి ఓ పదినిమిషాల పాటు ముఖాన్ని రుద్దండి. కాఫీ స్క్రబ్ ముఖంపై ఉన్న దుమ్ము ధూళి మృతకణాలను సులువుగా తొలగిస్తుంది. చర్మాన్ని బిగుతుగా చేసి, ప్రకాశవంతంగా మారుస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌లో కొన్ని పాలు, తేనె, గులాబీనీళ్లు కలిపి ముఖానికి రాయాలి. మునివేళ్లతో కనీసం పది నిమిషాలైనా రుద్దిచల్లటి నీటితో కడగాలి. ఇలా చేయడంవల్ల మొటిమలు, మచ్చలు తగ్గ చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది. కప్పు కలబందలో రెండు చెంచాల చక్కెర, నిమ్మను కలిపి ముఖానికి స్క్రబ్ చేయాలి. ఇది కంటికింద నల్లటి వలయాలను దూరంచేసి, చర్మాన్ని తేమగా ఉంచుతాయి. ◻

# క్యాప్సికం చట్నీ



**కావలిసినవి :**

క్యాప్సికం : 3 (ఎరుపు ఆకుపచ్చ పసుపు పచ్చ రంగువి ఒక్కొక్కటి చొప్పున) మినప్పప్పు: ఒక టేబుల్ స్పూన్ శనగపప్పు: ఒక టేబుల్ స్పూన్ ఆవాలు: టేబుల్ స్పూన్ మెంతులు: పావు టేబుల్ స్పూన్ ఎండు మిరపకాయలు: ఐదారు చింతపండు గుజ్జు: టేబుల్ స్పూన్ (లేదా) టమాటాలు: నాలుగు కొత్తిమీర: నాలుగు రెబ్బలు ఇంగువ: చిటికెడు ఉప్పు: తగినంత

**తయారు విధానం:** ముందుగా క్యాప్సికంను శుభ్రంగా కడిగి సన్నటి ముక్కలుగా తరిగి పక్కన పెట్టుకోవాలి . పొయ్యి మీద బాణలి పెట్టి అందులో నూనె వేసి, మినపప్పు శనగపప్పు, ఆవాలు, ఎండుమిరపకాయలు, మెంతులను వేసి వేయించుకోవాలి. కాస్త ఇంగువ కూడా జోడించాలి. అవి తీసి పక్కన పెట్టుకున్నాక, అదే నూనెలో ఇందాక సన్నగా తరిగి పెట్టుకున్న క్యాప్సికం ముక్కలను వేసుకొని మగ్గనివ్వాలి. అందులో పులుపు కోసం, మన ఇష్టాన్ని బట్టి చింతపండు రసం కానీ లేదా టమాటా ముక్కలను కానీ వేసుకోవాలి. ఇప్పుడు పోపు చేసిన పప్పుల్ని మిక్సీలో పొడిలా పట్టుకోవాలి. అందులోనే మగ్గించి పెట్టుకున్న క్యాప్సికం ముక్కలను కూడా వేసి తగినంత ఉప్పు కూడా కలిపి కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. తీశాక సన్నగా తరిగిన కొత్తిమీర చల్లుకుంటే రుచికరమైన క్యాప్సికం పచ్చడి రెడీ! ◻

# తెర



# 'కింగ్100'లో టబు

కింగ్ నాగార్జున, రా. కార్తీక్, అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్ఠాత్మక చిత్రం కింగ్100లో జాయిన్ అయిన టబు కింగ్ నాగార్జున 100వ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ King100 అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటోంది. దర్శకుడు రా. కార్తిక్ ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతుండగా, నాగార్జున సినీ ప్రయాణానికి పర్ఫెక్ట్ సెలబ్రేషన్‌గా ఈ ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ తెచ్చేలా నటి టబు కీలక పాత్రలో జాయిన్ అయ్యారు. ఆమె ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొంటున్నారు. నాగార్జున, టబులది సూపర్ హిట్ కాంబినేషన్. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. నాగార్జున– టబు కాంబినేషన్ లో 'నిన్నే పెళ్లాడతా', 'ఆవిడ మా ఆవిడే' వంటి విజయవంతమైన చిత్రాలు ప్రేక్షకులని అలరించాయి. 'శిశింద్రీ' లో కూడా ఆమె ప్రత్యేకంగా కనిపించారు. ఇప్పుడు King100లో వీరి రీయూనియన్ మరో సారి ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయబోతుంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీ నటులు, సాంకేతిక బృందం వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించ నున్నారు.

# ChiruBobby2 లుక్ టెస్ట్ పూర్తి



మెగాస్టార్ చిరంజీవి, మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లి, ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ChiruBobby2 లుక్ టెస్ట్ పూర్తి ఫస్ట్ ఫోటో రిలీజ్ మెగాస్టార్ చిరంజీవి మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లితో కలిసి మెగాస్టార్ చేస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ రీజువి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తు న్నారు. ChiruBobby2 చిత్రానికి సంబంధించిన లుక్ టెస్ట్ విజయవంతంగా పూర్తయింది. లుక్ టెస్ట్ చూస్తుంటే మెగాస్టార్ పవర్‌ఫుల్, స్ట్రైకింగ్ లుక్‌లో కనిపించ బోతున్నారని స్పష్టమవుతోంది. ఇప్పటికే విడుదలైన హార్డ్ హిట్టింగ్ కాన్సెప్ట్ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. చిరంజీవి కొత్త షేడ్‌లో కనిపించనున్నట్లు పోస్టర్ హింట్ ఇచ్చింది. 'వాల్తేర్ వీరయ్య' బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవిబాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మాస్ ఎంటర్టైన్మెంట్‌ను తనదైన స్టైల్‌లో అద్భుతంగా అందించే బాబీ కొల్లి, ఈసారి మెగాస్టార్ కోసం మరింత ఇంటెన్స్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశారు. చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్‌ను మరింత ఎలివేట్ చేసేలా స్క్రిప్ట్ సిద్ధమైతోంది. ఈ కాంబో నుంచి హైఆక్టేన్ ఎంటర్టైన్మెంట్ ప్యాకేజ్ రాబోతుంది.త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ముహూర్తం, రెగ్యులర్ షూటింగ్ వివరాలను మేకర్స్ ప్రకటించనున్నారు. అభిమానులు, సినీప్రేక్షకులు ఈ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ అఫీషియల్ లాంచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# 'గోదారి గట్టుపైన' ట్రైలర్ లాంచ్

సుమంత్ ప్రభాస్, సుభాష్ చంద్ర, అభినవ్ రావు, రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ 'గోదారి గట్టుపైన' బ్యూటి ఫుల్ లవ్ స్టోరీ రూరల్ ఫ్యామిలీ డ్రామా ట్రైలర్ లాంచ్ సినిమా టోగ్రాఫర్ సాయి సంతోష్ గోదావరి అందాలను అద్భుతంగా చూపించగా, నాగ వంశీ కృష్ణ సంగీతం కథను మరింత ఎలివేట్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ.. మేము 'ఫేమస్' సినిమాకు మీరు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. ఈ సినిమాకి కూడా అలాగే ఆదరణ ఇవ్వాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ సుభాష్ చంద్ర మాట్లాడుతూ.. ఈ ట్రైలర్ మీకు నచ్చడం చాలా ఆనందంగా ఉంది. తరాలు మారినా ప్రేమ మాత్రం మారదు. ప్రొడ్యూసర్ అభినవ్ రావు మాట్లాడుతూ.. ఈ ఈవెంట్‌కి వచ్చిన అందరికీ థాంక్స్. సుభాష్ చాలా అద్భుతంగా సినిమా తీశాడు. అవుట్‌పుట్ విషయంలో చాలా హ్యాపీగా ఉన్నాను. సుమంత్ అద్భుతంగా నటించాడు. చివరి 40 నిమిషాలు చాలా భావోద్వేగంగా ఉం టాయి. మే 8 తర్వాత ఈ సినిమా గురించి ఇంకా ఎక్కువగా మాట్లాడుకుందాం. హీరోయిన్ నిధి ప్రదీప్ మాట్లాడుతూ.. ఈ సినిమా నా జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయే అనుభవం.'మాయ్య పాత్ర అందరికీ నచ్చుతుంది. రేణు మాట్లాడుతూ..ఈ సినిమాలోమహాలక్ష్మి ్మ పాత్ర చేశాను. రాజీవ్ కనకాల మాట్లాడుతూ.. థియేటర్‌లో ఏసీ లేకపోయినాఈ సినిమా చుస్తున్నప్పుడు చల్లగా అనిపిస్తుంది . ఇది గ్యారెంటీ. ట్రైలర్ చాలా బాగుంది. సుభాష్ మంచి పాత్ర ఇచ్చారు.దేవి ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్.



# 'స్పిరిట్' మే 8న విడుదల

8th వండర్ సినిమా బ్యానర్ పై రవిబాబు సత్య ప్రకాష్, చిత్రం శీను, గడ్డం నవీన్, జూనియర్ రాజశేఖర్, సుజాత, మయూరి, డాలి నటీనటులుగా సిహెచ్ రవీంద్ర నాథ్ దర్శకత్వంలో ఒక గొర్రెలు కాచుకునే భార్య భర్తల అయిన చిన్నబోయిన రైతు నర్సమ్మ వెంకటేశ్వర్లు కలిసి నిర్మించిన చిత్రం స్పిరిట్. వీరికి చదువు రాకపోయినా ఆర్టిస్టులను పెట్టుకుని తన కొడుకుతో తీసిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. నటుడు నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ : మనసులో భయం ఉంటే అది స్పిరిట్‌గా ఉంటుంది.. అది లేకపోతే మనల్ని చూసి స్పిరిట్ పారిపోతుంది. ప్రముఖ దర్శకుడు వి. సముద్ర మాట్లాడుతూ.. స్పిరిట్ అనగానే ప్రభాస్ చేస్తున్న టైటిల్ గుర్తొస్తుంది. అంత మంచి టైటిల్‌తో చేస్తున్న నరసమ్మ చేస్తున్న స్పిరిట్ అనే సినిమా ఈ రోజున వాళ్ళలో మొదలైంది నిర్మాత రామ్ దాస్ మాట్లాడుతూ..రైతులైన నర్సమ్మ, వెంకటేశ్వర్లు లు సినిమా తీసి మా దగ్గరకు వచ్చారు. కొడుకు నాతో మా అమ్మ కూలి పని చేసి కోటి రూపాయలతో సినిమా చేశాము అని చెపితే ఆశ్చర్యపోయి వాళ్ల మాటలకు నేను బెండ్ అయ్యాను. చిత్ర నిర్మాతలు చిన్నబోయిన రైతు నర్సమ్మ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ : ఈరోజు నేను ఇక్కడికి రావడానికి చాలా కష్టపడ్డాను నాకున్న గొర్రెలను అన్ని అమ్ముకొని సినిమా తీశాము.చిత్ర దర్శకుడు సి.హెచ్.రవీంద్రనాథ్ మాట్లాడుతూ. అందరికీ తల్లిదండ్రులు జన్మనిస్తే నాకు మాత్రం జన్మతో పాటు మా పెద్దలు జీవితాన్ని కూడా ఇచ్చారు అది నేను జీవితాంతం మర్చిపోలేను ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# అదాశర్మకు 'ది కేరళ స్టోరీ' రేంజీ మళ్లీ ఎప్పుడు?

భారతీయ చిత్ర పరిశ్రమలో ది కేరళ స్టోరీ సృష్టించిన



సంచలనం అంతా ఇంతా కాదు. ఆ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అదా శర్మ.. నటిగా తనలోని సత్తాను నిరూపించుకుంది.

భారతీయ చిత్ర పరిశ్రమలో ది కేరళ స్టోరీ సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఆ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అదా శర్మ.. నటిగా తనలోని సత్తాను నిరూపించుకుంది. ఆ బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ట్యాలెంటెడ్ బ్యూటీకి భారీ మైలేజ్ లభించినా.. కెరీర్ పరంగా ఆశించిన స్థాయిలో తదుపరి విజయాలు నమోదు కాలేదు. ఇటీవల ఓ మూడు ప్రాజెక్టుల్లో నటించినా ది కేరళ స్టోరి రేంజులో ప్రభావం చూపకపవడం నిరాశపరిచింది. అదాలో ప్రతిభకు కొదవలేకపోయినా.. సరైన ప్రాజెక్టులు పడక రేసులో వెనుకబడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో.. తాజాగా ఒక ఆసక్తికర ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జాతీయ ఉత్తమ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌తో కలిసి అదా శర్మ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ గవర్నర్: ది సైలెంట్ సేవియర్ . ఈ చిత్రానికి సంబంధించిన సరికొత్త క్యారెక్టర్ పోస్టర్లను చిత్ర యూనిట్ ఇటీవల విడుదల చేసింది. మనోజ్ బాజ్‌పాయ్ వంటి అగ్ర నటుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదా శర్మకు కెరీర్ పరంగా గొప్ప అవకాశమని చెప్పాలి. ఈ చిత్రం 12 జూన్ 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా కథాంశం భారతదేశ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో సాగే ఒక తీవ్రమైన పోరాటంగా కనిపిస్తోంది.

# 'ప్రాజెక్ట్ 15ఎం' టైటిల్ పోస్టర్ రిలీజ్



సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'ప్రాజెక్ట్ 15ఎం' టైటిల్ పోస్టర్ రిలీజ్ అయినది. మేం వయసుకు వచ్చాం, సినిమా చూపిస్త మావ, హుషారు వంటి పలు విజయవంతమైన చిత్రాలని అందించిన నిర్మాత బెక్కం వేణు గోపాల్ లక్కీ మీడియా, కేడీ ్న బ్యానర్ పై దీవెల శ్రీనివాస రావు కలిసి నిర్మిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ ప్రాజెక్ట్ 15లీ. ఈ చిత్రంతో సాయితేజని దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. బెక్కం వేణు గోపాల్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా పోస్టర్ ని విడుదల చేశారు. సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ ఇంట్రస్టింగ్ గా ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ ఆసక్తిని పెంచింది. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో ఉంది. త్వరలో హీరో, హీరోయిన్, మిగిలిన నటీనటుల వివరాలు మేకర్స్ తెలియజేస్తారు.

29-04pg10exHMNWJQE.qxd:29-04pg10exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1



# వాంఖడేలో గర్జించేదెవరు?

## వరుస విజయాలతో సన్‌రైజర్స్ జోరు * హోం అడ్వాంటేజ్‌గా ముంబై

**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్–2026లో భాగంగా నేడు వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తల పడనున్నాయి. వరుసగా నాలుగు విజయాలతో జోరు మీదున్న ఆరేంజ్ ఆర్మీ... అయిదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌ను దాని సొంత గడ్డపై ఓడించి పాంచ్ పటాకా సాధించడంపై ఫోకస్ పెట్టింది. నిలకడలేని ఆరంభం లభించినా.. ఆ తర్వాత వేగంగా పుంజుకుంది. టాప్ ఆర్డర్ మొత్తం పరుగుల వేటలో ఉండడంతో వరుసగా నాలుగు విజయాలతో జోరు మీదికొచ్చింది. ఇదే ఫామ్‌ను కొనసాగించి టాప్ ఫోర్‌లో తమ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని ఆరేంజ్ ఆర్మీ లక్ష్యంగా ఉంది. మరోవైపు తొలి మ్యాచ్ గెలుపు తర్వాత అనూహ్యంగా పరాజయాల బాట పట్టిన ముంబై ఇండియన్స్.. ఏడు మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలతో పాయింట్లపట్టికలో తొమ్మిదో స్థానంలో ఉంది. సొంత ప్రేక్షకుల ముందు పుంజుకుని, ఈ సీజన్‌లో తమ మూడో విజయాన్ని నమోదు చేయాలని ముంబై ఉవ్విళ్లూరుతోంది.

ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు నిరాశజనక ప్రదర్శనలతో తీవ్ర ఒత్తిడిలో ఉంది. టీ20 ప్రపంచ కప్ జట్టులోని నలుగురు కీలక ప్లేయర్లు ముంబై ఇండియన్స్ టీమ్‌లో ఉన్నా... గత మ్యాచ్‌లో సీఎస్‌కే చేతిలో 103 పరుగుల తేడాతో ఓడింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా(3 వికెట్లు, 97 రన్స్) బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలమవుతుండగా, సూర్యకుమార్(110)సాదరణ ప్రదర్శన చేస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో ఫామ్‌లోకి వచ్చిన తిలక్ వర్మపైనే ఆశలు పెట్టుకుంది. జస్‌ప్రీత్ బుమ్రా(2 వికెట్లు) కూడా బౌలింగ్‌లో తేలిపోతున్నాడు. ట్రెంట్‌బౌల్ట్, దీపక్ చాహర్ కూడా విఫలమవుతున్నారు. రోహిత్ శర్మ ఈ మ్యాచ్ బరిలోకి దిగితే ముంబై బ్యాటింగ్‌కు బూస్టింగ్ లాంటిది.

ఇక జైపూర్‌లో 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ







విధ్వంసం సృష్టించినా... భారీ స్కోరును సన్‌రైజర్స్ చేధించడం ఆజట్టులో నూతనోత్తేజాన్ని నింపింది. ఫామ్ అందుకున్న అభిషేక్ ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలతో 54.28 సగటుతో 212.29 స్ట్రైక్ రేట్‌తో 380పరుగులతో టాప్‌లో ఉన్నాడు. అభిషేక్, హెడ్(186) మరోసారి శుభారంభం అందిస్తే...ఆతర్వాతవచ్చే ఇషాన్(312), హెన్రిచ్ క్లాసెన్ (349) బ్యాట్ ఝుళిపిస్తే భారీ స్కోరు ఖాయం. యువ పేసర్ల ప్రఫుల్, సాకిబ్‌లకు తోడు కెప్టెన్ పాట్ కమిన్స్ జతకూడడంతో సన్‌రైజర్స్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్... ప్రత్యర్థి జట్లను హడలెత్తించే స్థాయికి మారింది.

### హెడ్ టు హెడ్

ఇరు జట్లు ఇప్పటివరకు ముఖాముఖిగా 25 సార్లు తలపడగా... ముంబై డామినేట్ చేసింది. ముంబై ఇండియన్స్ 15 సార్లు, సన్‌రైజర్స్ 10 సార్లు గెలుపొందాయి. చివరిసారి తలపడినపుడు ముంబై ఇండియన్స్ విజయం సాధించింది.

### పిచ్ రిపోర్ట్

వాంఖడే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. చిన్న బౌండరీలకు తోడు బంతి బ్యాట్‌పైకి చక్కగా వస్తుంది కాబట్టి వాంఖడేలో పరుగుల వరద పారే అవకాశం ఉంది. బౌలర్లకు ఇది సవాలుతో కూడిన మైదానం. వారు వికెట్ల కోసం కష్టపడాల్సి ఉంటుంది. కట్టుదిట్టమైన లైన్, లెంగ్త్‌తో బౌలింగ్ చేయడం కీలకం. లేదంటే బ్యాటర్లకు భారీగా మూల్యం చెల్లించాల్సి ఉంటుంది.

### జట్ల వివరాలు(అంచనా)

**ముంబై ఇండియన్స్:** డికాక్, నమన్, సూర్యకుమార్, హార్దిక్(కెప్టెన్), తిలక్ వర్మ, రూథర్‌ఫోర్డ్, విల్ జాక్స్, బుమ్రా, భగత్, గజన్‌ఫర్, అశ్వనీ ; **ఇంపాక్ట్ ప్లేయర్:** రోహిత్ శర్మ

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** అభిషేక్, ఇషాన్, క్లాసెన్, సలీల్, అనికేత్ వర్మ, నితీష్ కుమార్, కమిన్స్ (కెప్టెన్), శివంగ్, సాకిబ్,ప్రఫుల్, ఎషాన్ మలింగ; **ఇంపాక్ట్ ప్లేయర్:** ట్రావిస్ హెడ్.




## పంజాబ్ జైత్రయాత్రకు రాజస్థాన్ రాయల్స్ బ్రేక్

**ముల్లన్‌పూర్:** ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర ఎట్టకేలకు బ్రేక్ పడింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్.. 223 రన్స్ టార్గెట్‌ను మరో నాలుగు బంతులుండగానే 4 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఆరు వికెట్ల తేడాతో నెగ్గి పంజాబ్‌కు తొలి ఓటమి రుచి చూపింది. రాయల్స్ ఇన్నింగ్స్ ధాటిగా ఆరంభమైంది. అర్షదీప్ తొలి ఓవర్‌లో సిక్స్‌తో పరుగుల ఖాతా తెరిచిన వైభవ్(16 బంతుల్లో 43, 3 ఫోర్లు, 5 సిక్స్‌లు)... ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఫోర్లు బాదాడు. ఫెర్గ్యూసన్ ఓవర్లో 4, 6, 4... జెన్సన్ ఓవర్లో సిక్స్.. అర్షదీప్ ఓవర్లో సిక్స్ సాధించాడు. ఆ తర్వాతి బంతికే శ్రేయస్ అద్భుత క్యాచ్‌తో అవుటయ్యాడు. ఆ తర్వాత జైస్వాల్ జోరు పెంచాడు. అదే ఓవర్లో 4, 6, 4 సాధించాడు. కేవలం 27 బంతుల్లో 51రన్స్ చేశాడు. జురెల్16), రియాన్ పరాగ్29) విఫలమైనా.. ఫెరీరా(26 బంతుల్లో 52 నాటౌట్, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), శుభమ్ దూబే (12 బంతుల్లో 31 నాటౌట్) మెరుపులు మెరిపించారు. పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఫెరీరా విన్నింగ్ షాట్ సిక్స్‌తో రాయల్స్ విజయాన్ని పూర్తి చేశాడు.

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగుల భారీ స్కోరు చేసింది. ఎప్పటిలాగే ప్రియాన్ష్ ఆర్య(11 బంతుల్లో 29), ప్రభ్‌సిమ్రాన్(44 బంతుల్లో 59) ఫ్లయింగ్ స్టార్ట్ అందించగా... కూపర్ కన్నోలీ(14 బంతుల్లో 30), శ్రేయాస్ అయ్యర్(27 బంతుల్లో 30) రాణించారు. తొలి వికెట్‌కు 37 రన్స్, రెండో వికెట్‌కు 59 రన్స్, మూడో వికెట్‌కు 48 రన్స్‌ను ప్రభ్‌సిమ్రాన్ జోడించాడు. స్లాగ్ ఓవర్లలో స్టోయినిస్(22 బంతుల్లో 62 నాటౌట్) ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోశాడు. ముఖ్యంగా బ్రిజేష్ వేసిన చివరి ఓవర్లో వరుసగా 4, 6, 6, 4, 4 సాధించాడు. స్టోయినిస్ మొత్తంగా 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో ఈ స్కోరు సాధించాడు. ఆర్ఆర్ బౌలర్లలో యష్‌రాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు.







## ఊబర్ కప్ నుంచి భారత్ ఔట్

**డెన్మార్క్:** ఊబర్ కప్ బ్యాడ్మింటన్‌లో భారత్ సవాల్ ముగిసింది. థామస్ కప్‌లో పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్ బెర్త్ దక్కించుకుంటే... పీవీ సింధూతో కూడిన మహిళల టీమ్ చతికిలపడింది. గ్రూప్–ఏలో చైనా చేతిలో 0–5తో వైట్‌వాష్ అయింది. ఎన్నో ఆశలతో డెన్మార్క్‌కు వెళ్లిన భారత బృందం నిష్క్రమించింది. ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధూతో పాటు అందరూ చేతులెత్తేశారు.

సింగిల్స్‌లో పీవీ సింధూ మరోసారి చైనా హార్డిల్‌ను అధిగమించడంలో విఫలమైంది. మూడు సెట్ల హోరాహోరీ పోరులో చైనాకు చెందిన వాంగ్ జియి చేతిలో ఓడింది. తొలి సెట్ 16–21తో ఓడినా.. రెండో సెట్‌లో సింధూ అద్భుతంగా పుంజుకుంది. 21–19తో నెగ్గి సమవుజ్జీగా నిలిచింది. ఫలితం తేల్చే మూడో సెట్‌లోనూ సింధూ పోటాపోటీగా పాయింట్లు సాధించింది. అయితే కీలక దశలో ఒత్తిడికి లోనై పొరపాట్లు చేయడంతో ఆ సెట్ 19–21తో చేజారింది. దీంతో తప్పక గెలవాల్సిన డబుల్స్‌లో ప్రియా కొంజెంగ్బమ్–శృతి మిశ్రా జోడీ... చైనా ద్వయం లీ షెంగ్ షూ - టాన్ నింగ్ చేతిలో ఓడింది. మరో డబుల్స్‌లో ట్రిసా జాలీ-కవిప్రియ జోడీ కూడా ఓటమి పాలయింది. రివర్స్ సింగిల్స్‌లో ఇషారాణి, దేవికా సిహగ్ ఓటమితో భారత జట్టు టోర్నీ నుంచి వైదొలిగింది.

ఈ ఓటమితో గ్రూప్–ఎలో భారత్ ఏకైక విజయంతో మూడోస్థానంలో నిలిచింది. చైనా మూడు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో టాప్ ప్లేస్‌తో, అతిథ్య డెన్మార్క్ 3 మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒకదాంట్లో ఓటమితో రెండోస్థానంలో నిలిచాయి. గ్రూప్–ఎ నుంచి టాప్ టూ జట్లు చైనా, డెన్మార్క్ క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. చైనా చేతిలో 5–0తో, డెన్మార్క్ చేతిలో 3–2తో ఓడిన భారత్... ఉక్రెయిన్‌పై 4–1తో నెగ్గి టోర్నీ నుంచి ఇంటిదారి పట్టింది. థామస్ కప్‌లో ఇప్పటికే క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్న భారత పురుషుల జట్టు... చివరి మ్యాచ్‌లో చైనాతో తలపడనుంది.




## రెజ్లింగ్ సమాఖ్య అడ్డుకుంటోంది: వినేశ్ ఫోగట్

**ఢిల్లీ:** భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ సంచలన వ్యాఖ్యలు చేసింది. రెజ్లింగ్‌లోకి రీఎంట్రీ ఇవ్వకుండా రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా... తనను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని వాపోయింది. నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 30వరకు ఉన్నా... పోర్టల్‌లో గడువు ముగిసినట్లు చూపెడుతోందన్నారు. దీనిపై రెజ్లింగ్ సమాఖ్యను సంప్రదిస్తే సరిగ్గా స్పందించడం లేదని వినేశ్ ఫోగట్ పేర్కొంది. ఏషియన్ గేమ్స్, ప్రపంచ చాంపియన్‌షిప్ వంటి సెలెక్షన్ ట్రయల్స్‌లో పోటీలో ఉండాలంటే ఈ టోర్నమెంట్ తనకు ఎంతో కీలకమైందని తెలిపింది. మరోవైపు వినేశ్ ఆరోపణలను రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు సంజయ్ సింగ్ ఖండించారు. వినేశ్ రిజిస్ట్రేషన్ చేసుకున్న స్క్రీన్ షాట్‌ను బయటపెట్టారు. ఇప్పటివరకు దాదాపు 800 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఎవరికి ఎలాంటి సమస్య రాలేదన్నారు. వినేశ్ ఫోగట్ టోర్నీలో పాల్గొనకుండా తామెవరం అడ్డుకోవడం లేదని స్పష్టం చేశారు.




## ఐదునెలల కనిష్టానికి...
## పారిశ్రామిక ఉత్పత్తిరంగ వృద్ధి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** తయారీరంగంలో వృద్ధిమందగించడం, ఇంధనరంగంలో ఉత్పత్తి తగ్గడం, పశ్చిమాసియా సంక్షోభం వంటి వాటితో భారత పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి ఐదునెలల కనిష్టానికి చేరింది. మార్చి నెలలో 4.1 శాతంగా మాత్రమే ఉన్నట్లు కేంద్ర ఆర్థగణాంక శాఖప్రకటించింది. అదే గత ఏడాది ఇదే మార్చిలో 3.9 శాతంగా ఉంది. పారిశ్రామిక ఉత్పత్తివృద్ధి ఫిబ్రవరి నెలకుగాను 5.1శాతం వరకూ వృద్ధిని నమోదుచేసింది. గత ఏడాది అక్టోబరులో అత్యంత కనిష్టస్థాయి అంటే 0.5 శాతానికి పారిశ్రామిక ఉత్పత్తి పడిపోయింది. మార్చినెలలో కూడా 4.3శాతంగా ఉందని, ఏడాది క్రితం చూస్తే నాలుగుశాతం మాత్రమే ఉన్నట్లు ఎన్ఎస్ఒ వెల్లడించింది. గనుల రంగంలో ఉత్పత్తి 5.5శాతానికి మెరుగుపడింది. విద్యుత్ ఉత్పత్తి స్వల్పంగా ఉంది. ఏడాదిక్రితం 7.5శాతం ఉంటే ఈ ఏడాది మార్చిలో కేవలం 0.8శాతం మాత్రమే వృద్ధినమోదుచేసింది. పూర్తి సంవత్సరానికిగాను పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి నిలకడగా 4.1శాతంగామాత్రమే ఉంది. అంతకు ముందుసంవత్సరం నాలుగుశాతంతో పోలిస్తే కొంతమేర మెరుగుపడిందని ఎన్ఎస్ఒ తెలిపింది. ఉత్పత్తిరంగంలో ప్రధానంగా దేశంలో ఉన్న కీలక 23 పారిశ్రామికగ్రూపుల్లోని 14గ్రూపుల పరిశ్రమలు సానుకూల వృద్ధిని నమోదుచేసాయని కూడా వివరించింది. బేసిక్ మెటల్స్ 8.6శాతం, మోటార్‌వాహణ ఉత్పత్తి, ట్రైయిలర్లు, సెమిట్రైలర్లు 18.1శాతం, భారీ యంత్రాలు,యంత్రసామగ్రి 11.2శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపింది. ఎంఎస్ శ్లాబులు, అల్లాయ్‌స్టీల్, హెచ్ఆర్ కాయిల్స్,ఇనుప శ్లాబ్‌రేకులు కూడా కొంతమేర వ1దిదనమోదుచేసింది. వర్గీకరణలో ప్రైమరీ గూడ్స్‌పరంగా 173.3పాయింట్లు, భారీ యంత్రాల కేటగిరీలో 156.2, ఇంటర్మీడియేట్‌గూడ్స్‌లో 181.4, మౌలికవనరులు, నిర్మాణరంగ ఉత్పత్తులపరంగా 229 పాయింట్లుగా ఉంది. వినియోగరంగ వస్తువులు146.2, కన్స్యూమర్‌నాన్ డ్యూరబుల్స్ 150.6 పాయింట్లతో కొంత మెరుగుపడినట్లు కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించింది.

## డాలర్ వర్సెస్ రూపాయి 94.56

**ముంబయి, ఏప్రిల్ 28:** డాలరుతో రూపాయి మారకం విలువలు 41 పైసలు క్షీణించి 94.56గా ట్రేడింగ్ ముగిసింది. మంగళవారం ముడిచమురు ధరలు పెరగడంతో విదేశీ మూలధన నిధులు కూడా మార్కెట్లనుంచి ఎక్కువ విత్‌డ్రా కావడం వంటి చర్యలకకు డాలర్ చెల్లింపులు పెరిగి విదేశ ఈకరెన్సీకి డిమాండ్ పెరిగింది. దీనితో రూపాయి మారకం విలువలు గణనీయంగా క్షీణించాయి. విదేశీ కరెన్సీ ట్రేడర్ల అంచనాల ప్రకారం ఇప్పటికే రూపాయి భారీగా క్షీణించిందని, దీనివల్ల దేశ కరెంటు ఖాతాలోటు కూడా పెరుగుతుందని, మూలధన నిధుల్లో కూడా హెచ్చు తగ్గులు చోటుచేసుకుంటాయని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకూ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మొత్తం 19 బిలియన్ డాలర్ల పెట్టుబడులను భారతీయ ఈక్విటీ మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు.



ఇంటర్‌బ్యాంకు ఫారిన్ ఎక్స్ఛేంజి మార్పిడి పరంగాచూస్తే రూపాయి 94.35వద్ద ప్రారంభం అయి 94.58 వద్దకు ఇంట్రాడేలో ట్రేడింగ్ జరిగింది. క్షీణించిన విదేశీ పెట్టుబడులవల్లనే రూపాయి మరింత పతనం అయినట్లు తెలుస్తోంది. భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగిన కారణంగా విదేశీ నిధులు మార్కెట్లక రావడం తగ్గింది. ముడిచమురుదరలు 2.62శాతంపెరిగాయి.

బ్యారెల్‌కు 111.07 డాలర్లుగా ట్రేడింగ్ కొనసాగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గితే బ్యారెల్‌కు 85 నుంచి 90డాలర్లవరకూ కొనసాగవచ్చని తేలింది. 2027 ఆర్థికసంవత్సరంలో 92–93 మధ్యరేంజ్‌లో ఉంటుందని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ ఆర్థికవేత్త రజనిసిన్హా అంచనావేసారు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లపరంగా చూస్తే రూ. 1151.48 కోట్లు విత్‌డ్రాచేసారు. ముడి చమురు ధరలు మరింత పెరిగితే రూపాయీ మరింత క్షీణించక తప్పదన్న అంచనాలు కూడా కొందరు ట్రేడింగ్ నిపుణులు చెపుతున్నారు.

## రూ.3034కోట్ల ఆస్తులు ఇడి జప్తు

**ముంబై, ఏప్రిల్ 28:** రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సుమారు రూ. 3034 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపుకు చెందిన సుమారు 19,344 కోట్లు అటాచ్ చేశారు. అటాచ్ చేసిన ప్రాపర్టీల్లో ముంబైకి చెందిన ఉషా కిరణ్ బిల్డింగ్, ఖండాలాలోని ఫార్మ్‌హౌజ్, అహ్మదాబాద్‌లోని సనాంద్‌లో ఉన్న భూమి ఉన్నాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు చెందిన 7.71 కోట్ల విలువైన షేర్లను కూడా జప్తు చేశారు. అనిల్ అంబానీకి చెందిన రైస్ ట్రస్ట్ ఆధీనంలో ఆ గ్రూపు ఉన్నది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పడిన సిట్ బృందం రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపు కేసులను విచారిస్తున్నది. మనీల్యాండరింగ్‌తో పాటు నిధుల మళ్లింపు, బ్యాంక్ నిధుల దుర్వినియోగం కోణంలో కేసు విచారణ జరుగుతున్నది. ఎస్బీఐ, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీబీఐ కేసులు నమోదు చేసింది. ఆ కేసులపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఆర్‌కామ్‌తో పాటు ఆ గ్రూపు కంపెనీలు దేశీయ, విదేశీ కంపెనీల నుంచి రుణాలు తీసుకున్నది, ఆ మొత్తం విలువ సుమారు 40,185 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు.




## బంధన్ లాభం 534.13 కోట్లు

**ముంబయి, ఏప్రిల్ 28:** ప్రైవేటు రంగంలోని బంధన్ బ్యాంకు నాలుగోత్రైమాసికంలో నికరలాభాలు 68శాతంపెరిగాయి. నాలుగో త్రైమాసికంలో బ్యాంకు లాభం రూ.534.13 కోట్లు సాధించినట్లు వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలంలో కేవలం రూ.317 కోట్లు ఆర్జించింది. నికరవడ్డీ ఆదాయం కూడా 1.4 శాతం పెరిగి రూ.2800 కోట్లుగా ఉంది. ఇదే గత ఏడాది రూ.2760 కోట్లుమాత్రమే ఆర్జించింది. స్థిరాస్థి ప్రమాణాలుకూడా మెరుగుపడ్డాయి. స్థూల నిరర్థక ఆస్తులు 3.33 శాతంనుంచి 3.27శాతానికి తగ్గాయి. అయితే నికర నిరర్థక ఆస్తులు రూ.4804.99 కోట్ల నుంచి 5019.55 కోట్లకు పెరిగాయి. స్థూల అడ్వాన్సులు 13శాతం పెరిగి రూ.1.54 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 10శాతం పెరిగి రూ.1.66 లక్షల కోట్లుగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది. రిటైల్ డిపాజిట్లు 46శాతంపెరిగాయి.

## నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఏప్రిల్ 28:** పశ్చిమాసియాలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరగడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభనతో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫలితంగా, మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 416.72 పాయింట్లు నష్టపోయి 76,886.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 97 పాయింట్లు క్షీణించి 23,995.70 వద్ద ముగిసింది. ప్రధానసూచీలు నష్టపోయినప్పటికీ, మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు మాత్రం లాభాలతో రాణించడం విశేషం. నిఫ్టీ మిడ్ క్యాప్ 0.28 శాతం, స్మాల్‌క్యాప్ 0.42 శాతం మేర లాభపడ్డాయి. సెన్సెక్స్‌లో అదానీ పోర్ట్స్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడగా హెచ్‌సీఎల్ టెక్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయాయి.

రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్ షేర్లు లాభాలను నమోదు చేశాయి. వ్యూహాత్మకమైన హార్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ చేసిన ప్రతిపాదన పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తిగా ఉన్నారని వచ్చిన నివేదికలతో మార్కెట్ సెంటిమెంట్ బలహీనపడింది. బ్రెంట్ ముడిచమురు బ్యారె ల్ ధర 2.78 శాతం పెరిగి 111.43 డాలర్లకు చేరింది. ముడిచ మురు ధరల పెరుగుదల భారత్ వంటి దిగుమతులపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలమని ట్రేడర్లుభావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా 0.38 శాతం క్షీణించి 94.56వద్ద ట్రేడ్‌అయింది. యాక్సిస్‌బ్యాంకు 2.65 శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.77 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.96శాతం తగ్గాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ కూడా 0.04శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.05శాతం నష్టపోయింది. బిఎస్ఇలో మొత్తం 1998 షేర్లుపెరిగితే 2257 షేర్లు క్షీణించాయి. 178 షేర్లుమాత్రమే స్థిరంగా కొనసాగాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.52శాతంపెరిగి 6.979శాతంగా ట్రేడ్ అయ్యాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్‌నెల సెటిల్‌మెంట్లు ఒకశాతం క్షీణించి రూ.1,50,200గా నిర్ణయించారు. అమెరికా పదేళ్లబాండ్లు 0.51శాతం పెరిగి 4.357 శాతం గా కూపన్‌రేట్ నమోదయింది. మారుతిసుజుకి ఇండియా 2.53 శాతం క్షీణిస్తే ఎయుసానమల్‌ఫైనాన్స్‌బ్యాంకు సైతం 2.03శాతం క్షీణించింది. పిరమల్ ఫైనాన్స్ 09.13శాతం పెరిగింది. కోల్ ఇండియా 3.10శాతం ర్యాలీ తీసింది. నికరలాభాల్లో 12.9శాతం పెరగడమే ఇందుకు కారణం. అల్ట్రాటెక్ సిమెంట్ 1.64శాతం క్షీణించింది. సిటీ యూనియన్ బ్యాంకు షేర్లు మాత్రం 1.60శాతం పెరిగాయి. ఆదాని టోటల్ గ్యాస్ కూడా 2.81శాతం, ర్యాలీస్ ఇండియా 0.17శాతం పెరిగాయి. ఐఎఫ్‌సిఐ 2.09శాతం దిగజారింది.

### మార్కెట్లకు హార్మూజ్ ఒత్తిళ్లు




## ఎటిఎఫ్ ధరలు పెరిగితే ఇకపై సర్వీసులు నడపలేం...
## కేంద్రానికి ఇండియన్ ఎయిర్‌లైన్స్ లేఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ (ఎఫ్ఐఏ) ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్ఐఏ సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరఫున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫ్ఐఏ ప్రకారం ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ ) భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. విమాన ఇంధన ధరల పెరుగుదల వల్ల విమానాల నిర్వహణ కష్టమైపోతోంది.

ఏటీఎఫ్ ధరలు చమురు సంస్థలకు అందుబాటులో లేకుండా పెరిగాయి. ఒక కిలోలీటర్ చమురుకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోంది. పశ్చిమాసియాలో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా ఎయిర్ లైన్స్ సంస్థల వ్యయంలో 30–40 శాతం ఇంధనానికి ఖర్చవుతుంది. కానీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల పెరుగుదలవల్ల ఈ ఖర్చు 55–60 శాతం పెరిగింది. అందుకే కేంద్రం త్వరగా జోక్యం చేసుకుని ధరలు తగ్గించాలని ఎఫ్ఐఏ కేంద్రాన్ని కోరుతోంది.

ఏటీఎఫ్ పై ప్రస్తుతం విధిస్తున్న 11 శాతం పన్నును తగ్గించాలని, రాష్ట్రాలు విధించే వ్యాట్ కూడా తొలగించాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 25 శాతం వరకు వ్యాట్ ఉన్న సంగతిని ఎఫ్ఐఏ ప్రస్తావిస్తోంది. అలాగే, ఇంధన ధరల్లో స్థిరత్వం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఎఫ్ఐఏ కోరుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల అనేక మార్గాల్లో విమానాలు నడపడం ఆయా సంస్థలకు భారంగా మారుతోంది. అంతేకాదు.. కొన్ని రూట్లలో విమాన సర్వీసుల్ని తగ్గించడం, రద్దు చేయడం చేస్తున్నాయి. ఫ్యూయల్ ధరలు పెరిగితే విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.